ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

24-1-2024 బుధవారం సంపుటి : 29 సంచిక : 354, పేజీలు : 10+4 వెల : 6.50

ఎంపి శ్రీకృష్ణదేవరాయలు వైఎస్సార్సీకి గుడ్‌బై 6లో

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామాకు ఆమోదం 7లో

# ఏప్రిల్ 16న లోక్‌సభ ఎన్నికలు?

## అన్ని రాష్ట్రాల సిఇఒలను సిద్ధం చేసిన సిఇసి

**న్యూఢిల్లీ, జనవరి 23:** లోక్‌సభకు జరిగే ఎన్నికలు వచ్చే ఏప్రిల్ 16వ తేదీ జరుగుతాయని ఢిల్లీ ముఖ్య ఎన్నికల అధికారి సోషల్‌మీడియాలో పోస్టు చేసినలేఖ ఇపుడు సంచలనం కలిగిస్తోంది. వాస్తవానికి ఎన్నికలు ప్రక్రియను ప్రారంభించేముందు అన్ని రాష్ట్రాల సిఇఒలను సమాయత్తం చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం లేఖలు రాస్తూంటుంది. ఇందులో భాగంగానే ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 16వ తేదీ జరిగితే అంతకు ముందునుంచే షెడ్యూలు ఎప్పుడు విడుదల చేయాలని, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహారణ తర్వాత పోలింగ్‌కు గడువు అన్ని వివరాలను నిర్ణయిస్తుంది. ఇందుకోసమే కేంద్ర ఎన్నికల సంఘం ఈ లేఖలు సిఇఒలకు రాసింది. అయితే ఢిల్లీ సిఇఒ కూడా ఈ లేఖను తన ఎక్స్ ఖాతాలో ట్యాగ్‌చేసి 11 జిల్లాల అధికారులకు పంపిస్తూ ఫాలో కావాలని ఆదేశాలిచ్చారు. దీనితో ఇక లోక్‌సభకు ఏప్రిల్ 16వ తేదీనే ఎన్నికలు జరుగుతాయని రూఢి అయింది. కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ తేదీ ఏప్రిల్ 16వ తేదీగా నిర్ణయించినట్లు ఈ లేఖను బట్టి స్పష్టం అవుతోంది. అయితే ఎన్నికలప్రక్రియ ప్రారంభం, ముగింపు తేదీల ప్రణాళిక కోసం కేవలం రిఫరెన్స్ తేదీగా మాత్రమే ఇచ్చామని తర్వాత సర్దుబాటు చేసుకునే యత్నాలు చేసింది. ఈ నోటిఫికేషన్ ఢిల్లీ పరిధిలోని 11 జిల్లాల ఎన్నికల అధికారులకు జారీచేస్తూ, కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన లేఖ ఆధారంగా అందరూ వెళ్లాలని ఢిల్లీ ముఖ్య ఎన్నికల అధికారి అందరికీ షేర్ చేసారు. హఠాత్తుగా ఈపోస్టుచేసిన కొద్దిసేపటికే ఢిల్లీ సిఇఒ కార్యాలయం మరో ప్రకటన పోస్టుచేస్తూ ఈ తేదీని కేవలం రిఫరెన్స్ తేదీగా మాత్రమే పరిగణించామని ప్రకటించింది. ఇదే పోస్టును మళ్లీ ట్యాగ్ చేస్తూ ఢిల్లీ సిఇఒ కార్యాలయం తాజా పోస్టుచేస్తూ కేవలం రిఫరెన్స్‌గానే పరిగణించాలని సూచించడంతో రాజకీయ పార్టీల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ఏది ఎలా ఉన్నా భారతీయ ఓటర్లు సార్వత్రిక ఎన్నికలకు ఏప్రిల్‌లో కానీ మేనెలలో కానీ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందే. గతంలో 2019లో జరిగిన ఎన్నికలు ఏడుదశల్లో జరిగాయి. ఏప్రిల్ 11వ తేదీనుంచి మే 19వ తేదీవరకూ పోలింగ్ జరిగితే ఎన్నికల ఫలితాలను మే 23వ తేదీ విడుదల చేసారు. ఆనాటి ఎన్నికల్లో మోడీ బిజెపి రెండోసారి రికార్డుస్థాయి స్థానాల్లో గెలిచి పాలన పగ్గాలు చేపట్టింది. 303స్థానాలతో బిజెపి ఎన్డీయే పక్షాలు గెలిస్తే కాంగ్రెస్ పార్టీ కేవలం 52స్థానాలకు మాత్రమే సరిపెట్టుకుంది. ఈసారి పార్టీ కొంతమేర మెరుగు పడుతుందని భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉమ్మడి కూటమిగా ఏర్పడిన ఇండియాసాయంతో స్థానాలు మరింత మెరుగుపడవచ్చని భావిస్తున్న తరుణంలో ఢిల్లీముఖ్య ఎన్నికల అధికారి చేసిన సోషల్‌మీడియా పోస్టుతో రాజకీయ పార్టీల్లో ఇప్పటినుంచే ఎన్నికలకలకలం బయలుదేరింది.

# వైఎస్సార్సీ ప్రభుత్వం బిజెపి చేతిలో తోలుబొమ్మ

## ప్రత్యేక హోదా మర్చిపోయిన జగన్

## వైఎస్ పేరు పొరపాటున ఎఫ్ఐఆర్‌లో చేర్చారు

## పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల



ఇచ్ఛాపురంలోని విజయస్థూపం వద్ద షర్మిల

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), జనవరి 23 ప్రభాతవార్త:** ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పగ్గాలు మాత్రం బిజేపీ చేతిలో ఉన్నాయని ఎపిసిసిచీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జీవించినంతకాలం బిజేపీకి వ్యతిరేకమేనని, ప్రస్తుతం రాష్ట్రం పరిస్థితులు చూస్తుంటే బాధగా ఉందన్నారు. ఆమె పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించాక తొలిసారిగా మంగళవారం ఇచ్ఛాపురం వచ్చారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి నాటి ప్రతిపక్ష హోదాలో చేపట్టిన పాదయాత్ర ముగింపునకు గుర్తుగా నిర్మించిన విజయస్థూపాన్ని సందర్శించారు. తాను చేపట్టిన పాదయాత్రముగింపు సందర్భంగా ఆవిష్క ≫2

# అంగన్‌వాడీల సమ్మె విరమణ విధులకు హాజరు 7లో



## 'జన్ నాయక్' కర్పూరి ఠాకూర్‌కు భారత రత్న

### సోషలిస్టునేతగా ఖ్యాతి

### బీహార్ సిఎంగా సంపూర్ణ మద్యనిషేధం అమలు

### ఆయన శత జయంతి సందర్భంగా అత్యున్నత పురస్కారంతో గౌరవించిన కేంద్రం

**న్యూఢిల్లీ, జనవరి 23:** బీహార్ దివంగత ముఖ్య మంత్రి,సోషలిస్టు నాయకుడు కర్పూరి ఠాకూర్‌కు కేంద్రప్రభుత్వం అత్యున్నత పురస్కారం భారతరత్నతో సత్కరిస్తోంది. మాజీ సీఎంకు మరణానంతరం ఈ పురస్కారం అందచేయాలని ప్రధాని మోడీ ప్రభుత్వం నిర్ణయించింది. కర్పూరి ఠాకూర్ 100వ ≫2

# 'వైఎస్సార్ ఆసరా'తో మెరుగైన మహిళా సంక్షేమం

### అక్కచెల్లెమ్మలకు రూ.25,570 కోట్లు ఇచ్చాం

### మహిళలకు 4వ విడత ఆసరా రూ. 6,394 కోట్లు జమ

### నన్ను సిఎం చేయడానికి కాదు, పేదరికం నుండి విముక్తికి ఓటేయండి: సిఎం జగన్





మంగళవారం ఉరవకొండ సభలో రూ.6,394.83 కోట్ల మెగా చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త:** నాకు స్టార్ క్యాంపెయినర్లు వేరేగా ఎవరూ లేరని రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందుతున్న 80లక్షల మంది మహిళలు వారి కుటుంబాల్లోని ప్రతి ఒక్కరూ నాకు స్టార్ క్యాంపెయినర్లేనని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఉరవకొండపట్టణ శివారు అనంతపురం–బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో భారత్ పెట్రోల్‌బంకు పక్కన మంగళవారం అట్టహాసంగా జరిగిన 'వైఎస్సార్ ఆసరా' కార్యక్రమంలో పాల్గొన్న సిఎం 7.98 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని దాదాపు 78.94లక్షల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లోకి 4వ విడత ఆర్థిక సాయం 6,394.83కోట్ల రూపాయలను బటన్ నొక్కి జమచేసి మెగా చెక్కును ఆవిష్కరించారు. కలెక్టర్ బి.గౌతమి అధ్యక్షతన జరిగిన సభలో సీయం చంద్రబాబుకు ఆయన అనుకూల మీడియా, వివిధ పార్టీల నాయకులపై తీవ్ర విమర్శలు చేశారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ చెడు మాత్రమే చేసిన చరిత్రఉన్న చంద్రబాబుకు ఆయన అనుకూల మీడియా సంస్థల యజమానులతోపాటు పక్క రాష్ట్రంలో ఉండి అక్కడే శాశ్వత నివాసంవున్న దత్తపుత్రుడు ఒక స్టార్ క్యాంపెయినర్‌కాగా, బీజేపీలోవున్న చంద్రబాబు వదిన మరొక స్టార్ క్యాంపెయినరని, రాష్ట్రాన్ని విడగొట్టిన పార్టీలో చేరిన వారు కూడా నేడు చంద్రబాబుకు జాకిపెట్టి పైకిఎత్తుతున్నారని పవన్‌కల్యాణ్,పురంధరేశ్వరి, తన సోదరి షర్మిలపై వారి పేర్లు ప్రస్తావించకుండా విమర్శలుచేసిన జగన్ బీజేపీలో ఉంటున్న పసుపు కమలాలు కూడా చంద్రబాబుకు స్టార్ క్యాంపెయినర్లేనన్నారు. అమరావతిలో చంద్రబాబు భూములకు బినామీలు తరహాలో వివిధ ≫2



# వెలుగొండ రెండో టన్నెల్ పూర్తి




**తొలి టన్నెల్‌ను 2021లోనే పూర్తి చేసిన ఎంఇఐఎల్**

**ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని నాలుగున్నర లక్షల ఎకరాలకు సాగునీరు**

**మూడు జిల్లాల్లోని 30 మండలాలకు తాగునీరు**

**వెలుగొండ, జనవరి 23,ప్రభాతవార్త:** పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు రెండో టన్నెల్‌లో మేజర్ బ్రేక్ త్రూ మంగళవారం జరిగింది. దీనితో ఈ ప్రాజెక్టులో రెండు టన్నెల్స్ నిర్మాణం చిన్న చిన్న పనులు మినహాయిస్తే అయినట్లే. టన్నెల్ బోరింగ్ మెషిన్ ద్వారా రెండు టన్నెల్స్ నిర్మాణాన్ని మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ పూర్తిచేసింది. ఈ ప్రాజెక్టు టన్నెల్స్ తవ్వకం 15 సంవత్సరాల క్రితం ప్రారంభమైంది. 2020లో తొలి టన్నెల్‌లో 3.6 కిలోమీటర్లు, రెండో టన్నెల్‌లో 7 కిలోమీటర్లు పనులు చేపట్టిన ఎంఈఐఎల్ విజయవంతంగా వాటిని పూర్తిచేసింది. టన్నెల్స్ తవ్వకాన్ని పూర్తిచేసిన అధికారులు, కాంట్రాక్టు సంస్థ, సిబ్బందిని ప్రభుత్వం అభినందించింద. తొలి టన్నెల్‌్నుఉ ఎంఈఐఎల్ 2021 జనవరి నెలలో పూర్తిచేసింది. 13 నెలల్లోనే మూడున్న ర కిలోమీటర్ల తవ్వకం పనులు పూర్తిచేసి ఈ టన్నెల్‌ను పూర్తిచేసింది. తొలి టన్నెల్ పనులు ప్రారంభమైన 12 సంవత్సరాల తరువాత బ్రేక్ త్రూ అయింది. రెండో టన్నెల్‌లో ఏడున్నర కిలోమీటర్ల తవ్వకం పనులను టిబిఎం ద్వారా ఎంఈఐఎల్ మంగళవారం పూర్తిచేసింది. ప్రకాశం జిల్లా దోర్నాల సమీపంలోని కొత్తూరు నుంచి నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీశైలం ప్రాజెక్టు ఎగువ భాగంలోని కొల్లం వాగు వరకు రెండు టన్నెల్స్ తవ్వకం పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని జల వనరుల శాఖ చేపట్టింది. తొలి టన్నెల్ ఏడు దయా మీటర్ల వ్యాసార్థంతో, రెండో టన్నెల్ 9.2 దయా మీటర్ల వ్యాసార్థంతో తవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో టన్నెల్ 18.82 కిల్లోమీటర్లు, తొలి టన్నెల్ నుంచి మూడు వేల క్యూసెక్కులు, రెండో టన్నెల్ నుంచి 8500 క్యూసెక్కులు చొప్పున రోజుకు ఒక టిఎంసి నీటిని తరలించేలా వీటిని డిజైన్ చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రెండు టన్నెల్స్ పనులు ఎంఈఐఎల్ చేపట్టింది. తొలి టన్నెల్ పనులు చేపట్టిన 13 నెల కాలంలో మిగిలిన 3.6 కిలోమీటర్ల తవ్వకం ఎంఈఐఎల్ పూర్తిచేసి బ్రేక్ త్రూ సాధించింది. ఆ తరువాత రెండో టన్నెల్ పనులు ప్రారంభించి ఈరోజు బ్రేక్ త్రూ సాధించింది ఎంఈఐఎల్. ఈ టన్నెల్ పూర్తి అయ్యి శ్రీశైలం జలాశయం నుంచి నీటి తరలింపు ప్రారంభం అయితే ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో పాటు, నెల్లూరు, కడప జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ప్రకాశం జిల్లాలోని 3.5 లక్షల ఎకరాలు, నెల్లూరులో 80 వేల ఎకరాలు, కడప జిల్లాలో 30 వేల ఎకరాలకు సాగునీరు వెలుగొండ ప్రాజెక్ట్ వలన లభిస్తుంది. ఈ మూడు జిల్లాలోని 30 మండలాలకు చెందిన 16లక్షలమంది ప్రజలకు తాగునీరు అందుతుంది. వెలుగొండ టన్నెల్‌లో ఆసియాలోనే అతిపెద్ద కన్వేయర్ బెల్ట్‌ను ఉపయోగించారు. ఇది 39 మీటర్ల పొడవు ఉంది. టన్నెల్ తవ్వకం సమయంలో వచ్చే రాళ్ళు, మట్టిని ఇది బయటకు తీసుకొస్తుంది. ఈ టెన్నెల్‌లో ఆడిటింగ్ లేకుండా పనులు పూర్తిచేశారు. ఏదైనా టన్నెల్ నిర్మించే సమయంలో ఆడిటింగ్ చేస్తారు. ఆడిటింగ్ అంటే టన్నెల్ ఉపరితల భాగం నుంచి ఒక రంధ్రం చేసి దాని ద్వారా ఏదైనా అత్యవసర సమయాల్లో యంత్రసామాగ్రి, వస్తువులు, కార్మికులను తరలించేందుకు ఉపయోగించే మార్గం. ఈ అవకాశం లేకపోవడంతో ఎంఈఐఎల్ పూల సుబ్బయ్య వెలుగొండప్రాజెక్టు టన్నెల్ పనులు చేపట్టిన తరువాత అనేక అవాంతరాలు ఎదుర్కొంది. ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన ఇసుక, సిమెంట్, ఇనుపసామాగ్రి, యంత్రాలను కర్నూల్ జిల్లా సంగమేశ్వరం నుంచి 125,800 టన్నుల బరువును మోయగలిగే రెండు పంట్ల ద్వారా కొల్లం వాగు వరకు తరలించి, అక్కడి నుంచి వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతానికి తరలించింది ఎంఈఐఎల్. పంటు ఈ సామాగ్రిని తరలించేందుకు పది గంటల సమయం పట్టేది. ప్రాజక్టులో పనిచేసే సిబ్బందిని శ్రీశైలం డ్యామ్ నుంచి స్పీడ్‌బోట్స్ ద్వారా తరలించింది. ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతం నుంచి కార్మికులు సిబ్బందిని తీసుకురావాలంటే కనీసం 2 గంటల సమయం



పడుతుంది. టన్నెల్ లోపల పనిచేసే కార్మికులు 60 డిగ్రీల సెంటిగ్రేడ్ అంత వేడిని భరించాల్సి వచ్చేది. పనిచేసే కార్మికుల సిబ్బందికి అవసరమైన మంచినీటిని కూడా మరబోట్ల ద్వారా తరలించాల్సిన క్లిష్టమైన పరిస్థితి నెల కొన్నా వాటిన్నింటిని అధిగమించి ప్రాజెక్టు పనులు పూర్తిచేశామని పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ఎంఈఐఎల్ మేనేజర్ పి రాంబాబు తెలిపారు. ఈ ప్రాజెక్టు పనులు జరిగే ప్రాంతం అభయారణ్యంలో ఉంది. ఇక్కడ వన్యప్రాణులకు ఇబ్బంది కలిగించేలా ఎలాంటి పనులు చేపట్టికూడదు. ప్రతిరోజు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం లోగానే పనులు చేపట్టాలి. ఆ తరువాత ఎలాంటి వాహన, యంత్ర కదలికలు ఉండకూడదు. ఈ ప్రాజక్టు అంతా నీలం సంజీవరెడ్డి పులల అభయారణ్యం పరిధిలో ఉండటమే దీనికి ప్రధాన కారణం, ఆ నిబంధనలు పాటిస్తూనే ఎంఈఐఎల్ పనులు పూర్తిచేసింది. అదే సమయంలో ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి వల్ల పనులకు ఆటంకం కలగకుండా ప్రత్యేక చర్యలు ప్రభుత్వ సహకారంతో ఎంఈఐఎల్ తీసుకుంది. పనులు జరిగేలాచూసింది. ప్రతి సంవత్సరం వచ్చే భారీవర్షాలు, వరదల ప్రభావం కూడా పనులపై పడకుండా ఎంఈఐఎల్ చర్యలు చేపట్టింది. ఇటీవల ఉంటే జలవనరులశాఖ ఈఈ పురుషోత్తమరెడ్డి వెలుగొండ టన్నెల్ బ్రేక్ త్రూ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టతరమైన వెలుగొండ ప్రాజెక్టు పనులను ఇష్టంతో చేసి పూర్తిచేశామని అన్నారు. పులుల అభయారణ్యంతో ఈ ప్రాజెక్టు ఉన్నా అన్ని నిబంధనలు పాటించి పనులు పూర్తి చేశామని, వచ్చే సీజన్లో నీటిని ఈ టన్నెల్స్ ద్వారా విడుదల చేస్తామని తెలిపారు.

## 'వైఎస్సార్ ఆసరా'తో మెరుగైన మహిళా సంక్షేమం

≫ పార్టీల్లోనూ ఆయనకు బినామీలుగా స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారని వీరు విశ్లేషకులు, మేధావుల పేరుతో దోచుకోవడం..దోచుకున్నది పంచుకోవడంలో భాగస్వాములని ఎద్దేవా చేశారు. మంచి జరిగిన ప్రతి ఇంటిలో ఉన్న అక్కచెల్లెమ్మలు నాకు స్టార్ క్యాంపెయినర్లని మీ బిడ్డ మిమ్మల్ని నమ్ముకున్నాడని జరుగబోయే కురుక్షేత్ర సంగ్రామంలో మీరువేసే ఓటు తనను మళ్లీ ముఖ్యమంత్రి చేయడానికి కాదని పేదరికం నుండి బయటపడటానికని గుర్తుంచుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో అబద్దాలతో మోసం చేయడానికి ఒక్కొక్కరికి కేజీ బంగారం, బెంజి కారు ఇస్తామని కూడా మీ ముందుకు వస్తారని ఎద్దేవా చేశారు.

**56 నెలల్లో రూ.2.53 లక్షల కోట్లు నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి:** గడిచిన 56 నెలల కాలంలో పార్టీలు రాజకీయాలు చూడకుండా వివక్షకు తావులేకుండా కేవలం అర్హతే ప్రమాణికంగా 2.53 లక్షల కోట్ల రూపాయలను వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా నేరుగా మహిళల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని సీయం జగన్ అన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు మొదలు, ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి వరకు లంచాలు వెళ్లేవని నేడు కులం, మతం, ప్రాంతం, వర్గం, పార్టీలు, వైసీపీకు ఓటు వేశారా లేదా అని చూడకుండా అర్హులందరికీ అత్యంత పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. మాది మహిళల పక్షపాత ప్రభుత్వమన్న జగన్ మహిళల సాధికారత కోసం అమ్మఒడి కింద 57 లక్షల మంది తల్లులకు 26,067 కోట్లు, వైఎస్సార్ ఆసరా కింద 79 లక్షల మందికి 25,570 కోట్లు, వైఎస్సార్ చేయూత కింద 45 నుండి 60 సంవత్సరాల మధ్య వయసుగల అక్కచెల్లెమ్మలు 31.23 లక్షల మందికి 14,129 కోట్లు, 31 లక్షల మందికి ఇంటిపట్టాలిచ్చి 22 లక్షల ఇళ్లు నిర్మించడానికి దాదాపు 2.70 లక్షల కోట్లు ఇస్తున్నామన్నారు. 31 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఇంటిస్థలం, ఇంటి నిర్మాణం ద్వారా ఇస్తున్న ఆస్తి విలువ 2 లక్షల కోట్లకుపైగా ఉంటుందన్నారు. సున్నా వడ్డీ కింది 1.05 కోట్ల మందికి 4,968 కోట్లు, 25.40 లక్షల మందికి విద్యా దీవెన కింద 11,900 కోట్లు, వసతి దీవెన కింద 4,275 కోట్లు, కాపు నేస్తం ద్వారా 228 కోట్లు, ఓబీసీ నేస్తం ద్వారా 1,257 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. 66.34 లక్షల మంది పింఛన్ లబ్ధిదారులు నేడు రాష్ట్రంలో ఉండగా అందులో 43.70 లక్షల మంది మహిళలే ఉన్నారని మొత్తం 84,730 కోట్లలో 56వేల కోట్ల రూపాయలు వారికి ఇస్తున్నామన్నారు. చిరు వ్యాపారాలు చేసుకోవడానికి జగనన్న వడ్డీలేని రుణం 2,610 కోట్లు, చేదోడు కింద 404 కోట్లు ఇచ్చామని సీయం జగన్ వివరించారు. గతంలో ఈ తరహాలో ఏ ప్రభుత్వమూ ఆలోచన చేయలేదన్నారు. గతంలోనూ ఇదే బడ్జెట్ ఇదే రాష్ట్రమని మారింది కేవలం సీయం మాత్రమేనని అప్పుల గ్రాఫ్ రేట్ గతంతో పోల్చితే ఇప్పుడు గ్రాఫ్ రేట్ తక్కువేనన్నారు. గతంలో మంచి ఎందుకు జరుగలేదో ఆలోచించాలన్న జగన్ గతంలో దోచుకోవడానికి, దాచుకోవడానికి తినడానికే సరిపోయిందని గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడా గమనించాలన్నారు.

**మేనిఫెస్టోనే కనబడకుండా చేసిన ఘనత చంద్రబాబుది:** 2014 ఎన్నికల ముందు చంద్రబాబు డ్వాక్రా పొదుపు సంఘాల మహిళల రుణాలు మాఫీ చేస్తామని ఎవ్వరూ డబ్బులు కట్టవద్దని చెప్పిన పెద్ద మనిషి అధికారంలోకి వచ్చిన తరువాత హామీను విస్మరించి మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసి కనబడకుండా చేశాడని ఎద్దేవా చేశారు. అక్టోబర్ 2016 నుండి సున్నా వడ్డీ రద్దు చేశాడని అప్పుడు 14,205 కోట్లు ఉన్న మహిళా సంఘాల రుణాలు నేడు 25,500 కోట్లకు పెరుగాయన్నారు. చంద్రబాబు మోసంతో స్వయం సహాయక ఏ,బి గ్రేడ్ సంఘాలు 19శాతానికి పడిపోగా నేడు 91 శాతానికి చేరాయన్నారు. పొదుపు సంఘాలు చంద్రబాబు పాలనలో మోసానికి గురయ్యాయని నేడు 99.83 శాతం రుణాల రికవరీలు జరుగుతున్నాయన్నారు. నామినేటెడ్ పదవుల్లో 50శాతం మహిళలకు హక్కు కల్పిస్తూ చట్టం తీసుకొచ్చామని మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి తమ ప్రభుత్వం చేయూతనిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీచరణ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ముత్యాల నాయుడు, పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీలు వై.శివరామిరెడ్డి, మంగమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్యేలు మాలగుండ్ల శంకర్‌నారాయణ, అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, ఏపీఐఐసీ ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తలశిల రఘురాం, ప్రభుత్వ విద్యాశాఖ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, ఏడీసీసీ బ్యాంకు ఛైర్ పర్సన్ లిఃత, ఆర్టీసీ జోనల్ ఛైర్మెన్ మాల్యవంతం మంజుల, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జెడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియా దేవి, అనంత నగర పాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, డీఆర్‌డీఏ పీడీ నరసింహారెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, ఎంపీడీఓ అమృత్‌రాజ్, వైఎస్సార్‌సీపీ యువనేతలు వై.ప్రణయ్‌రెడ్డి, వై.భీమరెడ్డి, సర్పంచ్ మీనుగ లలిత, వైస్ సర్పంచ్ జి.వన్నప్ప, ఎంపీపీ యం.నరసింహులు,వైస్ ఎంపీపీ వై.శ్రీనాధ్‌రెడ్డి, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, పీఏసీఎస్ ఛైర్మెన్ వడ్ల షేక్షావలి, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ పాల్గొన్నారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:23/01/24

| DAY - SINGAM SERIES Dr No:223 | DAY - KUIL SERIES Dr No:223 |
|---|---|
| 1st Prize Rs.100000/- 432596 | 1st Prize Rs.100000/- 723987 |
| 2nd Prize Rs.7000/- 68321 | 2nd Prize Rs.7000/- 64799 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10691 13946 38093 50122 51079 | 06896 26205 29093 31252 40826 |
| 60448 65728 67558 74158 84669 | 42302 63366 74381 90642 95861 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1123 1256 4694 4858 5752 6654 7099 | 0104 0386 0418 0696 1978 2373 2597 |
| 7107 7320 7938 | 4610 6678 7766 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3196 4091 5725 5756 6209 7704 7718 | 0431 1493 2773 3326 3929 5213 5542 |
| 7811 7987 9025 | 5962 6817 8326 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0007 1355 3302 4712 6069 7548 8949 | 0003 1282 2395 3543 5098 6651 8700 |
| 0209 1562 3401 4826 6252 7668 9139 | 0011 1355 2446 3585 5121 6698 9117 |
| 0253 1595 3517 4838 6253 7721 9204 | 0045 1410 2528 3768 5183 6782 9128 |
| 0285 1703 3565 4849 6296 7739 9424 | 0083 1524 2627 3862 5258 6881 9183 |
| 0297 1943 3710 4866 6371 7758 9446 | 0084 1537 2690 3902 5328 6949 9241 |
| 0298 2197 3801 4889 6511 7763 9519 | 0278 1557 2711 3941 5486 7122 9407 |
| 0461 2471 3945 4932 6530 7973 9650 | 0368 1727 2759 3967 5558 7362 9472 |
| 0536 2476 3961 5309 6562 8076 9664 | 0374 1771 2799 4401 5632 7400 9900 |
| 0683 2660 4184 5402 6574 8150 9868 | 0432 1801 2897 4651 5809 7794 9984 |
| 0801 2697 4189 5638 6595 8163 9952 | 0725 1926 2936 4768 5854 8040 9991 |
| 0874 2903 4214 5662 6602 8392 | 0761 2021 3110 4782 5884 8082 |
| 0907 2914 4326 5704 6641 8461 | 0793 2037 3280 4863 5978 8325 |
| 1085 3214 4370 5721 6913 8512 | 0852 2159 3289 4885 6475 8344 |
| 1106 3240 4437 5870 7109 8522 | 1182 2311 3473 5018 6482 8635 |
| 1180 3300 4699 5883 7531 8621 | 1251 2339 3502 5029 6557 8646 |

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:23/01/24

| DAY - ROSA SERIES Dr No:223 | DAY - DEAR SERIES Dr No:223 |
|---|---|
| 1st Prize Rs.100000/- 895249 | 1st Prize Rs.100000/- 175354 |
| 2nd Prize Rs.7000/- 08448 | 2nd Prize Rs.7000/- 31753 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06023 06126 14020 20181 23277 | 03221 04889 12657 21077 21786 |
| 27961 48942 70733 88604 90838 | 26820 29646 81713 97763 99167 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0404 0564 0852 1242 1719 1956 2952 | 0440 2409 2547 4164 4188 7864 8480 |
| 6229 6683 7320 | 8622 8826 9326 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0050 0428 2783 3866 4465 5479 7825 | 0129 0145 0558 0774 1443 1943 2585 |
| 8147 8674 9206 | 2949 3343 7072 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0243 1726 3470 5205 6450 7763 9181 | 0060 1210 2994 4484 6219 7199 8900 |
| 0244 1797 3559 5309 6457 7828 9214 | 0077 1234 3028 4555 6243 7305 9011 |
| 0324 1901 3668 5386 6509 7988 9272 | 0255 1420 3074 4637 6509 7333 9193 |
| 0397 2135 3704 5544 6617 8051 9382 | 0380 1441 3187 4766 6566 7342 9212 |
| 0427 2257 3737 5550 6621 8086 9596 | 0389 1453 3495 4777 6626 7711 9464 |
| 0560 2288 3916 5552 6646 8133 9606 | 0447 1572 3519 4781 6703 7767 9519 |
| 0656 2435 3945 5610 6725 8402 9701 | 0694 1674 3820 5004 6723 7775 9833 |
| 1169 2581 4019 5783 6825 8446 9792 | 0725 1693 3822 5011 6730 7925 9885 |
| 1175 2601 4073 5904 6839 8491 9824 | 0840 1822 3901 5143 6777 7950 9905 |
| 1334 2672 4088 5927 6901 8496 9843 | 0855 2093 3925 5191 6841 8284 9915 |
| 1531 2818 4188 6009 7198 8842 | 0920 2603 3953 5363 6900 8366 |
| 1576 3209 4233 6142 7211 8844 | 0979 2610 4165 5418 6949 8410 |
| 1592 3257 4240 6162 7387 8921 | 1135 2611 4187 5622 7034 8595 |
| 1652 3287 4626 6353 7660 8950 | 1138 2712 4261 5700 7060 8854 |
| 1713 3382 4747 6358 7738 9161 | 1145 2982 4384 5799 7142 8882 |

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:23/01/24

| DAY - THANGAM SERIES Dr No:223 | DAY - VAIRAM SERIES Dr No:82 |
|---|---|
| 1st Prize Rs.100000/- 559833 | 1st Prize Rs.50000/- 982470 |
| 2nd Prize Rs.7000/- 36016 | 2nd Prize Rs.7000/- 37954 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07592 11138 21714 57882 62553 | 04758 28578 32950 35496 50562 |
| 65436 81598 82423 84594 95941 | 55386 81060 88793 94677 96966 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0987 1826 2662 4053 5119 5660 5968 | 2452 4321 5124 5715 5735 5789 6998 |
| 6875 7192 7556 | 8935 9047 9745 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2109 2878 3568 5799 6201 6650 7679 | 0493 0957 1717 1978 2995 4382 5894 |
| 7996 9192 9933 | 8185 8322 9396 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1319 3141 5077 6588 8000 9151 | 0046 1062 2141 3910 5413 6864 8969 |
| 0205 1378 3244 5130 6613 8014 9346 | 0124 1065 2243 4124 5510 6942 9008 |
| 0233 1838 3502 5241 6697 8057 9424 | 0173 1168 2444 4261 5589 7255 9052 |
| 0264 2029 3875 5271 6792 8180 9431 | 0194 1279 2465 4413 5615 7395 9458 |
| 0330 2326 3976 5278 6847 8215 9433 | 0209 1304 2488 4432 5709 7542 9654 |
| 0355 2392 4305 5281 6939 8263 9491 | 0210 1332 2681 4433 5889 7846 9673 |
| 0458 2431 4318 5503 7276 8304 9573 | 0245 1693 2770 4455 5993 7928 9716 |
| 0584 2472 4373 5512 7283 8426 9615 | 0258 1723 2863 4634 6045 8306 9774 |
| 0838 2750 4440 5535 7304 8723 9706 | 0278 1745 3013 4646 6047 8307 9813 |
| 0849 2793 4605 6157 7319 8781 9855 | 0649 1838 3112 4712 6208 8376 9853 |
| 0905 2819 4625 6192 7365 8862 | 0822 1890 3187 4808 6247 8398 |
| 0926 2831 4664 6227 7531 8920 | 0876 1948 3237 4951 6261 8545 |
| 0942 2855 4804 6389 7553 9033 | 0914 2025 3243 5004 6496 8627 |
| 0947 2968 4918 6461 7706 9043 | 1046 2033 3459 5272 6664 8649 |
| 1233 3037 4937 6529 7928 9054 | 1050 2044 3892 5285 6849 8736 |

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:23/01/24

| DAY - NALLANERAM SERIES Dr No:223 | DAY - MANI SERIES Dr No:82 |
|---|---|
| 1st Prize Rs.50000/- 243186 | 1st Prize Rs.50000/- 347735 |
| 2nd Prize Rs.7000/- 98428 | 2nd Prize Rs.7000/- 78465 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00648 02638 09326 18971 32147 | 03496 09206 14879 17007 56286 |
| 50074 74679 81696 94800 97169 | 64275 74774 77104 80479 82551 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0265 1628 1897 2954 3093 4909 5055 | 1466 1877 2015 2477 3161 4761 5948 |
| 6980 7116 9657 | 7135 9323 9495 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0234 2756 2882 4315 5087 6086 7093 | 0799 3118 3557 4070 5237 5526 6625 |
| 9208 9452 9739 | 9388 9808 9821 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0142 2150 4051 5363 6475 7813 9168 | 0008 1909 3492 4919 6288 7157 9023 |
| 0193 2346 4073 5519 6584 7936 9246 | 0041 2402 3518 4951 6289 7254 9170 |
| 0281 2511 4100 5547 6730 7975 9254 | 0202 2405 3599 5192 6432 7360 9173 |
| 0287 2758 4152 5667 6736 8123 9288 | 0256 2572 3692 5358 6466 7482 9212 |
| 0353 2775 4164 5812 6805 8194 9424 | 0360 2700 4050 5380 6550 7518 9241 |
| 0409 2962 4208 5820 6854 8236 9458 | 0444 2857 4097 5421 6601 7532 9281 |
| 0739 3012 4267 5833 6892 8291 9468 | 0490 2933 4140 5543 6629 7633 9373 |
| 0855 3094 4368 5890 6969 8334 9634 | 0589 2968 4152 5735 6798 7702 9597 |
| 0973 3266 4451 5904 7119 8389 9709 | 0645 3009 4164 5736 6899 7832 9619 |
| 0991 3320 4459 5949 7241 8408 9883 | 1071 3017 4309 5925 6951 7941 9898 |
| 1010 3698 4659 5959 7537 8465 | 1119 3089 4325 5955 6966 8286 |
| 1086 3748 4841 6097 7669 8636 | 1238 3197 4326 6015 7002 8322 |
| 1280 3870 4955 6150 7684 8643 | 1309 3311 4429 6100 7003 8357 |
| 1888 3901 5162 6172 7735 8849 | 1393 3341 4546 6115 7042 8402 |
| 2111 4026 5221 6396 7782 9052 | 1846 3349 4601 6260 7141 8573 |

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:23/01/24

| DAY - KUMARAN SERIES Dr No:223 | DAY - VISHNU SERIES Dr No:223 |
|---|---|
| 1st Prize Rs.50000/- 624697 | 1st Prize Rs.50000/- 434512 |
| 2nd Prize Rs.7000/- 44184 | 2nd Prize Rs.7000/- 67220 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02236 02622 24607 30197 37114 | 08652 15274 22281 26778 66014 |
| 45003 58090 84388 97516 99480 | 79085 80941 89593 90193 94371 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0674 0924 2974 3662 3699 4867 7363 | 0203 0277 0705 0774 3303 3728 4293 |
| 7605 8855 9053 | 4438 5976 8597 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1232 1990 2101 3471 5920 6664 7213 | 0307 0914 3849 5786 6252 7158 7358 |
| 7678 8878 9790 | 7872 7974 8205 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0142 1424 2861 4178 5976 7853 9007 | 0317 1668 2787 4768 6049 7578 8944 |
| 0299 1433 2869 4305 6072 7886 9024 | 0460 1875 2812 4833 6112 7597 9068 |
| 0319 1501 2944 4500 6247 7932 9193 | 0536 1961 2955 4936 6268 7622 9142 |
| 0351 2064 3006 4569 6273 8016 9197 | 0545 2037 3036 4960 6274 7681 9344 |
| 0391 2269 3281 4679 6425 8124 9245 | 0598 2064 3055 5132 6285 7763 9386 |
| 0415 2414 3347 4748 6541 8146 9247 | 0702 2226 3098 5250 6354 7766 9594 |
| 0537 2427 3454 4865 6591 8209 9435 | 0761 2271 3116 5343 6848 7946 9774 |
| 0667 2497 3463 4874 6786 8352 9527 | 1125 2316 3235 5522 7064 8133 9917 |
| 0788 2537 3591 4901 6802 8370 9533 | 1217 2338 3559 5590 7196 8183 9928 |
| 0887 2545 3628 4978 7016 8401 9783 | 1507 2358 3689 5594 7203 8215 9960 |
| 1050 2740 3758 5025 7135 8579 | 1549 2513 3773 5663 7375 8552 |
| 1079 2766 3787 5101 7143 8660 | 1568 2603 3828 5683 7415 8601 |
| 1101 2772 3876 5199 7508 8787 | 1588 2666 4000 5846 7449 8688 |
| 1154 2801 4004 5393 7552 8864 | 1611 2703 4449 5895 7528 8721 |
| 1306 2822 4124 5781 7821 9005 | 1615 2785 4763 5975 7537 8919 |

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:23/01/24

| SWARNALAXMI SERIES Dr No:223 | DAY - LION SERIES Dr No:82 |
|---|---|
| 1st Prize Rs.50000/- 583124 | 1st Prize Rs.50000/- 193301 |
| 2nd Prize Rs.7000/- 94542 | 2nd Prize Rs.7000/- 82327 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15238 15719 26644 37194 48167 | 14967 25789 36575 47857 58122 |
| 48859 59982 61527 72336 83463 | 58973 69531 71665 82597 93564 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0020 0030 1204 3435 3759 4301 5195 | 1835 2957 3987 5210 5394 7960 8159 |
| 6618 7156 9930 | 8629 9258 9636 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0402 2039 2463 2634 4306 5577 7651 | 0233 1100 7650 8424 8561 8600 9069 |
| 7746 7747 9467 | 9316 9452 9901 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0100 1252 2656 4793 6326 7863 9332 | 0070 1405 3334 4632 6318 7607 9411 |
| 0199 1429 2740 4843 6454 8026 9366 | 0102 1497 3371 4711 6362 7745 9429 |
| 0262 1497 2938 4867 6465 8041 9406 | 0322 1598 3396 4713 6387 7837 9518 |
| 0309 1830 3098 5176 6617 8070 9476 | 0388 1827 3617 4824 6558 7948 9528 |
| 0310 1849 3174 5280 6694 8152 9756 | 0543 1990 3854 5139 6661 8083 9532 |
| 0356 1995 3206 5322 6951 8231 9822 | 0656 2053 3959 5225 6680 8181 9613 |
| 0414 2083 3270 5339 6976 8341 9848 | 0693 2097 4018 5384 6866 8490 9754 |
| 0593 2094 3323 5511 7003 8402 9876 | 0843 2117 4076 5663 6909 8640 9895 |
| 0657 2142 3574 5584 7053 8418 9890 | 0889 2246 4081 5692 6942 8712 9924 |
| 0707 2160 3581 5590 7206 8680 9928 | 1131 2403 4142 5780 7182 8752 9975 |
| 0741 2166 3800 5728 7228 8712 | 1225 2522 4154 5911 7316 8775 |
| 0758 2176 3814 5786 7361 8727 | 1331 2556 4163 5919 7436 8939 |
| 0860 2413 4526 5819 7391 8870 | 1348 2609 4247 6088 7457 8985 |
| 0864 2551 4671 5855 7584 9130 | 1356 2725 4346 6100 7501 9117 |
| 1190 2596 4703 6084 7646 9204 | 1360 2947 4402 6201 7540 9185 |

## వైఎస్సార్సీ ప్రభుత్వం బిజెపి చేతిలో తోలుబొమ్మ

≫రించిన వైఎస్ విగ్రహాన్ని మరోసారి సందర్శించారు. ఈ సందర్భంగా టూరిజం పార్కు ఆవర ణలో విలేకర్లతో మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజల ఇబ్బందులు తెలుసుకుని ఆరోగ్యశ్రీ, ఉపాధిహామీ, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్‌మెంట్ వంటి పథకాలకు శ్రీకారం చుట్టి సంక్షేమం అమలు చేశారని అన్నారు. జగన్ ప్రభుత్వం బిజెపీకి తొత్తుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 25 మంది ఎంపీలను ఇస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకువస్తానని చెప్పిన జగన్ ఒక్కరోజు కూడా ప్రత్యేక హోదా గురించి కేంద్రాన్ని ప్రశ్నించలేదని ఆమె ఆరోపించారు. వైసీపికి, తెలుగుదేశానికి వేసిన ప్రతి ఓటు బిజెపీకి వెళుతుందని ఆమె అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరు సిబిఐ పొరపాటున ఎఫ్‌ఐఆర్‌లో చేర్చారని ఆ విషయం ఏఐసిసి అధినేత్రి సోనియాగాంధీ తనకు స్వయంగా చెప్పారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ వైఎస్ షర్మిలఅన్నారు. 46లక్షల ఇళ్లను నిర్మించారని అన్నారు. రాజీవ్‌గాంధీ మరణానంతరం సిబిఐ ఎఫ్‌ఐఆర్‌లో ఆయన పేరు చేర్చినప్పుడు ఎంత బాధ పడ్డారో సోనియాగాంధీ చెప్పారని ఆ బాధ ఎలా ఉంటుందో తెలిసి కూడా వైఎస్సార్ కుటుంబానికి ఎందుకు అన్యాయం చేస్తారని మదన పడ్డారని చెప్పారు. తెలియక పొరపాటున సమాచార లోపం వల్ల జరిగిన పొరపాటు అని అన్నారు. వైఎస్సార్ బిజెపి పార్టీకి వ్యతిరేకమని బిజెపి మతతత్వ పార్టీ అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 25 మంది ఎంపీలు ఉండి బిజెపికి బానిసలుగా ఉండి ఊడిగం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి సైతం బిజెపికి ఊడిగం చేస్తున్నారని అన్నారు. ఒక్క ఎమ్మెల్యే కూడా లేకుండా రాష్ట్రంలో బిజెపి రాజ్యమేలుతుందన్నారు. 15ఏళ్లు ప్రత్యేక హోదా ఇస్తామన్న బిజెపిని ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి జగనన్న మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తారని అన్నారని ఇప్పుడెందుకు లొంగిపోయారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదాపైనే మొదటి సంతకం చేస్తామని రాహుల్‌గాంధీ అన్నారని అన్నారు.అంపురం నుంచి ఇచ్ఛాపురం వరకు పల్లెవెలుగు ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన షర్మిల ప్రజల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ పార్టీ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు చెప్పారు.అనంతరం ఆర్‌జె ఫంక్షన్ హాలు కార్యకర్తల సమావేశంలో మాట్లాడి ఎవరు వచ్చినా సరే పార్టీలోకి చేర్చుకుని కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని వైఎస్సార్ కోరుకున్న రాహుల్‌గాంధీ ప్రధాని కావడం లక్ష్యాన్ని నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాకూర్, సిడబ్ల్యుసి సభ్యులు జె.డి.సీలం, మాజీ రాజ్యసభ ఎంపీ కె.వి.పి. రామచంద్రరావు, మాజీ పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు ఈశ్వరి, నర్సింహమూర్తి, సీడబ్ల్యుసి సభ్యులు కొప్పుల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు పేడాడ పరమేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి, నియోజకవర్గ కోఆర్డినేటర్ మాసుపత్రి చక్రవర్తిరెడ్డి, టౌన్ కోఆర్డినేటర్ ఆలీంఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## 8మంది శాసనసభ్యులకు నోటీసులు

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ నుంచి వైకాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచిన ముగ్గురు, జనసేననుంచి వైకాంగ్రెస్ పక్షానచేరిన ఒకరికి, వైకాంగ్రెస్ నుంచి టీడీపీలోకి వెళ్ళిన నలుగురు ఎంఎల్‌ఏలకు స్పీకరు తమ్మినేని సీతారామ్ నోటీసులు జారీ చేసారు.వారం లోపు వీరిపై ఎందుకు అనర్హత వేటు వేయకూడదో చెప్పాలని నోటీసులు జారీ చేసారు.ఈ పరిణామాలకు ముందు మూడేళ్లకు ముందు రాజీనామా చేసి విశాఖ నార్త్ ఎంఎల్‌ఏ గంటా శ్రీనివాసరావుకు స్పీకరు తమ్మినేని షాక్ ఇచ్చారు.ఆయన రాజీనామా ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.

## కర్పూరి ఠాకూర్‌కు 'భారత రత్న'

≫ జయంతి కార్యక్రమానికి ఒకరోజు ముందే రాష్ట్రపతిభవన్‌నుంచి ఈ ప్రకటన వెలువడింది. 1970 డిసెంబరునుంచి 1971 జూన్‌మధ్యకాలంలోను, 1977 డిసెంబరునుంచి 1979 ఏప్రిల్ మధ్యకాలంలోను ఆయన బీహార్‌ముఖ్యమంత్రిగాపనిచేసారు. ప్రస్తుతం ఆయన కుమారుడు రామ్‌నాథ్ ఠాకూర్ నితీష్‌కుమార్ జెడియు నుంచి రాజ్యసభ ఎంపిగా కొనసాగుతున్నారు. ఠాకూర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే ముంగేరి లాల్ కమిషన్ నివేదిక సిఫారసులను అమలుచేయాలని నిర్ణయించారని, ఆనాడు ఈ కమిషన్ వెనుకబడిన తరగతులకు చెందిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలని సిఫారసుచేసింది. ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలోనే కాకుండా ప్రముఖ సోషలిస్టు నాయకుడిగా కర్పూరి ఠాకూర్ వెలుగొందారు. ఆరోజుల్లోనే ఆయన్ను బీహార్‌ప్రజలు జన్‌నాయక్ కర్పూరీ ఠాకూర్ అని కొనియాడేవారు. ఠాకూర్‌కు భారతరత్న ఎంపికపై నితీష్‌కుమార్ హర్షం ప్రకటించారు. తాను ఇప్పటికే కర్పూరిఠాకూర్ సాబ్‌కు భారతరత్న ఇవ్వాలని సిఫారసులు కూడా పంపించానన్నారు. ఇలాంటి సిఫారసులను తాము 2007, 2017, 2018, 2019 సంవత్సరాల్లోకూడా కేంద్రానికి పంపించామని, ఇప్పటికయినా ఠాకూర్ సేవలను గుర్తించడం హర్షణీయమని నితీష్ పేర్కొన్నారు. ఇక ఠాకూర్‌పరంగాచూస్తే 1970వ ప్రాంతంలో కాంగ్రెస్సేతర మొట్టమొదటి సోషలిస్టు ముఖ్యమంత్రిగా వెలుగులోకి వచ్చారు. ఆయన హయాంలోనే బీహార్‌లోని వెనుకబడిన ప్రాంతాల్లో అనేక స్కూళ్లు, కళాశాలలు ఏర్పాటుచేసారు. అంతేకాకుండా బీహార్‌లో సంపూర్ణమద్యనిషేధం అమలుకు తెచ్చారు. బీహార్‌లోని సమస్తిపూర్‌జిల్లాలోని పితౌంఝియా గ్రామంలో గోకుల్‌ఠాకూర్, రామ్‌దులారి దేవిలకు జన్మించిన ఠాకూర్ బాల్యంనుంచే జాతీయ వాద సిద్ధాంతాలను అలవరుచుకున్నారు.

### వారం - వర్జ్యం

తేది : 24-01-2024, బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
చతుర్దశి రా. 9.50, ఆరుద్ర ఉ. 6.26
వ.రా. 7.21-9.04
దు.మ. 12.04-12.49, శ్రావణ కార్తె
శుభసమయం ఉ. 6.00-7.00
రాహుకాలం-మ. 12.00-1.30 వరకు

### వార్తాఫలం

**మేషం :** అన్ని వ్యవహారాలలోనూ కొంత పురోభివృద్ధి కనబడుతుంది. కొన్ని చికాకులు కలవర పరుస్తాయి.

**వృషభం :** సంతాన కుటుంబ సంక్షేమం మానసికానందాన్ని కలిగిస్తుంది. ఆభరణాల కొనుగోలు

**మిథునం :** స్త్రీలతో విభేదాలు ఏర్పడకుండా జాగ్రత్త వహించండి. ఆర్థికపరంగా బాగుంటుంది.

**కర్కాటకం :** ఆర్థిక సంబంధమైన వ్యవహారాలు వెనకడుగు వేస్తాయి. చేబదుళ్ళు సమయానికి అందవు.

**సింహం :** లౌక్యం లోపించటం వల్ల కొన్ని సమస్యలు ఏర్పడతాయి. పోటీపరీక్షలలో పాల్గొంటారు.

**కన్య :** మంచిగా మాట్లాడే వారంతా మంచి వారు కాదని తెలుసుకుంటారు. నరదృష్టి అధికంగా ఉంటుంది.

**తుల :** ఆర్థికపరిస్థితి అనుకూలంగా ఉంటుంది. జనాకర్షణ వస్తువులను కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం :** మీరు పనిచేసే కార్యాలయ ప్రదేశాలలో కొంత మార్పును గమనిస్తారు. ధనలాభం.

**ధనుస్సు :** ఆలోచనను ఆచరణలో పెట్టలేని బద్ధకం శరీరాన్ని ఆవహిస్తుంది. ప్రయాణాలు.

**మకరం :** ఆరోగ్యపరంగా ఊరట లభించినా ఉత్సాహం లోపిస్తుంది. కొన్ని విషయాలు బాగుంటాయి.

**కుంభం :** మంచి చెడులను తెలుసుకుని స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటారు. దైవదర్శనం.

**మీనం :** మీ పై చాడీలు చెప్పే సహోద్యోగులతో జాగ్రత్తగా మెలగండి. తీర్థయాత్రలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్



ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

# పుట్టపర్తిలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

**పుట్టపర్తి టౌన్, జనవరి 23, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగనోమ్మహన్ రెడ్డికి పుట్టపర్తిలో శ్రీసత్యసాయి విమానాశ్రయం నందు ఘనస్వాగతం లభించింది. మంగళవారం ముఖ్యమంత్రి గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో ఉదయం 10:00 గంటలకు సత్యసాయి విమానాశ్రయం చేరుకోగా, ఆయనకు రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, సం యుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి, హిందూపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ దీపిక, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, పుడా ఛైర్మన్ లక్ష్మినరసమ్మ, జిల్లా అగ్రిఅడ్వైజరీ బోర్డు ఛైర్మన్‌ఆవుటా రమణారెడ్డి, పుట్టపర్తి ఎంపిపి ఎ.వి.రమణారెడ్డి, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిధి చలం తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక హెలీ కాప్టర్ నందు ఉరవకొండలో డ్వాక్రా మహిళలకు అందించే వైఎస్ఆర్ ఆసరా నాలుగవ విడత మొత్తాల పంపిణీ కార్యక్రమానికి బయలుదేరి వెళ్ళారు. తిరిగి ఈ కార్యక్రమం అనంతరం సాయంత్రి 4:30 గంటలకు ఉరవకొండ నుండి ప్రత్యేక హెలీకాప్టర్‌లో బయలుదేరి పుట్టపర్తికి చేరుకొని 05:00 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం బయలుదేరి వెళ్ళారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, సత్యసాయి వినామాశ్రయంలో ముఖ్యమంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు.



## వైఎస్సార్సీని కూల్చే స్టార్ క్యాంపెయినర్లు సామాన్య ప్రజలే

## సిఎం స్టార్ క్యాంపెయినర్ల అంశంపై 'సోమిరెడ్డి' సెటైర్

**అమరావతి, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం బహిరంగ సభలో చెప్పింది 100శాతం నిజమని, 2024 ఎన్నికలకు జనమే స్టార్ క్యాంపెయినర్లు అని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాన్ని గద్దెదింపే ఎన్నికల యుద్ధంలో సామాన్యప్రజలే స్టార్ క్యాంపెయినర్లు అని వ్యాఖ్యానించారు.. జగన్ ను నమ్మి మోసపోయిన ప్రతి నిరుద్యోగి,దగ్గాపడ్డ ప్రతి అన్నదాత ఒక స్టార్ క్యాంపెయినరే అంటూ పేర్కొన్నారు.. ప్రభుత్వ బాదుడుతో బలైన ప్రతి పేదవాడు, అణచివేతకు గురైన ప్రతి బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సోదరుడు కూడ వైకాపాను కూల్చే స్టార్‌క్యాంపెయినర్లే అంటూ పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## రేపు రామకృష్ణతీర్థ ముక్కోటి - గరుడసేవ



**తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** పుష్యమినక్షత్రం పౌర్ణమిఘడియల్లో శేషాచలం కొండల్లోని పవిత్రమైన పుణ్యతీర్థాలలో రామకృష్ణ తీర్థం ఒకటి. ఈ తీర్థంలో ఈనెల 25వతేదీ గురువారం(రేపు) ముక్కోటి వైభవంగా జరగనుంది. తిరుమలకొండల్లో 3.50కోట్ల పుణ్యతీర్థాలలో స్వామిపుష్కరిణితీర్థం, కుమారధారతీర్థం, తుంబురుతీర్థం. రామకృష్ణతీర్థం, ఆకాశగంగతీర్థం, పాప వినాశనతీర్థం, పాండవతీర్థం ముఖ్యమైనవి. ఈ తీర్థాలలో స్నానమాచరిస్తే భక్తులు పరమపావనులై ముక్తికి మార్గం పొందుతారు.

25వతేద పౌర్ణమి ఘడియల్లో రామకృష్ణతీర్థంలో భక్తులు పుణ్యాస్నానాలాచరించి పూజలు చేయనున్నారు. కాగా గురువారం పున్నమి గరుడసేవ జరగనుంది.

## చంద్రబాబు హయాంలో దళితులపై జరిగిన దాడులు ఎక్కడా జరిగి ఉండవు : మంత్రి మేరుగ నాగార్జున

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** దళితులపై చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో జరిగిన దాడులు దేశంలో ఎక్కడా జరిగి ఉండవని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. బీసీలపై పడి వారిని భయభ్రాంతులను చేసిన పరిస్థితి ఆ సమయంలో నెలకొందన్నారు. ఎంపీ నందిగామ సురేష్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీలను బాక్‌వర్డ్ గానే చంద్రబాబు చూశారని,బీసీను బాక్ బోన్ లాగా సిఎం జగన్ కాపాడుతున్నారన్నారు. చంద్రబాబు, పవన్‌లు బిజెపితో కలిసి ఎన్నికలకు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆ రోజు ఎందుకు దూరంగా వెళ్ళారో,ఈ రోజు చంద్ర బాబుకు పవన్ ఎందుకు కలిసారో చెప్పాలన్నారు.

బీసీ,ఎస్సీ,మైనార్టీలను సిఎం జగన్ అక్కున చేర్చుకున్నారన్నారు. గత ప్రభుత్వాలు బిసీ,ఎస్సీలను మోసం చేశాయని బాపట్ల ఎంపీ నందిగం సురేష్ విమరి ్శంచారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు సిఎం జగన్ అండగా ఉన్నారని వెల్లడించారు. ఎన్టీఆర్,వైఎస్సార్ తర్వాత బీసీలకు అండగా జగన్ నిలిచారన్నారు. కొన్ని సామాజిక వర్గాలనే చంద్రబాబు అందలం ఎక్కించారని తీవ్రంగా మండిపడ్డారు.

బాపట్ల ఎంపీగా అవకాశం వచ్చినా రాకపోయినా సీటు కోసం కాదు జగనన్న మనసులో చోటు కోసం పనిచేస్తానన్నారు. వచ్చే 25 ఏళ్ళు సిఎంగా జగనన్నే ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.ప్రజల ఆశీస్సులు జగనన్నకు ఎప్పుడూ ఉంటాయన్నారు. పంచాయితీ ఎన్నికల్లో కూడ గెలవని నారా లోకేష్‌ను తీసుకొచ్చి మూడు శాఖల మంత్రిగా చేసిన చంద్రబాబు మనుషులను వాడుకొని వదిలేయడంలో చంద్రబాబు కన్నా లోకేష్ మరీ ఎక్కువ దిట్ట అని తీవ్రంగా వ్యాఖ్యానించారు.

# అంగరంగవైభవంగా శంబరపోలమాంబ యాత్ర



రధా రోహణమైన పూజారి

**బొబ్బిలి;మక్కువ ,జనవరి23ప్రభాతవార్త:** అంగరంగవైభవంగా శంబరపోలమాంబ యాత్ర.పార్వతీపురం జిల్లా, మక్కువ మండలం శంబరగ్రామంలో ప్రతీ యాడాది శంబర పోలమాంబ యాత్ర జరపుకోవడం ఆయనవాయితీ మంగళవారం గిరిజనలు కులదైవంగా భావించే పోలమాంబ యాత్ర 3శతాబ్ధాలుగా ఇక్కడ అమ్మవారి జాతర జరుపుకోవడం విశేషం. ఈ జాతరకు లక్షల సంఖ్యలలో ఆంధ్రానుంచే కాదు,తెలంగాణ, ఒస్సా, క్షతీస్‌ఘడ్ తదితర ప్రాంతాలనుంచి భక్తులు వస్తారు. ఈఏడాదికూడా అన్నిప్రాంతాలనుంచి భక్తులు వచ్చి తమ మొక్కులు చెల్లించికొన్నారు. మంగలవారం మద్యాహన్నం 4.30గంటలకు ప్రారంభమయ్యేసిరిమానోత్స వంకు జిల్లా ఎస్పీవిక్రాంత్‌పాటిల్ పరివేక్షణలోసుమారు 650మంది పోలీసులు పటిష్ట బందోబస్తు నడమం అమ్మవారి రదారోహన చేయడం జరిగింది. దేవదాయి శాఖ ఇఓ వివి సూర్యనారయణ, భక్తులకు ఏవిధమైన అసౌకర్యాం కలుగకుండా ఏర్పాటు చేపట్టారు. సిరిమాను 3గంటలకు పూజారి పేకాపు జగదీశ్వరరావు అధిరోహించారు.

అనంతరం గ్రామంలో ఆనవాయితీ ప్రకాం గ్రామంలో ప్రధాన వీధులుగుండా రథం జయ జయధ్వణులు మద్య అంబరాన్నితాకిన సంబం భక్తులు కనువిందు చేసింది. సాలూరు. పాలకొండ, విజయనగరం ఆర్‌డీసి డిపోలనుంచి 170 బస్సులు నడుచున్నారు. నిఘానీడలో సంభరాలు ఎస్పీ స్వయ పరివేక్షణలోడ్రోనులు. సీసీ కెమారులు,ఎప్పటికప్పుడు క్రైం టీంలు ,షీ టీంలలోతోపాటు మఫ్టీలో మహిళా ,పురుష పోలీసులు పరివేక్షణ చేసారు. ఏవిధమైనవిద్యుత్ సమస్యరాకుండా విద్యుత్‌వాఖ తగు చర్యలుతీసుకొన్నారు. అర్‌డిఓ హేమలత యాత్రా స్థల వద్దనుంచే పరివేక్షణ చేస్తున్నారు. అమ్మవారిని ధర్శించుకొన్న ప్రముఖులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జిశ్రీనివాపరావు బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు, అతని సోదరులు వేణుగోపాలనాయుడు,మక్కువ ఎపిపి మర్రిపోలమ్మ మండలపార్టీ ప్రెసిడెంటు మామిడి రంగునాయుడు తదితరులు దర్శించుకొన్నారు.


## అడవి బిడ్డల మరణఘోషపై సమీక్ష చేయండి: చంద్రబాబు



**అమరావతి, జనవరి 23, ప్రభాత వార్త ప్రతి నిధి:** విజయనగరం జిల్లా శృంగ వరపు కోట మండలం చిట్టం పాడులో గంగ మ్మ , ఆమె 6 నెలల కొడుకు మరణించి 15 రోజులు కాకముందే అదే గ్రామంలో ఏడాదిన్నర చిన్నారి ప్రవీణ్ మృతిచెందాడనే విషయం తనను కలచివేసిందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.. ఆసుపత్రికి తీసుకెళ్లటానికి 7 కి.మీ మోసుకెళ్లారని, బిడ్డ చనిపోయాక మృతదేహాన్ని తీసుకువెళ్లటానికి అంబులెన్స్ ఇవ్వకపోతే రూ.3వేలు అప్పుచేసి ప్రైవేటు వాహనంలో రైల్వేస్టేషన్‌కు తెచ్చారని పేర్కొనారు. పేదల చనిపోతే వారి మృతదేహాలు తరలించటానికి అంబులెన్స్ ఇవ్వరా? అని ప్రశ్నించారు. ఏమిటీ ఈ అమానవీయ పరిస్థితి అంటూ నిలదీశారు. ఈ పెత్తందారు సిఎంకు ఎలాగూ పేదల గోడు పట్టదని, అందుకే రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరుతున్నానని తెలిపారు. కనీసం మీరైనా దయచేసి ఆ అడవి బిడ్డల మరణఘోషపై ఒక్కసారి సమీక్ష చేయండి.. తగు చర్యలు తీసుకోండి..అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## నల్లమల అడవుల్లోకి ఆరవ చిరుత

**తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** అలిపిరి కాలినడకమార్గంలో గత ఏడాది ఆగస్టు 11వతేదీ రాత్రి ఆరేళ్ళ లక్షితపై దాడిచేసి చంపిన చిరుతపులి తిరుపతి ఎస్వీజూపార్కులో బంధీగానే ఉంది. బాలికపై దాడిచేసిన చిరుతను పట్టివేతలో టిటిడి అటవీశాఖ, ప్రభుత్వ అటవీశాఖ, విజిలెన్స్ సంయుక్తంగా ట్రాఫ్ కెమెరాల ద్వారా గుర్తించి బంధీ చేసిన విషయం విదితమే. బాలికపై దాడిచేసిన ఘటనతో అప్పట్లోనే అప్రమత్తమైన టిటిడి అధికారులు అలిపిరి కాలినడక మార్గం ఆనుకుని ఉన్న అటవీప్రాంతంపై ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ కదలికల్లో చిరుతలను బంధీ చేస్తూ వచ్చారు. ఇలా వరుసగా అడపాదడపా పట్టుబడిన ఆరు చిరుతల్లో ఇప్పటికే మూడు చిరుత పులులకు విముక్తి కల్పించి నల్లమల అడవుల్లో వదలిపెట్టేశారు. తాజాగా ఆరవ చిరుతను వదలిన అటవీఅధికారులు లక్షితపై దాడిచేసిన చిరుతల్లో మూడవసారి, నాల్గవసారి పట్టుబడిన చిరుతలను తిరుపతి జూపార్కులోనే ఉంచారు. ఈరెండు చిరుతల్లో ఏది బాలికపై దాడిచేసి చంపితినిందనే ఆధారాలు గుర్తించాల్సి ఉంది. అడవుల్లో యధేచ్ఛగా తిరిగే చిరుతలను బంధించినా వాటి పోషణభారం జూపార్కుకు భారంగానే మారింది. ఈ నేపధ్యంలో బంధీగా ఉన్న చిరుతలకు విముక్తికల్పిస్తున్నారు. ప్రస్తుతం రెండు చిరుతలు మాత్రం జూలోనే బంధీగా ఉన్నాయి. గత ఏడాది తొలుత కాలినడక మార్గంలో జూన్ 22వతేదీ సాయంత్రం కర్నూలు జిల్లాకు చెందిన నాలుగేళ్ళ కౌశిక్ తల్లిదండ్రులతో కాలినడకన మెట్లపై వస్తుండగా ఏడవమైలు సమీపంలో చిరుతపులి దాడిచేసి బాలుడ్ని లాక్కెళ్ళింది. ఆ రోజు అతని కుటుంబసభ్యులు,స్థానికులు గమనించి అప్రమత్తంగా వెంటబడటంతో దాడిచేసి ఏడాదిన్నర వయస్సున్న చిరుత బాబును గాయాలతో వదలిపెట్టింది. దేవుని దయతో బాలుడు కోలుకుని క్షేమంగా ఇంటికెళ్ళాడు. ఆగస్టు 12వతేదీ రాత్రి ఒంటిరిగా వేగంగా మెట్లపై నడుస్తున్న చిన్నారి పై చిరుతపులి దాడిచేసి లాక్కెళ్ళి గొంతునులిమి ఆపై ముఖం పూర్తిగా పీక్కుతిని దారుణంగా చంపితినడం విషాదఘటన విదితమే. ఈనేపధ్యంలో చిరుతలను బంధించారు. ఇప్పుడు వాటికి విముక్తికల్పిస్తున్నారు. నడకమార్గాల్లో భక్తుల భద్రతకు టిటిడి అన్ని చర్యలు తీసుకుంది.



## శ్రీవారి ఆశీస్సుల కోసం తిరుమలలో క్రికెటర్ శ్రీకాంత్



**తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** భారత క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ కె.శ్రీకాంత్ మంగళవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. పద్మావతి అతిధిగృహాల ప్రాంతంలో బసచేసిన ఆయన బుధవారం ఉదయం ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకోనున్నారు.

# ఎన్నికల్లో లబ్ధి, రాజకీయ కుట్రలో భాగమే జగన్ బిసి కులగణన

### - జగన్‌రెడ్డిని నమ్మి కుట్రలో పావులుగా మారొద్దని బిసిలను కోరుతున్నాం -మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



**అమరావతి, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జగన్‌రెడ్డి చేపట్టిన బీసీ కులగణన, ఎన్నికల్లో లబ్ధి, రాజకీయ కుట్రలోభాగమే అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు అన్నారు. బీసీలకు మంచి చేయాలని, వారిని ఉద్ధరించాలని జగన్‌రెడ్డికి ఉంటే ఇన్నేళ్లుగా కులగణనపై కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు ఒత్తిడి చేయలేదన్నారు.. మంగళవారం ఆయన టిడిపి జాతీయ కార్యాలయంలోమీడియాతో మాట్లాడారు.. తన ఎంపిలతో పార్లమెంట్‌లో కులగణనపై ఎందుకు మాట్లాడించలేదని ప్రశ్నించారు.. అడగాల్సిన చోట అడగకుండా మాట్లాడాల్సినపుడు మాట్లాడకఉండా బీసీల కులగణన పేరుతోకుట్రలు చేయటం జగన్‌రెడ్డి రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమన్నారు.. 76 మంది బీసీ నేతలను దారుణంగా చంపించి, వేలమందిని తప్పుడు కేసుల్లో జైళ్లకు పంపిన జగన్‌రెడ్డి బీసిలకు న్యాయం చేస్తారా? అని అన్నారు.. అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ ఫలాలు అందాలంటే సామాజిక వర్గాల వారీగా ప్రజల వివరాలు పాలకుకు తెలియాల్సి ఉందని, అలా తెలిస్తేనేన తదనుగుణంగా ప్రభుత్వం వారి సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించి, తగిన చర్యలు తీసుకుంటుందన్నారు.. 1881 నుంచి 1931 వరకు ఐదుసార్లు బ్రిటీషు ప్రభుత్వం దేశ జనాభా లెక్కిస్తే అందులో కులాలవారీగా కూడ వివరాలు సేకరించారని, స్వాతంత్ర్యానంతరం, 1953లో ఏర్పాటైన కాకా ఖలేల్కర్ కమిషన్ కూడా సంక్షేమ పథకాల అమలు, సమాజంలో వివిధ వర్గాల విభజన సక్రమంగా జరగటం కోసం కులగణన అవసరమని స్పష్టంగా చెప్పిందన్నారు.. 1979లో వచ్చిన మండల్ కమిషన్ కూడిదే విధమైన వాదన విన్పించిందని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలోని టిడిపి ప్రభుత్వం2014లోనే కులగణన చేయాలనికేంద్రానికి సిఫార్సు చేసిందన్నారు.. ఇన్ని సిఫార్సులున్నా.. ఇంత మంది డిమాండ్ చేస్తున్నా కేంద్రం జనాభా లెక్కలతోపాటు కులగణన చేపట్టని కారణంగా సమాజంలో సగానికి పైగా ఉన్న బలహీనవర్గాలు విద్య, ఉద్యోగాల్లో 27శాతానికి మించి ప్రతిఫలం పొందలేకపోతున్నాయని తెలిపారు.. బిసి కులగణనపై జగన్‌రెడ్డికి చిత్తవృద్ధి, ఆసక్తి లేవన్నారు. కేవలం రాజకీయ కుట్రల్లో భాగంగా, ఎన్నికల్లో లబ్ధికోసమే అసమగ్రంగా కులగణన చేయిస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి వచ్చే ఎన్నికల అనంతరం ఇంటికి పోతున్నారన్నారు.



## అధికారంలోకి వచ్చేది టిడిపినే

### : తెలుగు యువత ఉపాధ్యక్షుడు హాసీం బేగ్

**విజయవాడ,జనవరి 23,ప్రభాతవార్త** రాబోయే రోజుల్లో టిడిపి పార్టీ అధికారం లోకి వస్తుందని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు హాసీంబేగ్ పేర్కొన్నారు. టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆఫీస్‌లో భారీ కేక్‌ను కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చిన్నబాబు,తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు హాసీం బేగ్‌లు కేక్‌ను కట్ చేశారు. అనంతరం వీరు మాట్లాడుతూ వైసిపి పార్టీకి చరమగీతం పాడే సమయం అసన్నమైందన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూతనపాటి నాగభూషణం,గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి కృష్ణ,కృష్ణాజిల్లా తెలుగు యువత అధ్యక్షులు దండమూడి చౌదరి,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు షేక్ నాగూర్,ఎన్ఎ బేగ్,నాగబాబు,కొసరాజు సాయిరాం,రాష్ట్ర తెలుగు యువత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇక ఇళ్లపై రుణాలు రూ.10లక్షలు బైలా సవరణకు సన్నాహాలు

### - ఆదివారం పని దినం: శుక్రవారం సెలవు :ఛైర్మన్ శెట్టిపల్లి సురేష్

**శ్రీకాళహస్తి,జనవరి 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో ఇక మీదట ఇళ్ళపై మంజూరు చేస్తున్న రుణాలను రూ.10లక్షలు అందించుటకు బైలాను సవరించే ప్రయత్నం చేస్తున్నామని బ్యాంకు ఛైర్మెన్ శెట్టిపల్లి సురేష్ తెలిపారు. మంగళవారం బ్యాంకులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఖాతాదారుల సౌకర్యార్థం ఇక మీదట బ్యాంకు ఆదివారం పని చేస్తుందని శుక్రవారం సిబ్బంది సెలవులు తీసుకోవటానికి అంగీకరించారని వివరించారు. బ్యాంకున అభివృద్ధి పథంలో నడుపుటకు సిబ్బంది సహాకారం ఒక ఎత్తు అయితే పాలకులు ప్రభుత్వం నుంచి అనుమతులు సాదించుటకు ఎనలేని చొరవ చూపుతున్నారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవను వివరించారు. అడుమాన అప్పులను గతంలో రూ.2లక్షలు ఇచ్చే వారని ప్రస్తుతం ఎంఎల్ఏ చొరవతో రూ.5లక్షలు ఇస్తున్నామని దానిని రూ.10లక్షలకు పెంచుటకు అవసరమైన బబైలాను సవరించుటకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వివరించారు. అంతేకాక ఇంటిపై అందించే అప్పులపై వడ్డీలను గతంలో 15శాతం వసూలు చేసే వారని అయితే దానిని 12శాతానికి తగ్గించినట్లు తెలిపారు. శ్రీకాళహస్తి టౌన్ బ్యాంకును నమ్మి డిపాజిట్లు చేసిన వారికి 2000 సంవత్సరం నుంచి చెల్లించాల్సిన పెండింగ్‌లో ఉన్న డివిడెంట్లను8శాతం వడ్డీని ఆయా ఖాతాదారుల ఖాతాలకు జమచేయటం జరిగిందన్నారు. బ్యాంకు నందు పూర్తిగా కంప్యూటరీకరణ చేస్తున్నామన్నారు. ఇప్పటికే కొంత భాగం చేసామని ఛైర్మెన్ వివరించారు. త్వరలో ఎటిఎం సేవలను అందించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇక ఖాళీ స్థలాల్లో కొత్త ఇళ్ళు నిర్మించుకునే వారి కోసం ప్రత్యేకంగా ప్రణాళిక, తక్కువ వడ్డీలతో రుణ సౌకర్యంతో పాటు వ్యక్తిగత రుణాల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని ఛైర్మెన్ సురేష్ తెలిపారు.

## ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ అధికారుల బదలీలకు మార్గదర్శకాలు

**విజయవాడ,జనవరి 23,ప్రభాతవార్త ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ శాఖలో ఎస్సై కంటే పై స్థాయి అధికారుల బదిలీలకు సంబంధించి మార్గదర్శకాలపై ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సార్వనరతిక ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ శాఖలో ఎస్సై కంటే పై స్థాయి అధికారుల బదిలీలకు సంబంధించా మార్గదర్శ కాలపై ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ సోమవారం ఉత్తర్వులుజారీ చేశారు. ఆయా అధికారులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్ ఇవ్వకూడదని. పాత ఉమ్మడి జిల్లాను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ నెలఖరు నాటికి మూడేళ్ల పాటు ఒకే జిల్లాలో ఉంటేతప్పనిసరిగా బదిలీ చేయాలని స్పష్టం చేశారు. పదోననతి పొంది, అదే జిల్లాలో పని చేస్తున్నప్పటికీ ఆ కాలానినన కూడా లెక్కించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఉండే అధికారులకు ఈ బదిలీలువర్తించబోవన్నారు. ఎక్సైజ్ శాఖ ప్రత్యేక కార్యదళంలో అర్హులైన అధికారులను దాదాపు ఆయా శాఖల పరిధిలోనే బదిలీలు చేయాలని సూచించారు. ఎక్కువ మద్యం అమ్మకాలున్న జిల్లా నుంచి అధికారులను, తక్కువ అమ్మకాలుండే చోట్లకు మార్చాలన్నారు. పదోన్న తులు పొందే అధికారులకు సీనియార్టీ ప్రకారం వారికి తొలుత అవకాశమున్న స్థానాల్లో పోస్టింగ్‌లు ఇవ్వాలని తెలిపారు. మార్చి నెలాఖ రుకు పదవీ విరమణ పొందేవారినికదపొద్దని వెల్లడించారు.

# రెగ్యులర్ ఇఓ లేక గాడితప్పుతున్న శివయ్య పరిపాలన

**శ్రీకాళహస్తి,జనవరి 23 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇటీవల పరిపాలన గాడితప్పింది, ఆలయంలోపల దళారుల అడ్డాగా మారింది. అడ్డదారి దర్శనాలతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక ఓ వైపు ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్, మరో వైపు దేవాదాయశాఖ నుంచి వచ్చే ఆదేశాలు ఇక్కడ చెత్తబుట్టదాఖలుగా మారింది. పేరుకు సంస్కరణలు ఆచరణలో శూన్యం అన్నట్లు మారింది. ఇక్కడకు వచ్చిన భక్తులు ఆలయంలో జరుగుతున్న దోపిడిపై పెదవి విరుస్తున్నారు. ఆలయంలో ఉచిత సేవకుల హావా పెచ్చుపెరిగింది. పాలకులు ఇదో ఉపాధి కల్పనా కేంద్రంగా మార్చుకున్నారు. దాంతో ఉచిత సేవకులు ఇక్కడ అడుగుపెట్టింది మొదలు సాయంత్రానికి ఎలా కనీసం ఐదువేల రూపాయలు తీసుకెళ్ళాలి అనే దృష్టితోనే ఉంటున్నారు.

**ఒక అధికారి రెండు ఆలయాల బాధ్యత:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి నిత్యం కనీసం 20వేల మంది శివభక్తులు వస్తున్నారు. వారంలో ఏదో ఒక రోజు తప్ప మిగిలిన రోజుల్లో భక్తుల తాకిడి అత్యధికంగా ఉంటుంది. అయితే ఇక్కడ ఆలయాధికారిగా పని చేస్తున్న ఇఓ విజయవాడ అధికారిగా శ్రీకాళహస్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన పరిపాలనా సమర్థుడే కానీ ఆయనకు శ్రీకాళహస్తి ఆలయం ఒక బాధ్యత మాత్రమే. దాంతో రెగ్యూలర్ ఇఓ లేక ఇక్కడ పరిపాలన పూర్తిగా గాడితప్పుతోంది. ఈ సమస్యను ప్రజా ప్రతినిధి ఎందుకు గుర్తించటం లేదో పరమేశ్వరునికే ఎరుక.

**ఆచరణ సాధ్యం కాని నిర్ణయాలు:** ఆలయానికి శివయ్య ఆదాయానికి గండికొడుతున్న వారి దోపిడిని అరికట్టుటకు టిక్కెట్టు ఖరారు చేయటం అభినందనీయమే. ఈ టిక్కెట్ల వ్యవహారం కూడా రోజు రచ్చకెక్కుతుంది. ఇక్కడ ఆంక్షలు ఒక్క మీడియాకే అన్నట్లు మారింది. అయితే అంతరాలయంలో ప్రత్యేక దర్శనం కోసం టిక్కెట్టు ఖరారు చేస్తే ప్రతి ఒక్కరు కొనుగోలు చేస్తే సామాన్య భక్తుల మాటేమిటి? ఈ నిర్ణయం స్వామి అమ్మవార్ల గేట్ల వద్ద పని చేసే సిబ్బందికి కత్తిమీద సాములా మారనుంది. అయితే ఛైర్మెన్ విధి విధానాలు రూపొందిస్తామని చెబుతున్నారు. ఇది ఎంత వరకు సాధ్యమో మరోసారి పరిశీలించుకుంటే బాగుంటుంది. ప్రస్తుతం అంతరాలయ దర్శనం అంటూ తప్పని సరిగా పంచె ధరించాల్సి ఉంది. అధికారికంగా టిక్కెట్లు ఖరారు చేస్తే శివయ్యకు ఆదాయాలు చేకూరుతాయి కానీ సిబ్బందికి సంకట పరిస్థితి చోటు చేసుకుంటుంది. ఈ పరిస్థితిని అధికారులు,పాలకులు ఎందుకు గుర్తించరనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.

**ఆశీర్వచనం ఒక చోట టిక్కెట్లు బయట :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో గతంలో కూడా ప్రత్యేకాశీర్వచనం ఉండేది. అయితే ఈ టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులచే అశీర్వదించి తీర్థ ప్రసాదాలను కండువాలను అందించే వారు. ఈ విధానం కొంత కాలం మరుగున పడింది.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటిసరఫరా మరియు పారిశుధ్య శాఖ
నెం. 365 టు 366/టిఒ/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 20.01.2024
కార్యనిర్వాహక ఇంజనీరు, ఆర్.డబ్ల్యూ.ఎస్ & ఎస్ డివిజన్, భీమవరం పరిధిలో 2 పనులకు అంచనా విలువ : రూ.18.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు తీసుకొను ఆఖరి తేది: 01.02.2024, మ.3.00గం. వరకు. ఇతర వివరాలను www.tender.apeprocurement.gov.in లో పొందగలరు. ఫోన్: 9441148974.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, ఆర్.డబ్ల్యూ.ఎస్ & ఎస్ డివిజన్, భీమవరం.
DIPR.No. 12539/CL/Advt/1/1/2022-23 తేదీ: 23.01.2024

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
RFP Tender Notice No.:91/2023-24/CE (GVMC)/SE(Mech)/ EE (Mech)/DB/Dt: 23.01.2024
Number of Works : 1, Legacy Qty - 2.51 Lakh M.T
Tender published Dt. : 24-01-2024, Closing Date: 07.02.2024 @ 4.00 P.M.,
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in,
O/o the S.E (Mech), Cell No.8187899151 For Commissioner

వార్త


ఇతరులకు ఉదారంగా ఇచ్చిన దానినే
చనిపోయిన వ్యక్తి తన పిడికిలితో తీసుకెళతాడు.

-ఎల్బర్ట్ హబ్బర్ట్

# కాటేస్తున్న 'కాల్‌నాగు'లు

కుల,మత, వర్గ,లింగబేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో మన రాజ్యాంగాన్ని రూపొందించారు పెద్దలు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకుతల్గో, దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మలచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమోననిపిస్తున్నది. వందలాది కరుడుకట్టిన నేరస్తులు ప్రజలను వంచించి పీల్చి పిప్పి చేస్తూ కోట్లాదిరూపాయలు దోచుకుంటూ తప్పించుకోగలుగుతున్నారు. అందుకే నేరాల సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది.నేరగాళ్లు బరితెగించిపోతున్నారు. అందులోనూ ఇటీవల కాలంలో వైట్‌కాలర్ నేరాలు అదుపుతప్పిపోతున్నాయి.ఇటీవల దేశంలో కాల్‌మనీ వ్యవహారం అదుపు తప్పిపోతున్నదేమోననిపిస్తున్నది. ఇది సెక్స్‌రాకెట్‌గా కూడా రూపాంతరం చెందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.పోలీసుల దర్యాప్తులో గతంలో విషయాలు పరిశీలిస్తే ఆవేదనే కాదు ఆందోళన కూడా కలుగుతున్నది. సకాలంలో చెల్లించని మహిళలను బెదిరించి లైంగిక దాడులకు పాల్పడుతున్నారనే వార్తలు సభ్యసమాజాన్ని తలవంచుకునేలా చేస్తున్నాయి. డబ్బుల వసూళ్లలో వారు అనుసరిస్తున్న విధానాలు, ప్రవర్తిస్తున్న తీరు, వేస్తున్న వడ్డీలు విస్తుగొల్పిస్తున్నాయి. అవసరానికి డబ్బు కావాల్సిన వారు ఈ కాల్‌నాగుల ఫోన్‌నెంబర్లకు ఫోన్ చేస్తే చాలు డబ్బు ఆగమేఘాల మీద ఫోన్‌చేసిన వారి ఇంటివద్దకు వాలిపోతారు. అవసరమైన ప్రామిసరీ నోట్లు, స్టాంపు కాగితాలు తదితర సామాగ్రితో వచ్చి నిమిషాల్లో డబ్బు ఇచ్చి అవసరమైన చోట సంతకాలు పెట్టించుకొని ఆస్తులకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్ తీసుకుంటారు. పరిస్థితులను బట్టి అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని వడ్డీనినిర్ణయిస్తారు. వడ్డీకి వడ్డీ చక్రవడ్డీ వేసే విధానాన్ని అవలంబిస్తారు. అప్పు తీసుకున్నవారు ఇంత తొందరల్లో రుణసహాయం లభించినందుకు తాత్కాలికంగా సంతృప్తిచెందుతారు. అవసరం అలాంటిది. ఆ తర్వాత మొదలవుతుంది. అందుకే అప్పు ఆనందంతో మొదలై విషాదంతో ముగుస్తుందంటారు. తీసుకున్న లక్ష రూపాయలకు తొమ్మిది లక్షలు చెల్లించినా అప్పుతీరలేదంటే వడ్డీల విషయం అర్థం చేసుకోవచ్చు. వడ్డీలే కాదు వారు డబ్బు వసూలుకు వచ్చిపోయేందుకు అయ్యే ఖర్చును కూడా అందులో వేస్తారు. ఇలా చక్రవడ్డీలతో వ్యాపారం చేసుకునే వ్యాపారులగూర్చి గతంలో విన్నాం, కన్నాం. ఇటీవల బయటపడుతున్న వ్యవహారాలు మరో అడుగు ముందుకు పడుతున్నాయి. సమయానికి డబ్బు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నవారిలో కొందరిని భయపెట్టి, బెదిరించి లైంగిక దాడులకు పాల్పడి అవి సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి బ్లాక్‌మెయిల్ చేస్తున్నట్లు వెలువడుతున్న ఆరోపణలకు పోలీసుల దర్యాప్తులో వెలుగుచూస్తున్న విషయాలు బలం చేకూరుస్తున్నాయి. ఈ కాల్‌మనీ వ్యవహారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినది కాదు.ఎన్నో సంవత్సరాలుగా జరుగుతున్నది.ఈ కాల్‌మనీ వ్యాపారుల కిరాతకానికి ఎన్నో కుటుంబాలు చిధ్రమైపోతున్నాయి. ఇన్నేళ్లుగా విచ్చలవిడిగా జరుగుతున్నా బాధితులు ఫిర్యాదులు చేయడానికి అంతగా ముందుకు రావడం లేదు. ఇందుకు కారణం అధికారులపైన పాలకులపైన విశ్వాసం లేకపోవడమే. ఫిర్యాదులు చేయడంవల్ల ఒరిగేదేమీ ఉండదనే నమ్మకమే వారిని ఆవైపుఅడుగులు వేయ నీయడం లేదు. ఈ కేసులే కాదు.ఎన్నో వేధింపులు, అవమానాలు తట్టుకోలేక బలవంతంగా తనువు చాలించడానికైనా సిద్ధపడుతున్నారే తప్ప పోలీసు స్టేషన్ మెట్లెక్కడానికి ఇష్టపడడం లేదు. మొన్న ఆ మధ్య తెలంగాణలో ఉన్నత చదువులు చదివి ఉద్యోగంచేస్తున్న ఒక మహిళ అవమానాలు, వేధింపులు భరించలేక నిండు జీవితాన్ని బలి తీసుకున్నది. పోని ధైర్యంచేసి ఎవరైనా పోలీసు స్టేషన్‌కు వెళితే వారు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబు చెప్పలేక ఎందుకు ఫిర్యాదు చేయడానికి వచ్చామని బాధపడుతున్నవారు కూడా ఉన్నారు. మమ్మల్ని అడిగి డబ్బు తీసుకున్నారా? డాక్యుమెంట్లు ఇస్తున్నప్పుడు తెలియదా? నీ అవరానికి తీసుకున్నావు కదా? అంటూ కొందరు పోలీసు అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తారు. ఇవన్నీ దాటుకొని న్యాయస్థానాల ముందుకు వెళ్లినా ఎంతవరకు రుజువు అవుతాయని చెప్పలేని పరిస్థితి. చాలా కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. నేరస్తుల్లో అందుకే ధైర్యం పెరిగిపోతున్నది. బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి లక్షలాది మంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలం పాటు సంపాదించుకున్న డబ్బును పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలున్నాయి. ఇలా ఎన్నో జరుగుతు న్నాయి. కాల్‌మనీ ఉదంతాల్లో కొందరు రాజకీయ నాయకుల హస్తం ఉందనే ఆరోపణలు ఉన్నాయి. ఏదోరకంగా డబ్బు సంపాదించ గలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన రోజురోజుకు పెరిగిపోతున్నది. అందుకే ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసం చేసి కోటీశ్వరులు అయిపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఈ కాల్‌మనీ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఈ అప్పులు ఇవ్వడం ఇష్టానుసారంగా వడ్డీలు వసూలు చేయడం లాంటివి ఏదో రహస్యంగా జరగడం లేదు. బహిరంగంగానే జరుగుతున్నాయి. పోలీసులకు కూడా తెలియంది కాదు. ఇప్పటికైనా పాలకులు ఈ అరాచకాలను కూకటి వేళ్లతో పెకిలించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి.

జీవితంలో తృప్తి పడటం నేర్చుకున్న వ్యక్తి ఎన్నడూ విచారానికి గురికాడు. అది చేతకాని వ్యక్తి ఎప్పుడూ దుఃఖానికి గురవుతూనే ఉంటాడు.



ఐరియట్

పైపై ఆకారాలు చూసి మంచి చెడ్డలు నిర్ణయించకండి. అలా చేసేవారు కేవలం సంకుచిత స్వభావులు.



ఆస్కార్‌వైల్డ్

# ప్రజావాక్కు



### సాకారమైన శతాబ్దాల నిరీక్షణ

శ్రీరామ మందిరం లేని గ్రామం దేశంలో లేదంటే అతిశయోక్తికాదు.భారతదేశం ఆలయాలకు పుట్టినిల్లు. పుణ్యక్షేత్రాలకు దివ్యధామం. అటువంటి నేలపై నడయాడిన శ్రీరామచంద్రుని జన్మస్థలమైన అయోధ్యలో రామమందిరం నిర్మాణం జరిగి బాల రామునికి ప్రాణప్రతిష్ఠ జరిగింది. ఆ ప్రత్యక్ష క్షణాలను వీక్షించి దేశం పులకించిపోయింది. బాలరాముని రూపం చూడడానికి కళ్లు చాలడం లేదు. మందిరనిర్మాణంపై దశాబ్దాలుగా న్యాయస్థానాల్లో నలుగుతున్న వివాదాలను సుప్రీంకోర్టు పరిష్కరించింది. ప్రధాని నరేంద్రమోడీ ప్రాణప్రతిష్ఠ ప్రక్రియలో భక్తిశ్రద్ధలు, చిత్తశుద్ధి చూపడమే కాక ఆలయ నిర్మాణ జాప్యానికి రాముని క్షమించమనిప్రజల మనసుదోచుకున్నారు.మంచి రవాణా సౌకర్యంకలిగిన అయోధ్య భవిష్యత్తులో గొప్ప పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోంది అనడటంలో అతిశయోక్తికాదు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రాక్షసక్రీడ జూదం

జూదాన్ని వదిలించుకోకపోతే మనవాళి కోరి కోరి పతనావస్థను కొనితెచ్చుకున్నట్లే. ఒక విధంగా చెప్పాలంటే జూదం అనేది మన జీవితాలకు ఓ మరణదండన వంటిది. పొరపాటునజూదంఅనే ఉచ్చులోచిక్కుకున్నామంటే మన బతుకులు ఇక కుక్కలు చింపిన విస్తరే. అటు డబ్బు గుల్ల, ఇటు కీర్తి ప్రతిష్టలు మసకబారడం తథ్యం. జూదం మానవాళిపాలిట ఓ నరకరూపం. ఒక్కసారి జూదానికి బానిసలు అయ్యామో మన బతుకులు ఒక అరణ్యరోదనే. జూదం అనేది ఓ పైశాచిక వ్యసనం. జూదం మన కుటుంబాలలో నిప్పులు పోసే ఓ రాక్షస క్రీడ.జూదం అంటే కోడిపందాలు కావొచ్చు, క్రికెట్ బెట్టింగ్స్ కావొచ్చు.ఫ్లేయింగ్‌కార్డ్స్,రమ్మీ ఆడటం కావొచ్చు. జూదం జోలికి వెళ్లని వాడి జీవితం ధన్యం.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### గోనె సంచుల కుంభకోణం

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ పరిధిలో సివిల్ సప్లైశాఖ ఆధ్వర్యంలో ఉన్న ఒకప్రజాప్రతినిధి ఆధ్వర్యంలో గతంలో గోనెసంచుల అవినీతి జరిగింది. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగింది. అట్టి వారిపై ప్రభుత్వం సంబంధిత అధికారులు తగినచర్యలు తీసుకోవాలి. ప్రభుత్వానికి ప్రజలకు రైతులకు న్యాయం చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### రైతన్న దశ మారేదెప్పుడు

యావత్ దేశానికి పట్టెడు అన్నం పెట్టేవాడు రైతన్న. అయితే నిత్యం వ్యవసాయరంగంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటూ ఏటికిఎదురీతూనే ఉంటాడు. కర్షడి చావుకి సవాలక్ష కారణాలు ఉన్నట్లు దేశంలోని చిన్న,సన్నకారు రైతులు అంతగా రాణించలేకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. అందులోప్రధానమైనవి వ్యవసాయ కూలీల రోజు వేతనాలు రోజురోజుకు అంతకంతకు పెరిగిపోవడం, ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తాను పండించిన పంటకు గిట్టుబాటుధర లేకపోవడం, పేదరికం మూలాన తమపొలంపై పెట్టుబడులు పెట్టలేకపోవడం, తాము పంటలకు వేసే మందులు, తమపొలంలో విత్తనాలు విత్తే సమయంలో వాటి ధరలు విపరీతంగా ఉండటం, విత్తనాలు కొనడానికి పోతే కొరివి అమ్మడానికి పోతే అడవి. ఎన్నో కారణాలతో ముఖ్యంగా చిన్న,సన్నకారు రైతులు తమ వ్యవసాయ రంగంలో విజయవంతమైన వ్యక్తులుగా నిలువలేకపోతున్నారు.

-బి.మధుపాళి, బేతంచెర్ల

### చర్యలు చేపట్టాలి

భారతీయ రైల్వేలో ఇదివరకు మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు జరిగితే, మొన్నీమధ్య సిగ్నలింగ్ వ్యవస్థల వైఫల్యం కూడా తోడయి రైలు ప్రయాణం గాలిలో దీపంలా మారింది. రైల్వేలో ఇటీవల కాలంలో సిగ్నలింగ్ వ్యవస్థ అంతా ఆటోమేటిక్‌గా మారింది. గతంలో మాన్యువల్‌గా ఉన్నదానిని ఆటోమేటిక్‌గా మార్చి,సమయపాలనను పెంచటం బాగానే ఉన్నా, ఆటోమేటిక్‌గా మారిన సిగ్నలింగ్ వ్యవస్థను నిపుణులైన వారు నిత్యం పర్యవేక్షించాలి. రైల్వే ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్టు పద్ధతిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించుకుంటున్నారని, కాంట్రాక్టు ఉద్యోగులకు సరైన శిక్షణ ఉండటం లేదని అనేకులు అంటున్నారు. రైల్వేలో భద్రత డొల్లగా మార్చి, రైల్వేలో భద్రతని ప్రశ్నార్థకం చేయక, అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### ఆయుర్వేద ఆస్పత్రులు ఏర్పాటు చేయాలి

హోమియో,ఆయుర్వేద వైద్యం నిర్లక్ష్యానికి గురవుతోంది. చాలా మంది డబ్బులు లేక హోమియో, ఆయుర్వేద వైద్యంవైపు వెళ్లడంలేదు.విశాఖ కెజిహెచ్‌లో ఇవిఉన్నా నామమాత్రంగా ఆయుర్వేదం దగ్గరకు వెళ్లితే చూడడంలేదు. ప్రైవేట్ హోమియో, ఆయుర్వేద వైద్యం చాలా ఖరీదైనది. ప్రభుత్వం ప్రత్యేక ఆయుర్వేదం, హోమియో ఆస్పత్రులు ప్రారంభించాలి.

-వి.కనకమ్మ, విశాఖజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# చట్టాల్లోనే బాలికల రక్షణ!

***సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి. స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితోపాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాటపడతాయి అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచుకోవాలి.కౌమారదశలో ఆడపిల్లలు, యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతంచేయాలి. బాలికలు వారి చట్టపరమైన హక్కులు,జీవిత వాస్తవాలను గురించి తెలుసుకోవాలి. వారు మంచి విద్య, పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్‌యాక్ట్ 2006, వరకట్న నిషేధ చట్టం 2006 వంటి చట్టాల గురించి వారి సరైన హక్కులు పొందాలి. జీవితంలో అన్నిసవాళ్లను ఎదుర్కొని ముందుకు వెళ్లాలి.***



రామకిష్టయ్య సంగనభట్ల

జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24న నిర్వహించబడుతుంది. సమా జంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై ఈ బాలికా దినోత్సవం రోజున అవగాహన కల్పిస్తారు. బాలికలపట్ల వివక్ష, అసమానత, చిన్నచూపు, లైంగిక వేధింపులు, అత్యాచారాల నుండి రక్షించడానికి కుటుంబం, మిత్రులు, సమాజం సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు. వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్‌మెంట్ మిషన్' పేరుతో ఒక కార్యక్రమం రూపొందించింది. అందులో భాగంగా 2008లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రారంభించడం జరిగింది. సమాజంలో బాలికలు ఎదుర్కొన్న సమస్యల గురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి జరుపుకుంటారు. బాలిక శిశువు గురించి అసమానత్వం, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్యసంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. బాలికల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్‌మెంట్ మిషన్' పేరుతో ఓ కార్యక్రమం తెచ్చింది. బాలికల సంపూర్ణ ఎదుగుదల కోసం రకరకాల సదుపాయాలు కల్పిస్తోంది.వాటిలో భాగమే జాతీయ బాలికా దినోత్సవం. 2008నుంచి దీన్ని యేటా నిర్వహిస్తోంది. సమాజంలో బాలికల సంరక్షణ, వాళ్ల హక్కులు, ఆరోగ్యం,విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై ఈ రోజు అవగాహన కల్పిస్తోంది. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధాని అయ్యాక 'బేటీ బచావో బేటీ పఢావో' స్కీం తెచ్చారు. తద్వారా బాలికల చదువు, పెంపకంపై మరిన్ని జాగ్రత్తలు తీసుకునేలా చేస్తున్నారు. సమాజంలో మహిళల హోదాను ప్రోత్సహించడానికి జరుపుకుంటారు.బాలికలు సాధారణంగా వారి జీవితంలో ఎదుర్కొనే వివిధ రకాల సాంఘిక వివక్ష, లైంగిక దోపిడీని నివారించడం అత్యవసరం. సమాజంలో మహిళల ప్రాధాన్యత, భాగస్వామ్యం గురించి అవగాహన పెంచడానికి, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, వివిధ రాజకీయ, సామాజిక, స్వచ్ఛంద సంస్థలు, బాధ్యులు. సమాన విద్య, ప్రాథమిక స్వేచ్ఛ కోసం వివిధ కార్యక్రమాల ద్వారా వివరించడం జరుగుతుంది. బాలికల కంటే అబ్బాయిలకే ఎక్కువ ప్రాధాన్యత అధికంగా ఇవ్వడం సర్వత్రా వ్యక్తమవుతున్నది. ఇటీవలకాలంలో ఆడపిల్లగా పుట్టడం, పుట్టినా సురక్షితంగా మనుగడ సాగించడమే దుర్భరమైన దురవస్థ ఉంది. చైనా మొదలు అమెరికాతోసహా ఆధునికతవైపు అడుగులు వేస్తున్న భారత్‌లోనూ అమ్మాయిలపట్ల వివక్ష ఉంటుందని గ్లోబల్ ఎర్లీ అడల్సెంట్ స్టడీ పేరిట నిర్వహించిన ఒక అధ్యయనంలో భాగంగా అమ్మాయిలు పదహారేళ్ల వయసుకు చేరుకున్నప్పటికీ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, జాన్‌హాఫ్‌కిన్స్ బ్లూమ్‌బర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కిడ్స్ సంయుక్తంగా 15 దేశాల్లో నిర్వహించిన సర్వేలో అమ్మాయిలు శారీరకంగా బలహీనులనే విషయం. చిన్న వయసులోనే ముద్రపడేలా చేయడంలో తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు, టీచర్లు




నేడు జాతీయ బాలికా దినోత్సవం

కీలకపాత్ర పోషిస్తున్నట్లు తేలింది.నేడు మహిళా సంఘాలు, ప్రభుత్వ యంత్రాంగం నిత్యం ఎన్నో చర్యలు తీసుకుంటున్నా మైనర్లపై అత్యాచారాలు ఆగడం లేదు. సమాజంలో అమ్మాయిలు,మహిళలకు రక్షణ కరవవుతున్నది.ఎంతోమంది ఆడపిల్లలు ఈ లోకంలో అడుగుపెట్టక ముందే బలవంతపు మరణాలకు బలవుతున్నారు.ఆధునిక పరిజ్ఞానం ఎంత పెరిగినా మానవతా విలువలు మాత్రం పెరగడం లేదు. దానికి నిదర్శనం భ్రూణహత్యలు. గర్భస్త శిశువుల లింగ నిర్ధారణను నిషేధించి తద్వారా ఆడపిల్లల భ్రూణహత్యలు నివారణ కోసం 1994లోనే చట్టంతెచ్చినా అది ఏనాడూ పకడ్బందీగా అమలైన జాడలులేవు. దేశంలో నానాటికీ ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతూనే ఉంది. ఇది ఇలా కొనసాగితే చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందనేది కాదనలేని వాస్తవం. ఇదేకాక ప్రపంచంలో జరుగుతున్న బాల్యవివాహాల్లో 40 శాతంపైగా భారతదేశంలోనే జరుగుతున్నాయని ఇటీవలే యూనిసెఫ్ గణాంకాలను వెల్లడించింది. బాలికల ఉన్నత విద్య మరో సమస్యగా మారింది. ఇప్పటికీ అధిక రాష్ట్రాల్లో 40 శాతానికిపైగా పదోతరగతి కంటే ముందే బడి మానివేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని కార్యక్రమాలు చేసినా ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా, ఉన్నత విద్యలో డ్రాపౌట్స్ తగ్గడం లేదు. బాల్య వివాహం కారణంగా రాష్ట్రంలోని 28 శాతం మంది బాలికలకు పద్దెనిమిది సంవత్సరంలోపే వివాహాలు చేస్తున్నారు. యునెస్కో వెలువరించిన ప్రపంచ విద్య నివేదిక ప్రకారం భారతదేశంలో వయోజన నిరక్షరాస్యులలో మహిళలు 68 శాతం ఉన్నారు. పంతొమ్మిది ఏళ్లు నిండక ముందే దాంపత్య జీవితంలో అడుగుపెడుతున్నారు. బాలికల సంఖ్య 41శాతం అని జనగణనలో తేలింది. బాల్య వివాహాలు, పాఠశాలలు చేరువ,అందుబాటులో పూర్తిస్థాయిలో లేకపోవడం, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల కొరత, లైంగిక విచక్షణ వంటి సమస్యలు భారతావనిలో బాలిక విద్యకు శాపంగా పరిణమించింది.పోషకాహార లోపం కారణంగా రక్తహీనతతో బాధపడుతున్న బాలికలసంఖ్య దేశంలో దాదాపు డెబ్భైశాతం అన్న అంచనాలు తీవ్రంగా కలవరపరుస్తున్నాయి. మహిళా కార్మికశక్తి, వారి ఆదాయం, అక్షరాస్యతస్థాయి, జననాల విషయం,తదితర అంశాల్లో అధమ స్థాయిలో ఉన్న 20దేశాల్లో మనదేశం ఒకటి కావడం ఆందోళనకర అంశం. మహిళలు పురుషుల కన్నా ఎందులోనూ తక్కువ కాదు. ఆడపిల్లలు ప్రతి రంగంలో,చదువులో మొదలుకుని ఆటలదాకా రాణిస్తున్నారు.పురుషులతో పోటీ పడుతున్నారు. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియచేయడమే కాకుండా ఆ సమస్యలు పరిష్కరించబడినప్పుడు జరిగే పరిణామాల గురించి కూడా అవగాహన పెంచడానికి ఈ దినోత్సవం ఉపయోగపడుతున్నది. ఆడపిల్లలకి తప్పనిసరి అవసరమైన భద్రత, సాంకేతిక విజ్ఞానాన్ని సేవల్ని అందుబాటులోఉంచాలి. బాలికలను విద్యావంతులను చేసి, బాల్య వివాహాలు తగ్గించడంలో, విద్యను అభ్యసించిన బాలికలు అధిక వేతనాలతో ఉద్యోగాలు పొందడంలో మార్గదర్శకంగా నిలవడం ద్వారా మహిళల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా బాల్య వివాహాల్లో నలభైశాతానికిపైగా భారత్‌లోనే జరుగుతున్నాయన్న చేదు నిజాన్ని యునిసెఫ్ స్పష్టం చేసింది.సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి.స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితోపాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాటపడతాయి అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచుకోవాలి.కౌమారదశలో ఆడపిల్లలు, యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతం చేయాలి. బాలికలు వారి చట్టపరమైన హక్కులు, జీవిత వాస్తవాలను గురించి తెలుసుకోవాలి. వారు మంచి విద్య, పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్‌యాక్ట్ 2006, వరకట్న నిషేధ చట్టం 2006 వంటి చట్టాల గురించి వారి సరైన హక్కులు పొందాలి. జీవితంలో అన్నిసవాళ్లను ఎదుర్కొని ముందుకు వెళ్లాలి.

# గాజాలో మారణకాండ ఆగేదెలా?

డి.జె.మోహన్‌రావు

అన్ని యుద్ధాలలో ఎక్కువగా బాధపడేదిపిల్లలే. యుద్ధాలకు కూడా నియమాలు ఉంటాయి. అంతర్జాతీయ మానవతా చట్టం ప్రకారం ఏ పిల్లవాడు కూడా అవసరమైన సేవలకు మానవతా దృక్పథానికి దూరం కాకూడదు. సాయుధ పోరాటంలో ఏ పిల్లవాడిని బందీగా ఉంచకూడదు. ఏ విధంగానూ వారిని యుద్ధంలో భాగస్వామ్యం చేయకూడదు. వారిని సైనిక ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదు. ఆస్పత్రులు, పాఠశాల మీద బాంబుదాడులు చేపట్టకూడదు. వీటికి విరుద్ధంగా గాజాలో ఇజ్రాయిల్ ప్రవర్తిస్తుంది. ఇజ్రాయెల్‌లో హమాస్ నేతృత్వంలోని దాడులకు ప్రతిస్పందనగా గాజాపై దాడులు మొదలయ్యాయి. గాజా స్ట్రిప్‌లో పెరుగుతున్న శత్రుత్వాలు పిల్లలు, కుటుంబాలపై విపత్కర ప్రభావాన్ని చూపుతున్నాయి. పిల్లలు ప్రమాదకర స్థాయిలో చనిపోతున్నారు. వేలాది మంది మరణించారు. వేలాది మంది గాయపడ్డారు.గాజాస్ట్రిప్‌లో 19 లక్షలకుపైగా నప్రజలు అంతర్గతంగా స్థానభ్రంశం చెందారని అంచనా వేయబడింది. వారిలో సగంమంది పిల్లలే. వారికి తగినంత నీరు,ఆహారం, మందులు అందుబాటులోలేవు.వారి గృహాలు నాశనం చేయబడ్డాయి. వారి కుటుంబాలు చీలిపోయాయి. తల్లులు ప్రసవించే ముందు, ప్రసవ సమయంలో, తరువాత తగిన వైద్య సంరక్షణ, పోషకాహారం,రక్షణను పొందడంలో అనూహ్యమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. స్వచ్ఛమైన నీరు, శుభ్రమైన మరుగుదొడ్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచే అవకాశం లేకపోవడంతో గాజాలో హెపటైటిస్-ఎ అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా సమాచారం ప్రకారం సగటున 500 మంది ఒకే టాయిలెట్‌ను వాడుతున్నారు. రెండువేల మందికిపైగా ప్రజలు ఒకే షవర్‌ని ఉపయోగించుతున్నారు. ఇది వ్యాధివ్యాప్తి చెందే ప్రమాదాన్ని పెంచుతుంది. ఐదుసంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల్లో అతిసారం కేసులు 2023 చివరి మూడు నెలల్లో నమోదైన కేసుల సంఖ్య 2022లో అదే కాలంలో వచ్చిన కేసుల కంటే 26 రెట్లు ఎక్కువగా నమోదయ్యాయి. బలహీనంగా ఉన్న తల్లులు వారి నవజాత శిశువులకు పాలివ్వలేని పరిస్థితి గాజాలో ఉంది.యుద్ధం ప్రారంభమైన 105రోజుల నుండి ఆగకుండా బాంబుదాడులు, స్థానభ్రంశం నేరుగా నవజాత శిశువులపై ప్రభావం చూపుతుంది.ఫలితంగా పోషకాహారలోపం, ఇతర ఆరోగ్య సమస్యలు అధికం అవుతున్నాయి.రెండు సంవత్సరాల కంటే తక్కువ వయసుఉన్న సుమారు 1,35,000 మంది పిల్లలు ఈ రోజు తీవ్రమైన పోషకాహార లోపానికి గురయ్యే ప్రమాదంలో ఉన్నారు. తాత్కాలిక ఆశ్రయాలు, పేవలమైన పోషణ, అసురక్షిత నీరు వంటి అమానవీయ పరిస్థితులు కనబడుతున్నాయి.గాజాలో ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం దాదాపు 25వేల మంది మరణించినట్లు నివేదించబడిన నివేదికలపై యుయన్ మానవ హక్కుల కార్యాలయం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. ఇందులో 70 శాతం మంది మహిళలు, పిల్లలు ఉన్నారు.కనీసం మరో 61,500 మంది గాయపడ్డారు.ఇంకా అనేక వేలమంది శిథిలాల కింద ఉన్నారు. ఖాన్ యూనిస్‌లోని నాజర్ మెడికల్ కాంప్లెక్స్‌లో యుద్ధానికి ముందు ఉన్న వైద్యులు 24 మందితో పోలిస్తే ఇప్పుడు కేవలం ఇద్దరు మాత్రమే అందుబాటులో ఉన్నారు. ఇంటెన్సివ్ కేర్ పడకలు 45 నుండి 14కి తగ్గాయి. ప్రారంభంలో ఉన్న 20 మంది నర్సులలో నలుగురు మాత్రమే అందుబాటులో ఉన్నారు.ప్లాస్టిక్ సంచులతో తయారు చేయబడిన గుడారాలను ఉంచడానికి పురుషులు, పిల్లలు ఇటుకల కోసం తవ్వేస్థితి. భారీ మానవ హక్కులసంక్షోభం, పెద్ద మానవ నిర్మిత మానవతా విపత్తుగా మారింది. ఇది గాజాకు రక్షణ ప్రతిస్పందనతోసహా మానవతా సహాయాన్ని అత్యవసరంగా పెంచవలసిన అవసరాన్ని తెలియచేస్తుంది. గాజాలో అత్యంత దుర్బలమైన మహిళలు, పిల్లలకు సహాయం చేయడానికి యునిసెఫ్ పాల సప్లిమెంట్లను అందచేస్తూనేఉంది. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు హైఎనర్జీ బిస్కెట్లు, పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే స్త్రీలకు సూక్ష్మపోషక సప్లిమెంటేషన్‌తోటు ఇతర నిత్యావసరాలతోపాటు అవసరమైన పోషకాహారాన్ని అందిస్తుంది. ఆశ్రయాలకు నీటిట్రక్కింగ్,బాటిల్డ్ వాటర్ పంపిణీకి మద్దతిస్తుంది. నీటి కంటైనర్లు, నీటి శుద్ధీకరణ కోసం క్లోరిన్ మాత్రలు, నీటి బావులు, డీశాలినేషన్ ప్లాంట్లు, ట్రక్కింగ్ కోసం ఇంధనాన్ని అందించడం,కుటుంబ పరిశుభ్రత కిట్‌లు, వందల వేల సబ్బుబార్‌లను పంపిణీ చేయడం చేస్తుంది. ఆస్పత్రులు,ఆరోగ్య సదుపాయాలకు అత్యవసరవైద్య సామాగ్రిని అందచేయడం,నవజాత శిశువులకు సామాగ్రి, నర్సుల కోసం వైద్యకిట్‌లు, మందులను అందచేస్తుంది. శీతాకాలం గాజా స్ట్రిప్‌పై ప్రభావం చూపుతుంది. కాబట్టి దుప్పట్లు, గుడారాలు, వెచ్చని దుస్తులను అందించడంపై దృష్టి సారించింది. ప్రాథమిక అవసరాలను తీర్చడానికి అత్యంత హాని కలిగి ఉండే కుటుంబాలకు నగదును అందిస్తుంది.

# తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలలైనా కాకముందే దావోస్‌లో జరిగిన 54వ వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యుఇఎఫ్) నిర్వహించిన సదస్సులో పాల్గొని వివిధ వ్యాపార సంస్థలతో దరిదాపు 40వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు చేసుకోవడం చూస్తుంటే తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికివచ్చే ఏ అవకాశాన్ని వదులుకోకుండా ఒడిసి పట్టుకోవాలనేఆకాంక్ష కొత్త ప్రభుత్వానికి ఉన్నట్లుగా కనిపిస్తుంది.ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ప్రభుత్వ పెట్టుబడిదారులతో ప్రతి సంవత్సరం జనవరిలో దావోస్ కేంద్రంగా నిర్వహించే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుని తమ రాష్ట్రంలోకి దేశంలోకి పెట్టుబడులను ఆకర్షించడానికి ఒక అవకాశంగా ప్రభుత్వాలు ఉపయోగించుకుంటాయి. తెలంగాణ లాంటి కొత్తగా ఏర్పడిన రాష్ట్రాలు శీఘ్ర అభివృద్ధి కోసం పెట్టుబడుల ఆకర్షణ కోసం ప్రారంభం నుండి వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులను ఉపయోగించుకుంటున్నాయి. భారతదేశంలో సరళీకరణ, ఆర్థిక విధానాలు ప్రారంభమైన తర్వాత బెంగళూరు, ఢిల్లీ, ముంబయి, పూణె, కోల్‌కతాలతోపాటు హైదరాబాద్ కూడా పెట్టుబడులకి బహుళజాతి సంస్థల పెట్టుబడులకు గమ్యస్థానంగా నిలబడింది. కాబట్టే అమెజాన్ లాంటి అంతర్జాతీయ సంస్థల కార్యాలయాలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారనే విషయాన్ని గమనించాలి. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దావోస్ సదస్సుని ఒక అవకాశంగా ఉపయోగించుకోవాలని భావించి ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ పేరుతో తెలంగాణ పెవిలియన్‌నీ ఏర్పాటు చేసింది. దావోస్ సదస్సులో తెలంగాణ ముఖ్యమంత్రి పరిశ్రమల శాఖమంత్రి ప్రభుత్వ ప్రతినిధులు మొదటి రోజే వరల్డ్ ఎకనామిక్ ఫోరంఅధ్యక్షుడు బ్రెండ్‌బోర్గేతో నిర్వహించిన సమావేశం సత్ఫలితాలను ఇవ్వటం వలన 2023లో దావోస్‌లో నిర్వహించిన 53వ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో 21వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు చేసుకోగలిగితే ఈ సదస్సులో మాత్రం గతంలో కంటే రెట్టింపుగా 40,252 కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు తెలంగాణ ప్రభుత్వం



చేసుకోగలిగింది. అదాని జిందాల్, గోద్రేజ్ టాటా, గోడి ఇండియా వెబ్‌వర్క్స్ ఉబర్ క్యూ సెంట్రియా ఆరాజన్ లైఫ్ సైన్సెస్ అంబుజా లాంటి సంస్థలు తెలంగాణ రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టడానికి ఒప్పందాలు చేసుకున్నాయి.అదాని గ్రీన్ ఎనర్జీ సమీకృత నైపుణ్య శిక్షణ కేంద్రాలు స్కిల్ వర్సిటీకి 12,400 కోట్ల రూపాయలు జిందాల్ పంపుడ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు 9,000 కోట్ల రూపాయలు, గోడి ఇండియా బ్యాటరీ సెల్ తయారీ పరిశ్రమలకి 8000 కోట్ల రూపాయలు, వెబ్‌వర్క్స్ డేటా సెంటర్‌కి 5,200 కోట్ల రూపాయలు ఆరాజైన్ లైఫ్ సైన్సెస్‌కి రెండువేల కోట్ల రూపాయలు,టాటా సంస్థ ఐటిఐలలో సాంకేతిక నైపుణ్య శిక్షణకి 1500 కోట్ల రూపాయలు, అంబుజా సిమెంట్స్ 1400కోట్ల రూపాయలు,గోద్రేజ్ 1000 కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ సంస్థలు తెలంగాణ రాష్ట్రంలో పెట్టే పెట్టుబడులతో దరిదాపు 30 నుండి 35వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మొత్తం ఒప్పందాలలో తెలంగాణ రాష్ట్రంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యంలోని సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ (సి4ఐఆర్)ని ఫిబ్రవరి 28లో జరిగే బయో ఏషియా సదస్సులో భాగంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించడం తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను పెంచే ఒప్పందంగానే చెప్పాలి. ఇప్పటికే ఫార్మా రంగంలో అగ్రగామిగా ఉన్న తెలంగాణ రాష్ట్రం ఈ సెంటర్ ఏర్పాటుతో తెలంగాణ ఆసియాలోనే జీవవైద్య శాస్త్ర కేంద్రంగా మారబోతుంది. ప్రపంచంలో 19వ సెంటర్‌గా హైదరాబాద్‌లో ఏర్పాటు కాబోతున్న ఈ సెంటర్ హెల్త్‌కేర్ లైఫ్ సైన్సెస్ రంగంలో లాభాపేక్ష లేకుండా స్వయం ప్రతిపత్తితో నడిచే మొదటి సెంటర్‌గా నిలవబోతుంది. సాంకేతిక ఆధారిత ఆరోగ్య సంరక్షణ జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ప్రతిష్టాత్మక సంస్థ తెలంగాణకి ఆరోగ్య రంగంలో ఒక మణిహారంగా నిలవబోతుంది. సదస్సులో జరిగిన ఒప్పందాలపై వస్తున్న రాజకీయ విమర్శలు ఆక్షేపణీయం. ప్రపంచ కుబేరులలో 12వస్థానంలో దేశంలో మొదటిస్థానంలో ఉన్న అదాని లాంటి వ్యాపారవేత్త పెట్టుబడులు తెలంగాణ రాష్ట్రానికి అవసరమే. పార్టీలు రాజకీయపరమైన విమర్శలు చేస్తాయి. కానీ పెట్టుబడులు రాష్ట్రవిశాల ప్రయోజనాల దృష్ట్యానే చూడాలి. పెట్టుబడులకు సంబంధించిన విషయాలను రాజకీయాలకు అతీతంగా చూడాలే కానీ ఫ్రెండ్లీ విధానాన్ని దెబ్బతీసే విధంగా రాజకీయ విమర్శలు ఉండడం రాష్ట్రానికి ప్రజలకు మంచిదికాదు. భవిష్యత్తులో పెట్టుబడుల ఆకర్షణలో గుజరాత్ మహారాష్ట్ర కర్ణాటకను అధిగమించాలని ప్రభుత్వం ఆ విధమైన పెట్టుబడుల ఆకర్షణీయ విధానాలను రూపొందించుకోవాలని ఆశిద్దాం.

# భక్తజన సందోహంగా అయోధ్యాపురి

## బాలరాముడిని దర్శించుకున్న 5 లక్షల మంది భక్తులు



**అయోధ్య, జనవరి23:** శ్రీరామ జన్మభూమి అయోధ్యాపురి భక్తజనసందోహంగా మారింది. వంద యేళ్లుగా ఎదురు చూస్తున్న కోట్లాది మంది భారతీయుల కల సాకారమవుతూ అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో బాల రాముడి రూపంలో శ్రీరాముడు కొలువుదీరిన విషయం తెలిసిందే. దీంతో నేటినుంచి శ్రీరాముడి దర్శనానికి సాధారణ భక్తులకు అనుమతిస్తున్నారు. ఈ నేపథ్యంలో భవ్యమైన రామ మందిరంలో దివ్యమైన అవతారంలో కొలువుదీరిన విషయం తెలిసిందే. దీంతో నేటినుంచి శ్రీరాముడి దర్శనానికి సాధారణ భక్తులకు అనుమతిస్తున్నారు. ఈ నేపథ్యంలో భవ్యమైన రామ మందిరంలో దివ్యమైన అవతారంలో కొలువుదీరిన శ్రీరాముడిని చూసేందుకు భక్తులు రామాలయానికి పోటెత్తారు. భక్తులు తెల్లవారు జామున 3 గంటలకే మందిరం వద్దకు చేరుకోగా ఉదయం 7 గంటల నుంచి ఆలయంలోకి అనుమతిస్తున్నారు. ఇక మొదటిరోజు కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచి ఇప్పటి వరకు 2.5లక్షల నుంచి 5 లక్షల మంది భక్తులు రామ్ లల్లాను దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. మరో 3 లక్షల మంది దర్శనం కోసం వేచి ఉన్నట్లు చెప్పారు. భక్తులకు నిరంతరం రాములోరి దర్శనభాగ్యం కల్పించేందుకు స్థానిక యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోందని పేర్కొన్నారు. మరోవైపు బాలరాముడి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. ఈక్రమంలో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. రద్దీని అదుపుచేసేందుకు అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. రద్దీ నేపథ్యంలో రాములోరి దర్శనానికి సమయం పడుతుండటంతో భక్తులు సహనం కోల్పోతున్నారు. ఈ క్రమంలో అక్కడ విధుల్లో ఉన్న సెక్యూరిటీ సిబ్బందిని తోసుకుంటూ ఆలయంలోకి దూసుకెళుతున్న దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. అయితే ప్రస్తుతం అక్కడ పరిస్థితి అదుపులోనే ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. సామాన్యులను స్వామివారి దర్శనానికి మంగళవారం నుంచి అనుమతిస్తామని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ముందే ప్రకటించింది. దీంతో భక్తులు సోమవారం అర్ధరాత్రి నుంచి మందిరం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ప్రభుత్వం ముందు జాగ్రత్తగా భారీ ఎత్తున బలగాలను మోహరించింది. దర్శనం, హారతి వేళల వివరాలను ట్రస్ట్ తమ వెబ్‌సైట్‌లో వెల్లడించింది. రాముడి దర్శనం చేసుకోవాలనుకునే భక్తులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు లాంటి ఏదో ఒక గుర్తింపు పత్రం తీసుకెళ్లాలి. హారతి కార్యక్రమానికి ఉచితంగానే పాస్ ఇస్తారు కానీ అవి పరిమితంగా ఉంటాయి. ఆన్‌లైన్‌లో కానీ, ప్రత్యక్షంగా ఆలయం వద్ద కానీ పాస్ తీసుకున్న వాళ్లకే ఆ సమయంలో అనుమతిస్తారు. పదేళ్లలోపు పిల్లలకు మాత్రమే మినహాయింపు ఉంది. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అధికారిక వెబ్‌సైట్‌కు వెళ్లాలి. మొబైల్ నెంబరుతో సైన్ ఇన్ అయి ఓటిపి ఎంటర్ చేస్తే రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. ఒకసారి లాగిన్ అయిన తర్వాత మై ప్రొఫైల్ సెక్షన్‌లోకి వెళ్లి గుర్తింపు వివరాలు, చిరునామా వంటివి నమోదు చేయాలి. ఆతర్వాత హారతి, దర్శనం టైమ్ స్లాట్లను ఎంచుకుని, పాస్ కోసం బుక్ చేసుకోవాలి. ఆలయ ప్రాంగణంలోకి వెళ్లిన తర్వాత కౌంటర్‌లో పాస్ తీసుకుని దర్శనానికి వెళ్లవచ్చు.

# గువాహాతిలోకి రాకుండా రాహుల్ యాత్ర నిలిపివేత

## బారికేడ్లు ధ్వంసంచేయడంతో లాఠీఛార్జి: యాత్రకు భయపడి సిఎం ఆదేశాలిస్తున్నారని రాహుల్ ఆరోపణ



**గువాహాతి, జనవరి 23:** ఈశాన్యరాష్ట్రాలనుంచి ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ ప్రారంభించిన భారత్ జోడో న్యాయ్‌యాత్రను అస్సాంలోని గువాహాతి నగరంలోకి ప్రవేశించకుండా నిలిపివేసారు. దీనితో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. అడ్డంగా ఏర్పాటు చేసిన బారికేడ్లను ధ్వంసంచేసి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వశర్మకు వ్యతిరేకంగా నినాదాలుచేసారు. దీనితో పోలీసులు లాఠీఛార్జి చేసి కాంగ్రెస్ కార్యకర్తలను చెదరగొట్టారు. ఈ సంఘటనలో అసోం కాంగ్రెస్ అధనయక్షుడు భూపేన్‌బోరాతో సహా మరికొందరికి గాయాలయ్యాయి. అస్సాం ముఖ్యమంత్రి చేస్తున్న నిర్వాకానికి కాంగ్రెస్ నిర్వహిస్తున్న యాత్రకే మేలు చేస్తుందని అన్నారు. మరోసారి తాను ఇప్పటికీ చెపుతున్నానని, అసోం ముఖ్యమంత్రి అంత అవినీతిపరుడు మరొకరులేరని పేర్కొన్నారు. యాత్రకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే గువాహాతిలో ముఖ్యమంత్రి కావాలనే శాంతిభద్రతల సాకుతో నిలిపివేసేందుకు లాఠీఛార్జిచేయించారని ఆరోపించారు. అలాగే ప్రజలను రెచ్చగొడుతున్నారని రాహుల్‌గాంధీపై కేసునమోదు చేయాలని ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ పోలీసులను ఆదేశించారు. అస్సోం సంస్కృతిలో ఇలాంటివి లేనేలేవని, ఎంతో శాంతియుత రాష్ట్రంలో రాహుల్ చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి నక్సలైట్ జిమ్మికులు ఇక్కడ పనిచేయవని ఇప్పటికే రాష్ట్ర డిజిపికి కేసులు నమోదుచేయాలని ఆదేశాలు జారీ చేసామని, ఇందుకు సంబంధించి యాత్రలో ఉన్న ఫుటేజిని కీలకంగా వినియోగించాలని అన్నారు. అంతకుముందు ఐదువేలమందికిపైగా కాంగ్రెస్ కార్యకర్తలు గువాహాతిలోకి ప్రవేశించారు. భారత్ జోడో న్యాయ్‌యాత్రను మంగళవారంనుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. దీనితో పార్టీ వర్కర్లు పోలీసులు అధికారులతో ఘర్షణకు దిగారు. బారికేడ్లను ధ్వంసం చేయడంతో పోలీసులు లాఠీఛార్జికి దిగారు. బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా కూడా ఇదే రూటును ఎంచుకున్నారని, ఇపుడు మమ్మల్ని ఆ రూటులో వెళ్లనీయడంలేదన్నారు. మేం బలహీనులమని అనుకోవద్దని, అడ్డంకులను విరగ్గొడతామని అన్నారు. మా కార్యకర్తలు సింహాల్లా గర్జిస్తారని అన్నారు. యూనివర్సిటీలో నా కార్యనరకమాన్ని రద్దుచేసారని, కానీ విద్యార్థులు నా ప్రసంగం వినేందుకు వచ్చారని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎవ్వరికీ భయపడరని అన్నారు. పోలీసులు సైతం తన ప్రసంగానికి చప్పట్లు చరిచారని గుర్తు చేసారు. అస్సాం ఎఐసిసి ఇన్‌ఛార్జి జితేంద్రసింగ్ మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు సృష్టించినా మేమే గెలిచామన్నారు. ఆ తర్వాత రాహుల్ యాత్ర రింగ్‌రోడ్డు వైపునకు దారి తీసింది. ట్రాఫిక్ జామ్‌లను నివారించేందుకు యాత్రను గువాహతి నగరంలోకి అనుమతించవద్దని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేసారు. కాంగ్రెస్ నేతలు మాత్రం కావాలనే యాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. హోం మంత్రి అమిత్‌షా, సీఎం హిమంత బిశ్వశర్మల ఆదేశాలతోనే తన యూనివర్సిటీ కార్యక్రమం రద్దు చేసారని రాహుల్ సైతం ఆరోపించారు. మేఘాలయ అస్సాం సరిహద్దుల్లో ఉన్న క్వీన్స్ హోటల్‌లో ఎన్ఐసిసి సమావేశంలో రాహుల్ పాల్గొన్నారు. అస్సాంలోని బిష్ణుపూర్ చేరికతో యాత్ర పదిరోజులు పూర్తి చేసినట్లవుతుంది.



# మహువా మిత్రునికి కూడా సిబిఐ నోటీసులు!

**న్యూఢిల్లీ,జనవరి 23:** లోక్‌సభలో ప్రశ్నలు అడిగినందుకు డబ్బులు తీసుకున్నారంటూ టీంఎసీనేత మహువా మెయిత్రాపై ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా ఆమె మాజీ మిత్రుడు జై అనంత్ దెహ్రాడ్రాయ్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ సమన్లు ఇచ్చింది. జనవరి 25 ప్రశ్నించనుంది. లోక్‌సభలో ప్రశ్నలు అడిగినందుకు పారిశ్రామిక వేత్త హీరానందాని నుంచి మెయిత్రా డబ్బులు, ఖరీదైన కానుకలు తీసుకున్నారని, ఆమె పార్లమెంట్ లాగిన్ వివరాలను దుబాయ్ నుంచి యాక్సెస్ చేశారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు చేపట్టిన ఎథిక్స్ కమిటీ.. మహువా మెయిత్రాతోపాటు ఆమెపై ఫిర్యాదులు చేసిన బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే, న్యావాది దెహద్రాయ్‌ను కమిటీ విచారించింది. నిబంధనలకు విరుద్ధంగా తన పార్లమెంట్ నిషికాంత్ దుబే, న్యాయవాది దెహద్రాయ్‌ను కమిటీ విచారించింది. నిబంధనలకు విరుద్ధంగా తన పార్లమెంట్ లాగిన్ వివరాలు బయటి వ్యక్తులకు ఇచ్చినట్లు కమిటీ నిర్ధారించింది. ఈ క్రమంలోనే ఆమెను లోక్‌సభ నుంచి బహిష్కరిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. పశ్చిమ బెంగాల్‌కు చెందిన కొందరు పోలీసు అధికారులతో ఉన్న పరిచయాలతో మహువా తనపై అక్రమంగా నిఘా ఉంచారని డిసెంబర్‌లో దెహద్రాయ్ సీబీఐకి లేఖ రాశారు. తన ఫోన్ నెంబర్‌తో, తాను ఎక్కడున్నాననే విషయాన్ని ట్రాక్ చేసే అవకాశం ఉందని ఆ లేఖలో ఆరోపించారు.

# 184 మంది మయన్మార్ సైనికులను వెనక్కి పంపిన భారత్



**న్యూఢిల్లీ, జనవరి 23:** అంతర్యుద్ధం కారణంగా అట్టుడుకుతున్న మయన్మార్ నుంచి భారీగా సైనికులు భారత్‌లోకి చొరబడుతున్నారు. కొన్నాళ్ల క్రితం మిజోరంలోకి ప్రవేశించిన 184 మంది సైనికులను భారత్ వెనక్కి పంపింది. ఈ విషయాన్ని అస్సోం రైఫిల్స్ వెల్లడించింది. గత వారం అరాకన్ ఆర్మీ సాయుధులు మయన్మార్ సైనిక క్యాంప్‌పై దాడి చేశారు. దీంతో మొత్తం 276 మంది అక్కడి సైనికులు భారత్‌లో చొరబడ్డారు. ఇందుకోసం వారు భారత్- మయన్మార్-బంగ్లాదేశ్ కూడలిలోని బందూక్‌బంగా గ్రామాన్ని వాడుకున్నారు. ఇది దక్షిణ మిజోరంలో ఉంది. వీరి వద్ద ఆయుధాలు, మందు గుండు సామగ్రి కూడా ఉన్నాయి. వీరు నేరుగా పర్వాలోని అస్సోం క్యాంప్‌లో లొంగిపోయారు. నాటి నుంచి అస్సోం రైఫిల్స్ వారి బాగోగులు చూసుకుంటోంది. వీరిని శనివారం ఆయిజోల్‌కు తరలించారు. అక్కడి లెంగ్‌పుయ్ ఎయిర్ పోర్టు నుంచి మయన్మార్‌కు పంపించారు. ఈ గ్రూపులో కర్నల్, 36 మంది ఆఫీసర్లు, 240 మంది జవాన్లు ఉన్నారు. 2021 నుంచి మయన్మార్‌లో కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. ఇక్కడ ప్రజా ప్రభుత్వాన్ని సైన్యం కూలదోయడంతో అంతర్యుద్ధానికి బీజం పడింది. 'త్రీబ్రదర్‌హుడ్ అలయన్స్' భారీ ఎత్తున సైన్యంపై దాడులు మొదలుపెట్టింది. ఇందులో మయన్మార్ జాతీయ ప్రజాస్వామ్య కూటమి సైన్యం, టాంగ్ జాతీయ విమోచన సైన్యం, అరాకన్ ఆర్మీ భాగస్వామ్యపక్షాలుగా ఉన్నాయి. దేశంలో అత్యంత శక్తిమంతమైన సాయుధతిరుగుబాటు సంస్థలుగా వీటికి పేరుంది. ఇవి కీలక పట్టణాలను స్వాధీనం చేసుకొని సమాంతరప్రభుత్వాన్ని నిర్వహిస్తున్నాయి. వీరి దాడులు తట్టుకోలేక వందల మంది సైనికులు భారత్‌లోకి చొరబడుతున్నారు.

# జయలలిత నగలను తమిళనాడుకు అప్పగించండి

### కేసు ఖర్చుల కింద రూ.5 కోట్లు చెల్లించాలి

### తమిళనాడు ప్రభుత్వానికి కర్ణాటక కోర్టు ఆదేశం

**బెంగళూరు, జనవరి 23:** తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి ధరించిన విలువైన ఆభరణాలను తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించాలని బెంగళూరులోని ఒక ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీచేసింది. ఈ బంగారం వజ్రాభరణాలను భద్రపరచాలా వద్దా అన్న విషయమై తమిళనాడుప్రభుత్వం సత్వరనిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఆదాయానికి మించిన ఆస్తులకేసులో ఈ ఆభరణాలను కూడా ఒక కీలక ఆధారంగా కోర్టు విశ్వసించి వాటిని డిపాజిట్‌చేయాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు కర్ణాటకలో ఈ కేసు విచారణ జరిగింది. దీనితో ఇందుకు సంబంధించిన మొత్త సాక్ష్యం, విలువైన ఆభరణాలు అన్నింటినీ కర్ణాటక ట్రెజరీలోభద్రపరిచారు. ట్రెజరీలో ఉన్నా కోర్టు కస్టడీలో ఉన్నట్లు పరిగణించింది. సిటీ సివిల్ సెషన్స్‌కోర్టు న్యాయమూర్తి హెచ్ఎ మోహన్ కేసు పూర్వాపరాలను విచారించి ఈ ఆభరణాల న్నింటినీ తమిళనాడుప్రభుత్వానికి అప్పగించాలని ఆదేశించారు. అంతకుముందు జయలలిత సంతానం అని చెప్పుకుంటున్నవారికి ఈ ఆభరణాలు పొందే హక్కులు లేవని, వీటిని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం జప్తుచేసిందని అందువల్ల వారికి హక్కులులేవన్నారు. ఆనాడు తామే జయలలితకు నిజమైన వారసులమని జెదీప, జెదీపక్‌లు దాఖలుచేసిన పిటిషన్లను సిబిఐ కోర్టు తిరస్కరించింది. ఈ ఆభరణాలను వేలంవేయడం కంటే వాటిని తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించడమే మేలని భావించి న్యాయమూర్తి తన ఆదేశాల్లో హోంశాఖ ఇందుకు అధీకృత ప్రతినిధి అని తేల్చి చెప్పారు. హోంశాఖ సెక్రటరీ పోలీస్ బృందంతో కలిసి వచ్చి ఈ ఆభరణాలను తీసుకోవచ్చని న్యాయమూర్తి పేర్కొన్నారు. అదేసమయంలో కేసును కర్ణాటకలో విచారణ చేసినందుకుగాను తగిన ఖర్చులకింద రూ.5 కోట్లు చెల్లించాలని కూడా తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మొత్తం ఒక ఫిక్సెడ్ డిపాజిట్‌లో భారతీయ స్టేట్‌బ్యాంకు చెన్నై శాఖలో ఉంచాలని సూచించారు. దివంగత ముఖ్యమంత్రి జయలలిత, ఆమె నెచ్చెలి వి శశికళ, విఎన్‌సుధాకరన్, శశికళ మరదలు ఇలవరసిలపై స్పెషల్‌కోర్టు విచారణచేసిన సంగతి తెలిసిందే.

# చైనా జింజియాంగ్‌ప్రాంతంలో భూకంపం: ఆరుగురికి తీవ్ర గాయాలు,120 ఇళ్లు ధ్వంసం

**బీజింగ్, జనవరి 23:** చైనా పశ్చిమప్రాంతంలోని జింజియాంగ్‌ప్రాంతంలో మంగళవారం తెల్లవారు ఝామున సంభవించిన భూకంపంలో ఆరుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. సుమారుగా 120 ఇళ్లు ధ్వంసం అయ్యాయని. ఎముకలు కొరికే చలి వాతావరణంలో ఈభూకంపం సంభవించి మరింత నష్టం కలుగచేసిందని అధికారులు చెపుతున్నారు. రిక్టర్‌స్కేలుపై ఈ భూకంప ప్రభావం 7.1గా నమోదయింది. దేశంలోని పశ్చిమప్రాంతాల్లోనే ఇటీవలి కాలంలో తరచూ భూకంపాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయి. తాజాగా వచ్చిన భూప్రకంపనలు కూడా ఈ కోవకు చెందినవే. రాత్రి రెండు గంటలప్రాంతంలో అక్సు ప్రాంతంలోని ఉచ్తుర్‌పన్ కౌంటీలో ఈ భూకంపం సంభవించినట్లు చైనా భూకంప నెట్‌వర్క్ కేంద్రం తెలిపింది. సుమారు 200 మంది సహాయక సిబ్బందిని ఈప్రాంతానికి పంపించినట్లు అధికారులు తెలిపారు. చైనా మాండలికంలో ఈ ప్రాంతాన్ని వుషి అని పిలుస్తుంటారు. మొత్తం 47 ఇళ్లు ధ్వంసం కాగా 78 ఇళ్లు పాక్షికంగాను, కొన్ని వ్యవసా యక్షేత్రాలకు కూడా నష్టం వాటిల్లినట్లు తేలింది. ఈ భూకంపం వల్ల విద్యుత్ తీగలు తెగిపో యాయి. ఉచ్తుర్‌పన్‌కౌంటీప్రాంతంలో సుమారు 2.33 లక్షలమంది జీవిస్తున్నారని జింజియాంగ్ అధికారులు తెలిపారు. రైలు రోడ్డు రాకపోకలు ఉదయం ఏడు గంటలనుంచే పునరుద్ధరించారు. రైలు మార్గంలో ఎలాంటి నష్టం లేదని ధృవీకరణ కావడంతో వాటిని పునరుద్ధరించారు. అయితే భూకంపం వచ్చినవెంటనే 23 రైళ్లు రద్దుచేసారు.



ఈప్రాంతంలో ఎక్కువగా ఉయ్‌ఘర్ ముస్లింలు ఉంటారు. టర్కీ తెగకు చెందిన ముస్లింలు ఇక్కడ ఎకునకవ జీవిస్తున్నారు. వీరందరిని కూడా చైనా ప్రభుత్వం సామూహిక నిర్బంధంలో ఉంచింది. ఈ ప్రాంతం మొత్తం భారీ ఎత్తున మిలిటరీ స్థావరాలతో ఉంటుంది. పారామిలిటరీ దళాలు ఈ భూకంపన శకలాలను తొలగించేందుకు రంగంలోకి వచ్చారు. గన్సున, క్వింగాయ్, సిచువాన్, యున్నన్‌ప్రాదేశిక ప్రాంతాల్లో ఎక్కువగా భూకంపాలు సంభవిస్తున్నాయి. టిబెట్ సరిహద్దుల్లోను, జింజియాంగ్ ప్రాంతంలోనే ఈ భూకంపాలు ఎక్కువ సంభవిస్తుంటాయి. గత ఏడాది డిసెంబరులో గన్సులో సంభవించిన భూకంపంలో 51 మంది చనిపోయారు. 2008లో సిచువాన్‌ప్రాంతంలో వచ్చిన భూకంపంలో 90వేలమందికిపైగా చనిపోయారు. స్కూళ్లు, ఇతర భవనాలు కూడా మొత్తం ధ్వంసం కావడంతో పునరుద్ధరణకు చాలా కాలం పట్టింది. అప్పటినుంచి కూడా చైనా పాలకులు భూకంపాలను సైతం తట్టుకునే విధంగా నిర్మాణాలు చేస్తున్నారు.



అయోధ్యలో భక్తుల రద్దీని ఏరియల్ సర్వే చేస్తున్న యుపి సిఎం ఆదిత్యనాథ్

# అయోధ్య రామయ్య.. ఇక 'బాలక్ రామ్'గా దర్శనం



**అయోధ్య, జనవరి 23:** శతాబ్దాల స్వప్నం సాకారమై అయోధ్యలోని నవ నిర్మిత భవ్య మందిరంలో రామయ్య కొలువుదీరాడు. ప్రధాని చేతులమీదుగా గర్భగుడిలో శాస్త్రోక్తంగా జరిగిన ప్రాణ ప్రతిష్ఠ వేడుక చూసి భక్తజనం పులకించిపోయింది. అయితే ఈ ఆలయంలో నూతనంగా ప్రతిష్టించిన రామ్‌లల్లాను ఇకపై 'బాలక్ రామ్'గా పిలవనున్నారు. ఈ మేరకు ట్రస్ట్ పూజారి అరుణ్ దీక్షిత వెల్లడించారు. జనవరి 22న ప్రతిష్టించిన శ్రీరాముడి విగ్రహానికి బాలక్‌రామ్‌గా పేరు పెట్టాం. అయోధ్యలో కొలువుదీరిన రామచంద్రమూర్తి ఐదేళ్ల పసిబాలుడిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. అందుకే ఈ పేరును నిర్ణయించాం. ఇకపై ఈ ఆలయాన్ని బాలక్ రామ్ మందిరంగా పిలుస్తాం అని ఆయన పేర్కొన్నారు. మంగళవారం నుండి బాలరాముడి దర్శనానికి సామాన్య భక్తులను అనుమతించారు. ఇక, ప్రాణప్రతిష్ఠ పూర్తవడంతో హారతి వేళలు, పూజా కార్యక్రమాల్లో కొన్ని మార్పులు చేసినట్లు తెలిసింది. రోజుకు ఆరుసార్లు హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ట్రస్ట్‌కు చెందిన ఆచార్య మిథిలేశ్‌నందిని శరణ్ తెలిపారు. ప్రతిరోజు మంగళ,శ్రింగార, భోగ, ఉతపన్, సంధ్యా, శయన హారతి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పూరి, కూరతో పాటు రబ్‌డీ, ఖీర్, పాలు, పండ్లు, పాలతో చేసిన స్వీట్లను నైవేద్యంగా సమర్పించనున్నారు. సోమవారం తెలుపు, మంగళవారం ఎరుపు, బుధవారం ఆకుపచ్చ, గురువారం పసుపు, శుక్రవారం గోధుమ, శనివారం నీలం, ఆదివారం గులాబీ రంగు వస్త్రాల్లో బాలక్‌రామ్ దర్శనం ఇవ్వనున్నారు.

# బాలరాముడి విగ్రహానికి ఉపయోగించిన కృష్ణశిల వయసెంత?

**న్యూఢిల్లీ, జనవరి 23:** అయోధ్యలో ప్రతిష్ఠించిన బాలరాముడి విగ్రహాన్ని కృష్ణశిలతో చెక్కిన విషయం తెలిసిందే. ఆ శిల వయసు ఎంతో తెలుసా? ఆ బ్లాక్ గ్రానైట్ సుమారు 250 కోట్ల సంవత్సరాల క్రితం ఏర్పడింది. బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ డైరెక్టర్ హెచ్‌ఎస్ వెంకటేశ్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఆ కృష్ణశిలపై 51 ఇంచుల ఎత్తయిన బాలరాముడిని శిల్పి యోగిరాజ్ అద్భుతంగా చెక్కాడు. ఫిజియో మెకానికల్ పద్ధతి ఆధారంగా కృష్ణశిలపై పరీక్ష నిర్వహించినట్లు వెంకటేశ్ చెప్పారు. భారత్‌లో నిర్మించే డ్యామ్‌లు, న్యూక్లియర్ ప్లాంట్లకు కావాల్సిన రాళ్లను ఎన్ఐఆర్ఎం సంస్థ టెస్టింగ్ చేసింది. ఆ నల్లటి గ్రానైట్ చాలా కాలం మన్నికగా ఉంటుందన్నారు. ఎటువంటి వాతావరణాన్నైనా తట్టుకుంటుందన్నారు. భారత ఉపఖండంలో తక్కువ ఉష్ణోగ్రతల్లోనూ వేల సంవత్సరాల పాటు ఆ రాయి పదిలంగా ఉంటుందని వెంకటేశ్ తెలిపారు. అయితే భూమి ఏర్పడిన సమయంలో ఉద్భవించిన లావా చట్టబడిన తర్వాత ఇలా భారీ శిలలుగా మారుతాయని ఆయన అన్నారు. నల్ల గ్రానైట్ చాలా గట్టిగా ఉంటుందన్నారు. అయోధ్య రాముడి కోసం ఉపయోగించిన కృష్ణశిలను కర్ణాటకలోని మైసూరు జిల్లాలో ఉన్న జయపుర గ్రామం గ్రానైట్ గనుల నుంచి తీసుకున్నారు. ఈ ప్రాంతంలో హైక్వాలిటీ గ్రానైట్లు ఉంటాయి. విగ్రహం కోసం వాడిన గ్రానైట్ ప్రీ కాంబ్రియన్ యుగానికి చెందినట్లుగా భావిస్తున్నారు. దాదాపు 400 కోట్ల యేళ్ల క్రితమే ఆ రాళ్లు ఏర్పడినట్లు శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. శాస్త్రవేత్త ప్రకారం భూమి సుమారు 450 కోట్ల యేళ్ల క్రితం ఏర్పడిన విషయం తెలిసిందే. అంటే అయోధ్య రాముడి విగ్రహం కోసం దాదాపు భూమి వయసులో సగం వయసు ఉన్న శిలను ఎంపిక చేసుకున్నట్లు భావిస్తున్నారు. నల్ల గ్రానైట్‌లో ఉన్న గుణాల వల్ల ఆ శిలను ఎలాగైనా చెక్కవచ్చు అని డాక్టర్ వెంకటేశ్ తెలిపారు. ఆ శిలలో సాంద్రత ఎక్కువగా ఉంటుందని, రంధ్రాలు పడే అవకావం చాలా తక్కువ అని, అలాంటి గుణాల వల్ల ఆ రాయిలో పగుళ్లు రావడం తక్కువేనని ఆయన తెలిపారు. బ్లాక్ గ్రానైట్ నీటిని పీల్చదు అని, అది కార్బన్‌తో కూడా రియాక్ట్ కాదని ఆయన అన్నారు.

కొత్తగా నిర్మించిన అయోధ్య రామాలయం కోసం సంప్రదాయ ఆర్కిటెక్చరల్ డిజైన్లు, అత్యుత్తమ క్వాలిటీ శిలలను వాడామని, ఆధునిక శాస్త్రం, ఇంజినీరింగ్ విధానాల ద్వారా ఆ శిలలను మరింత మన్నికగా ఉండే రీతిలో ఆలయాన్ని తీర్చిదిద్దినట్లు కేంద్రమంత్రి జితేంద్రసింగ్ చెప్పారు. దాదాపు వెయ్యేళ్లు చెక్కుచెదరకుండా ఉండే రీతిలో ఆలయాన్ని నిర్మించినట్లు వెల్లడించారు.

# అయోధ్యలో దొంగలు! భక్తుల నగదు, నగలు మాయం!

**అయోధ్య, జనవరి 23:** అయోధ్యలోని రామమందిరంలో బాలరాముడు కొలువుదీరిన నేపథ్యంలో దర్శించుకునేందుకు భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు. సెక్యూరిటీ గేట్లను దాటుకుని భక్తులు ఆలయంలోకి ప్రవేశించారు. దీంతో అక్కడ గందరగోళం నెలకొంది. ఇక దొంగలు కూడా ఇదే అదనుగా భావించి, భక్తుల బ్యాగులను కొట్టేశారు. నగదు, నగలు, ఫోన్లు, ఇతర విలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు. పూర్ణిమ అనే భక్తురాలు అయోధ్య రాముడిని దర్శించుకునేందుకు అయోధ్య చేరుకున్నారు. ఇక బాలరాముడి దర్శనం కోసం ఆలయంలోకి ప్రవేశించింది. రాముడి దర్శనం చేసుకున్న ఆక్షణాలను అనుభూతి పొందకముందే ఆమె బ్యాగులోని డబ్బు మాయమైనట్లు గ్రహించింది. ఆమె బ్యాగును దొంగలు బ్లేడ్‌తో కోసి, దాంట్లో డబ్బును దొంగిలించారు. ఇతర విలువైన వస్తువులను కూడా అపహరించినట్లు పూర్ణిమ తెలిపారు. వేల సంఖ్యలో భక్తులు తరలిరావడంతో నియంత్రించడం ఆలయ సిబ్బందికి కష్టంగా మారి ఉండొచ్చని పేర్కొన్నారు. అయితే జేబు దొంగలు భక్తులను లక్ష్యంగా చేసుకోవడం సరైంది కాదన్నారు. పూర్ణిమ స్నేహితురాలు ప్రాప్తి కూడా అయోధ్యకు వచ్చారు. ఆమె బ్యాగ్ జిప్‌ను తీసి, ఆధార్ కార్డు, ఎటిఎం కార్డు, డ్రైవింగ్‌లైసెన్స్‌తోపాటు ఇతర డాక్యుమెంట్లను దొంగిలించినట్లు ప్రాప్తి పేర్కొన్నారు. ఆ డాక్యుమెంట్లను మిస్‌యూజ్ చేస్తారేమోననే భయం ఉందని చెప్పారు. తాను తన బ్యాగ్‌ను చాలా జాగ్రత్తగా పట్టుకున్నాను. కానీ ఎలా జిప్ తీసి వాటిని అపహరించారో తెలియడంలేదన్నారు ప్రాప్తి. జనవరి 16 నుంచి తాము అయోధ్యలో పర్యటిస్తున్నామని ప్రాప్తి తెలిపారు. ఈ దొంగతనాలకు పాల్పడేది అయోధ్య వాసులు మాత్రం కాదు. ఇక్కడున్న ఆటో, బస్సు, క్యాబ్ డ్రైవర్లు చాలా మంది వారు. హానెస్ట్ పర్సన్స్. తాము తమ లగేజీని వారి వద్దఉంచి వెళ్లినప్పటికీ ఎలాంటి వస్తువులు మాయం కాలేదని స్పష్టం చేశారు. పిక్ పాకెటర్స్ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారే అని పేర్కొన్నారు. చాలా మంది భక్తులకు సంబంధించిన డబ్బు, ఇతర వస్తువులను పిక్ పాకెటర్స్ దొంగిలించినట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. అయితే ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నేరగాళ్లే దొంగతనాలకు పాల్పడి ఉంటారని అయోధ్యవాసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# మాల్దీవుల దిశగా చైనా పరిశోధక నౌక!

**న్యూఢిల్లీ, జనవరి23:** భారత్, మాల్దీవుల మధ్య వివాదం రాజుకొన్న వేళ హిందూ మహాసముద్రంలో చైనా పరిశోధక నౌక కదలికలు చర్చనీయాంశంగా మారాయి. మాలె దిశగా ప్రయాణిస్తున్న షియాంగ్ యాంగ్ హాంగ్ 03 నౌకపై మన నేవీ దృష్టి సారించింది. అది అక్కడున్న విషయం తమకు తెలుసని అధికారులు మీడియాకు వెల్లడించారు. దాని కదలికల్ని నిశితంగా గమనిస్తున్నామన్నారు. ప్రస్తుతానికి ఇండియన్ ఈఈజెడ్‌లో దాని కార్యకలాపాలు మొదలైనట్లు ఇంకా తమ దృష్టికి రాలేదని వెల్లడించారు. కొన్ని వారాల్లో ఇది మాల్దీవుల తీరానికి చేరుతుందని సమాచారం. గతంలో ఇదే తరహా నౌక శ్రీలంక తీరంలో నిఘా కార్యకలాపాలు నిర్వహించడంపై భారత్ అభ్యంతరం వ్యక్తం చేసింది. 2019లో భారత ఈఈజెడ్‌లోకి అనుమతి లేకుండా చైనా నౌక పౌర ప్రయోజనాలకు సంబంధించినవని భారత అధికారులు ఆరోపిస్తున్నారు. వాటిలోని సాధనాలు నిఘా సమాచారాన్ని సేకరిస్తాయని అనుమానం వ్యక్తం చేశారు. ఇవి భారత్‌లో కొన్ని వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాలు, గగనతలంపై నిఘా ఉంచగలవు. మన పోర్టులు, అణుకేంద్రాలపై కూడా ఓ కన్నేయగలవని తెలుస్తోంది. అయితే తమ పరిశోధక నౌకను సాధారణ దృష్టితో చూడాలని గతంలో భారత్‌ను ఉద్దేశించి చైనా వ్యాఖ్యానించింది.

మాల్దీవుల కొత్త అధ్యక్షుడు మహ్మద్ మయిజ్జుకు చెందిన పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ చైనా అనుకూల పార్టీగా పేరుగాంచింది. దానికి తగ్గట్లే ఆయన భారత్‌తో వివాదం వేళ బీజింగ్‌లో పర్యటించారు. తమ దేశంలోని సైన్యాన్ని వాపస్ తీసుకోవాలని భారత్‌ను కోరారు. ఈ క్రమంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# తణుకు లో అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి కారుమూరి

అత్తిలి – జనవరి 23( ప్రభాత వార్త ):ప్రజా సౌకర్యాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యతనిస్తారని రాష్ట్ర పౌరసరఫరాల , వినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు మునిసిపాలిటీ పరిధిలోని సీసీ రోడ్లు, కల్వర్టులు, బి టి రోడ్లు సంబంధించి రూ. 4 కోట్లు నిధులతో పూర్తయిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తణుకు మునిసిపాలిటీ పరిధిలో రూ. 4 కోట్లు పనులు ప్రారంభించామని, మరో రూ.10 కోట్లు పనులకు సంబంధించి కొన్ని పనులు జరుగుతుండగా మరి కొన్ని మొదలు పెట్టాల్సి ఉందని అన్నారు. పైడిపర్రు కాలువగట్టు రోడ్డుకు రూ. 55 లక్షలు మంజూరుచేసి టెండరు ప్రక్రియ పూర్తిచేసినట్లు చెప్పారు. 2009లో రహదారులు తామే అభివృద్ధి చేశామని తమ తరువాత టీడీపీ వచ్చినా ఎటువంటి అభివృద్ధి చేయకపోవడంతో ఇప్పుడు తిరిగి తామే రహదారులు అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. కోవిడ్ తో ఆర్థిక వ్యవస్థ ఇబ్బందులు పడినప్పటికీ ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందని అన్నారు. పారిశుధ్యం, చెత్త సేకరణ, పచ్చదనం అంశాలకు సంబంధించి తణుకు మునిసిపాలిటీ రాష్ట్రంలోనే 3వ స్థానంలో నిలిచిందని మంత్రి కారుమూరి అన్నారు. తణుకును మోడల్ మునిసిపాలిటీగా తీర్చిదిద్దేందుకు. ఎంతో కృషి చేస్తున్నానని తన హయాంలో రాష్ట్రంలో 3వ స్థానం సాధించినందుకు తాను చాలా గర్వపడుతున్నానని అన్నారు. . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య. ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి,



వైద్యవిభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దాట్ల సుందరరామరాజు, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు మంగెన సూర్య. జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ, ఏఎంసీ వైస్ చైర్మన్ మారిశెట్టి శివశంకర్. మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ, గుబ్బల సూర్యచంద్రరావు, ములగాల శ్రీనివాస్, కంచుమర్తి విశ్వేశ్వరరావు, రేలంగి రాంబాబు. జిలాని, సింగ్, పిల్లి సూరిబాబు, సామంతుల అప్పారావు, తాటిపర్తి వాసు, శ్రీలత, వై.రామకృష్ణ, మునిసిపల్ డీఈఈ కొవ్వూరి ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పని సర్దుబాటుకు సచివాలయ ఉద్యోగులవివరాలు చెప్పండి:కలెక్టర్ పి.ప్రశాంతి



భీమవరం,జనవరి 23 ప్రభాతవార్త : జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో పని సర్దుబాటుకు సచివాలయ ఉద్యోగుల వివరాలను సంబంధిత శాఖాధిపతులు వెంటనేసమర్పించాలన కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారులి కలెక్టరేట్ లో మంగళవారం తన ఛాంబర్ లో సచివాలయ ఉద్యోగుల శాఖాధిపతులతోకలెక్టరు సమావేశమై, సచివాలయ ఉద్యోగులను రేష్నలైజేషన్ ప్రక్రియలో సర్దుబాటుపై సమీక్షించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సిబ్బంది కొరత ఉన్న సచివాలయాలకు ఇతర సచివాలయాల నుండి సిబ్బందిని రేష్నలైజేషన్ ప్రక్రియపై పని సర్దుబాటుకు నియమించాలన్నారు. సచివాలయాల వారిగా ఆయా శాఖాధిపతులు సిబ్బంది వివరాలను వెంటనే అందజేయాలని ఆదేశించారు. వార్డు సచివాలయాల్లో సిబ్బంది వివరాలను ఆయా మున్సిపల్ కమిషనర్లు, గ్రామ సచివాలయాల సిబ్బంది వివరాలను ఆయా శాఖాధిపతులు వెంటనే జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారికి అందజేయాలని తెలిపారు. సిబ్బందిని ఆ మండలానికి దగ్గరలో వున్న మండలంలో నియమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, డిపిఓ జీవీకే మల్లికార్జునరావు, డి ఏ ఓ.జెడ్.వెంకటేశ్వరరావు, డిఎంహెచ్ఓడి.మహేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ కె.శ్యామల, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, పిఆర్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, ఉద్యానవన శాఖ అధికారి ఏ.దుర్గేష్, పశుసంవర్ధక శాఖ అధికారి కె.మురళీకృష్ణ, మత్స్యశాఖ అధికారి అర్ వి ఎస్ ప్రసాద్, పాల్గొన్నారు.

# కమిషనర్ దురుసుతనంపై బీజేపీ శ్రేణులు ఆందోళన

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం, ప్రొటోకాల్ ప్రకారం పట్టణ బీజేపీకి సమాచారం అందించలేదని పట్టణ బీజేపీ అధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు ఆరోపించారు. ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఈ కార్యక్రమం గురించి స్వచ్ఛందంగా తెలుసుకుని పట్టణ బీజేపీ కార్యవర్గం, జిల్లా అధ్యక్షుడు ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి వెళ్ళగా, అక్కడ ఎటువంటి ఏర్పాట్లు చేయకుండా కనీసం టెంట్ లేకుండా డయాస్ లేకుండా ఎండలో హైస్కూలు పిల్లల్ని నిలబెట్టి వలంటీర్లు, అధికారులతో తూతూమంత్రంగా కార్యక్రమం నిర్వహించడం గమనించి, పట్టణ బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిషోర్ కమిషనర్‌ను నిలదీశారు. లబ్ధిదారులు లేరు. ఏ కారణం చేతనైనా అప్లికేషన్లు తిరస్కరించబడితే వారిని పిలిపించి ఆయా సంబంధిత శాఖల ద్వారా తక్షణమే పరిష్కరించాల్సిన వేదిక ప్రజలకు ప్రచారం చేయకుండా ఇలా సబబు కాదని కమిషనర్‌ను ప్రశ్నించగా, నీకు సంబంధం లేదు... మీకు చెప్పవలసిన అవసరం లేదు... అని దురుసుగా మాట్లాడి పరుష పదజాలం వాడి ఇక్కడి నుంచి బయటకు వెళ్ళిపోవాలని మాట్లాడిన తీరును



తీవ్రంగా ఖండించి జిల్లా అధ్యక్షులను సైతం ఇక్కడ నుంచి బయటకు పొండి అని మూడుసార్లు మీదకు వచ్చి మాటాల్డఇన తీరును ఖండిస్తూ తక్షణమే కమిషనర్ క్షమాపణ చెప్పాలని, బీజేపీ శ్రేణులు నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఒక జాతీయ పార్టీ 18 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీ కార్యకర్తలు వచ్చి వికసిత్ భారత్ లక్షల రూపాయలు విలువైన పుస్తకాలు, పాంప్లెట్స్, కరపత్రాలు పంచమని ఇస్తే ఈ విధంగా చేయడం సబబు కాదన్నందుకు కమిషనర్ ప్రదర్శించిన దురుసుతనాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. దీనిపై జిల్లా అధ్యక్షుడు లిఖితపూర్వకంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తారని, సంబంధిత కేంద్ర శాఖకు కూడా తెలియజేస్తామని బీజేపీ పట్టణాధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు తెలిపారు.

# దేశ ఉన్నతికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అందించిన సేవలు స్ఫూర్తిదాయకం : ఆళ్ల నాని

ప్రభాతవార్త–ఏలూరు : భారతావని మహోన్నతికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అందించిన సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని ఆళ్ల నాని పేర్కొన్నారు. స్థానిక పవర్ పేట బోస్ శిబిరం వద్ద మంగళవారం నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని నేతాజీ విగ్రహానికి పుష్పమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బోసు శిబిరం వద్ద సుమారు 10 లక్షల వ్యయంతో పూర్తిచేసిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోస్ శిబిరాన్ని కాపాడుతూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళుతున్న కమిటీ సభ్యుల కృషి అభినందనీయమన్నారు. బోస్ శిబిరం అభివృద్ధికి మరింత



చేయూత అందిస్తానని హామీ ఇచ్చారు. మేయర్ షేక్ నూర్జహాన్, ఇడా ఛైర్మన్ బొద్దాని శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ నెరుసు చిరంజీవులు, డిప్యూటీ మేయర్ లు ఎన్.సుధీర్ బాబు, గుడిదేశి శ్రీనివాసరావు, నగర కమిషనర్ వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేరేపిత రహిత ఎన్నికల కోసం ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ : కలెక్టర్ వెంకటేష్

ప్రభాతవార్త–ఏలూరు : ప్రేరేపిత రహిత ఎన్నికల కోసం పర్యవేక్షణను మెరుగుపరిచేందుకు భారత ఎన్నికల సంఘం ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్చర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘం ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ యాప్ నిర్వహణ తీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఏలూరు జిల్లా కలెక్టరేట్ ఎన్ఐసి నుంచి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, పోలీస్, రవాణా, ఎక్సైజ్, అటవీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ యాప్ లో పొందు పరిచిన వివిధ అంశాలను ఈసిఐ ఐటి విభాగం అధికారులు వివరించారు. గత ఏడాది దేశంలో 5 అసెంబ్లీ ఎన్నికల కోసం ఈ విధానాన్ని వినియోగించడం జరిగింది. ఈ విధానం అనేక రకాల రాష్ట్ర, కేంద్ర ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల ద్వారా ఫీల్డు నుంచి వచ్చే సీజర్లపై నిజసమయ నవీకరణ కోసం ఒక సాంకేతిక వేదికగా నిలిచింది. విసి అనంతరం జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల వేళ అక్రమంగా తరలించే నగదు, మద్యం, డ్రగ్స్, ఉచిత బహుమతులు, విలువైన వస్తువులను సీజ్ చేసేందుకు ఈఎస్ఎంఎస్ సిస్టమ్ యాప్ ఎంతో దోహద పడుతుందన్నారు. ఎన్నికల నేపధ్యంలో నగదు, మద్యం, మాదక ద్రవ్యాలు, ఇతర విలువైన వస్తువులు





పట్టుబడినప్పుడల్లా స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు యాప్ లోకి సమాచారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. అధిక విలువైన లావాదేవీల కదలికలపై నిఘా ఉంచేందుకు కూడా పలు రకాల అంశాలు పొందుపర్చారన్నారు. ఈఎస్ఎంఎస్ సిస్టమ్ యాప్ సంబంధిత ఎన్ఫోర్స్మెంట్ విభాగల అధికారులు పూర్తి అవగాహన కలిగివుండాలన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ ఎంజెవి.భాస్కరరావు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జెడి ఎన్.సూర్యచంద్రరావు, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ డి.శ్రీలక్ష్మి, డిప్యూటి కమీషనర్ డి.రామబాబు, డిఎఫ్ఓ ఎం.హిమ శైలజ, ఉప రవాణా కమీషనరు ఎస్. శాంతకుమారి, జిల్లా ఎక్సైజ్ అధికారి డా. ఆర్.ఎస్.కుమరేశ్వరన్, ఎల్డిఎం డి.నీలాద్రి, జిల్లా ఇన్ఫర్మెటిక్ ఆఫీసరు జివిఎస్ఆర్ శర్మ, కలెక్టరేట్ ఏవో రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# 80 శాతం పూర్తయిన వరి నాట్లు

- కొన్ని మండలాల్లో నూరు శాతం పూర్తి
- మార్చి నుంచి నీటి గండం తప్పదనే భయం
- దాల్వా పంట దక్కకపోతే మునుగడ కష్టం





ఏలూరు పశ్చిమ జిల్లాలో దాల్వపంటకు సంబంధించి వరి నాట్లు దాదాపుగా పూర్తయ్యాయి. కొన్ని ఆయకట్లలో ఇప్పటికే మొదటి కోట మందులు కూడా చల్లారు. అలాగే కాలువ శివారు భూములకు అప్పుడే నీటి ఎద్దడి కూడా మొదలైంది. మార్చి నెల నుండి నీటి కొరత ఎక్కువ కాగలదని భావిస్తున్నారు. వరి పూద్పులు ఆలస్యమైందన ఏప్రిల్ చివరి వరకు కూడా నీటి తడి అందించాల్సిన అవసరం ఉంది. మరోవైపు ఎన్నికలు తరముకొస్తున్నాయి. అధికారులు ఎన్నికల పనిలో తల మొనకలై ఉన్నారు. ఓటర్ల జాబితా చివరి చిట్టా విడుదల చేశారు. అసలు పని ఇప్పటినుండే మొదలవుతుంది. ఇటు ఎన్నికలవేళ అటు దాల్వా చేతికి వచ్చే సమయం అధికారులకు కొంత ఒత్తిడి తెచ్చే పరిస్తితి లేకపోలేదు. పైగా గత సంవత్సరంలో వర్షాభావం ఎక్కువగా ఉండటం వల్ల నీటి ఎద్దడి ఏర్పడుతోంది. మిచోంగ్ తుఫాను వచ్చినా క్యాచ్ మెంట్ ఏరియాలో అవసరం మేరా నీటి నిల్వలు లేవు. వరి నాట్లు వేసినది మొదలు ఉండి శివారు ప్రాంతాల్లో నీటి ఎద్దడి మొదలైంది. తీర ప్రాంతాల్లో కూడా కాలువ బోదెలు సరిగా లేకపోవడంతో నీరు శివారు భూములకు చేరడం కష్టంగా ఉంది. రైతులు ఇంజన్లు వేసుకుని నీరు తోడుకుంటున్నారు. మార్చి రెండో పక్షం నుండి నీటి ఎద్దడి తీవ్రతలు ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. 5000 క్యూసిక్కుల నీరు అవసరం ఉండగా వర్షాలు సమృద్ధిగా పడినప్పుడే పంతులు వారి విధానం ద్వారా రెండో పంటకు నీరును కానా కష్టంగా అందించేవారు. అక్కడికి 10% పొలాలకు నీటి సమస్య తప్పేది కాదు. నీరు అందకపోవడంతో చాలా పొలాలకు రాహు వంటి సమస్యలు వచ్చేవి. అగ్గి తెగులు మండుతెగులు విపరీతంగా ప్రభలేవి. ఈ దాల్వా పంటలో కూడా రానున్న రోజుల్లో చాలా ఆయకట్టు ప్రాంతాలకు నీటి సమస్య తప్పదని అధికారులే చెబుతున్నారు. గడచిన రెండు మూడు సంవత్సరాల్లో ప్రభుత్వం పంట కాలువలు గాని మురుగు కాలువలు గాని అనుకున్న మేరా మరమ్మతు చేయలేదు. ప్రతి వేసవిలో టెండర్లు పిలవడం కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం జరుగుతోంది. ఈ కారణంగా మేజర్ కాలువలు కూడా దిక్కులేని పరిస్థితిలో ఉన్నాయి. మధ్యతరహా కాలువలు అయితే చెత్త కుండీలు కంటే హీనంగా మారిపోయాయి. అడపా తడపా పనులు చేయించిన కాలువల్లో పెరిగిన చెత్త రోడ్లు పంటలతో సమానంగా ఉండి కాలువ ఆనమాలు కూడా తెలియడం లేదు. ఈ పరిస్థితిలో నీరు సరఫరా ఏ మేరకు ఉంటుందోనని రైతులు భయపడుతున్నారు. వాస్తవానికి తుఫానుకు ముందు కూడా సార్వ పంటకు తీవ్రమైన నీటి సమస్య ఏర్పడింది. దాదాపు అన్ని మండలాల్లోనూ నవంబర్ నాటికి 50 శాతం వర్షాభావం నెలకొంది. నెలలు తీసే సమయంలో తుఫాను వచ్చి చేరాను గోదారిలా మార్చాయి. ఆ నష్టాలు కష్టాల నుండి అప్పుచేసి రైతులు దాళ్వాకు ఉపక్రమించారు. ఈ పంట ఏమాత్రం చేతికి వస్తుందో కష్టాలు ఏ మేరకు తీరతాయి అని రైతులు ఎదురుచూస్తున్నారు. నీటి అద్దడి లేకపోతే దాల్వా పంట ఎకరాకు 45 55 బస్తాల మధ్య దిగుబడి వస్తుంది. అది ఎంతవరకు సఫలం అవుతుందో చూడాలి. **ప్రభాతవార్త .... నరసాపురం**




# ఉత్తమ ఆర్టీసీ ఉద్యోగులకు సత్కారం



అత్తిలి – జనవరి 23( ప్రభాత వార్త ):రోడ్ భద్రతా మాసోత్సవాలలో భాగంగా 19 వ తేదీ నుండి నిర్వహిస్తున్న నిర్వాహణ లో భాగంగా తణుకు డిపో లో బస్ లను బాగా నిర్వాహణ చేస్తున్న సూపర్ వైజర్ , మెకానిక్స్ ను గారేజ్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమం లో తణుకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గారేపల్లి సంజీవ్ కుమార్ బహుమతులు ఇచ్చి సత్కరించారు. డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో గారేజ్ సూపర్ వైజర్ యండమూరి వీర వెంకట ప్రసాద్, మెకానిక్ లు రుత్తుల సత్యనారాయణ, కట్టా శివ ముసలయ్య, అసిస్టెంట్ మెకానిక్ కప్పల సన్నిబాబు,ట్రిమ్మర్ మహ్మద్ షరీఫ్, ఉత్తమ సేవలందించినందుకు ప్రశంసలు అందుకున్నారు.

# చెవిలో పువ్వులు పెట్టుకుని మాజీ ఎమ్మెల్యే బండారు ప్రదర్శన

## - అభివృద్ధిపై ముదునూరికి సవాల్



ప్రభాతవార్త నర్సాపురం : ఎన్నికల దగ్గర పడుతున్న వేళ నియోజవర్గాల్లో విమర్శలు వెల్లువ పెరుగుతోంది. నరసాపురంలో మాజీ ఎమ్మెల్యే బండారు తన వర్గీయులతో కలిసి చెవిలో పూలు పెట్టుకుని ముదునూరుకి సవాల్ విసిరారు. హొనరసాపురం ప్రజలకు సీఎం, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు చేసిన అభివృద్ధి పేరుతో చేసే మోసాలకు న్యాయం చేయాలంటూ నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మంగళవారం ఆర్డీవో హొవినతి పత్రం అందజేశారు. అనంతరంహొనరసాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్ రాజు అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు చెవిలో పువ్వులు పెట్టుకుని వినూత్న నిరసన చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ప్రధానంగా మూడు హామీలు ఇచ్చారనిహొఅన్నారు. జిల్లా కేంద్రం, మెడికల్ కాలేజీ, రూ. 3,200 కోట్లహొభివృద్ధిహొఅంటూ ప్రజలు చెవిలో పువ్వులు పెట్టారనిహొఅన్నారు. జిల్లా కేంద్రాన్ని ఎమ్మెల్యే తన చీఫ్ విప్ పదవి కోసం అమ్మేసుకున్నారనిహొఅన్నారు. ఈ విషయాన్నిహొస్వయంగా ముఖ్యమంత్రి భీమవరం ఎమ్మెల్యే నాకు మంత్రి పదవి వద్దు జిల్లా కేంద్రం కావాలని అడిగారనిహొఆయన బహిరంగ సభలో చెప్పారనిహొ ఈ సందర్భంగా గుర్తు చేశారు. నరసాపురం కి మెడికల్ కాలేజీ మంజూరు అయ్యిందనిహొచెప్పి రియల్హొఎస్టేట్ వ్యాపారం చేసి లబ్ది పొందారనిహొఅన్నారు.మెడికల్ కాలేజీ కోసం కొన్ని రోజులు ఆర్భాటాలు చేసి పాలకొల్లు తరలించారని అన్నారు. సీఎం జగన్ ను నియోజకవర్గం తీసుకు వచ్చి జిల్లా కేంద్రం, మెడికల్ కంటే గొప్ప అభివృద్ధి పనులు అని ప్రజలనుహొదగా చేసేందుకు నవంబర్ 2022 లోహొరూ. 3,200 కోట్లు అభివృద్ధి పనులకు బటన్ నొక్కి శంకుస్థాపన చేశారనిహొఅన్నారు. పనులు 3 నెలల్లో పనులు పెడదామని చెప్పిన ఎమ్మెల్యే 14 నెలలు గడిచినా ఏ పని మొదలు కాలేదని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తాగునీరు,



మొల్లపర్రుహొరెగ్యులేటర్, పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వియర్ ఛానల్, శేషావతారం కాలువ ఆధునీకరణహొపనులను, ఫిషింగ్హొహార్బర్, ఆక్వా యూనివర్సిటీ శంకుస్థాపన చేసిన పనులు ప్రారంభించలేదనిహొతెలియజేస్తూ సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశామనిహొఆయన తెలిపారు. వసిష్ఠ వారధి పనులు ఆపటంహొకోసం మీకు మీరేహొకోర్టులకు వెళ్లి దాన్ని ప్రతిపక్షాలపై రుద్దుతున్నారనిహొఅన్నారు.హొప్రజలను హొఏమార్చడం తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. ఎమ్మెల్యే ప్రసాద్ రాజు నియోజకవర్గానికిహొవేల కోట్లతో అభివృద్ధి ఏం చేశారో ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ నాలుగున్నర ఏళ్ళల్లో చేసిన అభివృద్ధి పై ప్రజల తరపున బహిరంగ చర్చకు తాను సిద్ధమని, ఎమ్మెల్యే సిద్ధమా అని సవాల్ విసిరారు.

# ప్రథమ శ్రేణి గ్రంథాలయ భవన నిర్మాణానికి శంఖుస్థాపన.

అత్తిలి– జనవరి 23( ప్రభాత వార్త):సంక్షేమం అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యత నిచ్చారని రాష్ట్ర పౌరసరఫరాల , వినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు బ్యాంక్ కాలనీలో రూ.1.03 కోట్లు నిధులతో తణుకు ప్రథమ శ్రేణి గ్రంథాలయ భవన నిర్మాణానికి మంత్రి కారుమూరి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ తణుకులో శిథిలావస్థకు చేరిన గ్రంథాలయ భవన ప్రాంతంలో నూతన భవనాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని చదువరులంతా సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ గ్రంథాలయంలో పూర్తిస్థాయిలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. గ్రంథాలయంలో ఉండే పుస్తక సంపద ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చీర్ల పద్మశ్రీ అన్నారు. విజ్ఞానం అందించే గ్రంథాలయ భవనాల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించే ఉద్దేశ్యంతోనే శిథిలావస్థకు చేరిన భవనాన్ని తొలగింపచేసి నూతన భవన నిర్మాణానికి కృషిచేసినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో ఆధునిక వసతులున్న భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి చదువరులకు మంచి వాతావరణాన్ని కలుగచేస్తామని చెప్పారు. పుస్తక సంపద కొలువుతీరే గ్రంథాయాలు మంచి విజ్ఞానాన్ని అందిస్తాయని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అన్నారు. తణుకులాంటి ప్రాంతంలో గ్రంధాలయ ఆవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు. నూతన భవన నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.1.03 కోట్లు నిధులు కేటాయించడం శుభసూచకమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, డీఈఈ నాగబాబు, ఏఈ సదాశివరావు, లైబ్రేరియన్ సుగుణకుమారి, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు మంగెన సూర్య, జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ, వైద్యవిభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ దాట్ల సుందరరామరాజు, 25వ



వార్డు నాయకులు రేలంగి రాంబాబు, జిలాని, సురేష్ రెడ్డి, కలవపూడి బాబు, ఎ. శ్రీనివాస్, కాంట్రాక్టర్ బలగం సోమేశ్వరరావు, గుబ్బల సూర్యచంద్రరావు, పిల్లి సూరిబాబు, తాడిపర్తి వాసు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంపురపాలక సంఘ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ పి.భవానీప్రసాద్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాల గురించి, సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి, అవగాహన కల్పించడానికి, వ్యక్తిగత అనుభవాన్ని పంచుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో సంభాషించడానికి ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, వైసీపీ నాయకులు బత్తిన చిన్న, షేక్‌అమీర్, కంరచ్ల విష్ణ/, నేట్రు గణేష్, పెసరగంటి త్రిమూర్తులు, కౌన్సిలర్లు అయినాల రమణమూర్తి, సంకు సురేష్, ఎల్‌వీఆర్, ఉగ్గం దుర్గాప్రసాద్, కోఆప్షన్ సభ్యుడు వెంపా ఐజీ, మున్సిపల్ మేనేజర్ వెంకటరమణ, మెప్మా టీఎంసీ నాగమణి, మెప్మా సిబ్బంది, బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిషోర్, బీజేపీ పట్టణాధ్యక్షుడు కొప్పాక శ్రీనవాసరావు, వైస్‌ప్రెసిడెంట్లు వేమూరి శ్రీనివాస్, పీవీ.రామలక్ష్మి, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్వాసిత కాలనీలో సినీ దర్శకుడు పట్నాయక్ పర్యటన



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని తాడువాయి పంచాయతీ పరిధి చల్లావారిగూడెంలోని పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత కాలనీలో మంగళవారం సినీ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ పర్యటించారు. త్వరలో ఆయన కథ, రచయిత, దర్శకుడిగా తెరకెక్కనున్న ఒక చిత్రానికి సంబంధించిన కథ కోసం, ఆయన నిర్వాసిత కాలనీలో పర్యటించి, వారి స్థితిగతులను, వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అతి త్వరలోనే ఈ ప్రాంత పరిసరాలలో షూటింగ్ చేసే అవకాశం ఉన్నట్లు కాలనీవాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ యూత్ అధ్యక్షుడు బద్దె ప్రేమ్‌కుమార్, కమిటి సభ్యులు చితపల్లి వీరబ్రహ్మం, పెరుమాళ్ల నరసింహారావు, మిరియాల పుల్లారావు, శ్రీనివాస్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గంగిరెద్దుకు మెమొరాండం అందజేత

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని కోరుతూ గంగిరెద్దుకు న్యాయవాదులు మెమొరాండం అందజేశారు. సీనియర్ న్యాయవాదులు టీఎస్ఎన్.మూర్తి, పొన్నా లక్ష్మణరావు, పీవీ.కృష్ణారావు, మాడా రామ్మోహన్‌రావు, కే.సతీష్, మానికల సూరిబాబు, మేకల రామ్మోహన్‌రావు, ఎం.క్రాంతికుమార్, ఎస్.ఆనంద్, యు.ఏసుబాబు, జువ్వల బాబ్జీ, ఉం.నాగులు, బార్ అసోసియేషన్ కార్యదర్శి ఏవీవీ.భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## సుభాష్ చంద్రబోస్ 167వ జయంతి వేడుకలు.



చింతలపూడి ప్రభాతవార్త జనవరి 23.... చంద్రబోస్ 127 వ జయంతి సందర్భంగా బోసు బొమ్మ సెంటర్లో ఘనంగా నివాళు లర్పించారు స్థానిక నాయకులు ఆనేపల్లి అప్పారావు వీరంకి శ్రీనివాస రాయడు దూదిగం మోహన్ రావు తుపాకుల నాగేశ్వరరావు పాక వెంకటేశ్వరరావు గౌడ్ సీనియర్ జర్నలిస్ట్ అశోక్ వర్ధన్ పండు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## లింగపాలెం మండలం సమ్మె విరమించిన అంగన్వాడీలు విధుల్లోకి.



లింగపాలెం ప్రభాతవార్త జనవరి 23....వేతనాలు ఎంత పెంచుతాం అనే విషయం పై రెండు రోజుల్లో లిఖితపూర్వక హామీ ఇస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం.అంగన్వాడీ కార్యకర్త మరణిస్తే మట్టి ఖర్చుల నిమిత్తం 20 వేల రూపాయలు ఇస్తామన్న ప్రభుత్వం.సమ్మె చేసిన సందర్భాల్లో అంగన్వాడీ కార్యకర్తలపై పెట్టిన వివిధ కేసులను కూడా ఎత్తివేస్తామన్న ప్రభుత్వం.అర్హతలు బట్టి అంగన్వాడీ లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్న బొత్స సత్యనారాయణ,సజ్జల .42 రోజుల సమ్మె కాలానికి వేతనాలు చెల్లింపు కి ప్రభుత్వం అంగీకారం.అంగన్వాడీల రిటైర్మెంట్ వయసు 60 నుంచి 62 ఏళ్లకు పెంపు.

## నిడదవోలులో ఘనంగా నిర్వహించిన యువ నేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు

నిడదవోలు జనవరి 23 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నియోజకవర్గ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ యువ నేత యువ గళం అధినేత నారా లోకేష్ జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్యే నిడదవోలు నియోజకవర్గ ఇన్చార్జ్ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కార్యకర్తగా అంచెలుగా ఎదుగుతూ యువతకు భవితకు విశ్వాసాన్ని కలిగించి రాష్ట్రంలో యువత ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను తెలుసుకునేందుకు యు వగళం ద్వారా రాష్ట్రాన్ని చుట్టుముట్టి విజయం సాధించిన నారా లోకేష్ బాబు కు తామంతా అండగా ఉంటామని అన్నారు . అనంతరం తిమ్మరాజుపాలెం లో వేంచేసియున్న శ్రీ కోట సత్తమ్మ అమ్మవారి ఆలయం నందు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి నారా లోకేష్ ఆయురారోగ్యాలతో జీవించాలని పూజలు నిర్వహించారు. అనంతరం మానసిక దివ్యాంగుల హృదయాలయంలోని అన్నదాన కార్యక్రమం



నిర్వహించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు వారి సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ పలువురు నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమానికి పెద్ద పీట వేసింది తెలుగుదేశం పార్టీనే



జనార్ధనవరం(చాట్రాయి) జనవరి 23, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం జరిగాకే బీసీలకు గుర్తింపు వచ్చిందని రాజకీయ చైతన్యం కూడా తెచ్చిన ఘనత మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ కె దక్కుతుందని బీసీ రక్షణ తీసుకురావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు గారు అన్నారు. చాట్రాయి మండలం జనార్ధనవరం గ్రామంలో జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించగా మాజీ ఎంపీ మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముద్దరబోయిన మాట్లాడుతూ జనాభాలో దాదాపు సగం ఉన్న వెనుకబడిన వర్గాలకు జగన్ ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందన్నారు. రాజ్యాంగబద్ధంగా బీసీలకు అమలు చేయాల్సిన నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయలేదన్నారు. కార్పొరేషన్లు కుల కార్పొరేషన్లుగా విడగొట్టి రాజకీయ నిరుద్యోగులైన తమ పార్టీ నాయకులకు చైర్మన్లు డైరెక్టర్లు అంటూ పదవులు ఇచ్చిందే తప్ప వారికి తామేం సాధించామో చెప్పుకోలేని దుస్థితి ఈ వైసిపి ప్రభుత్వం ఏర్పరిచిందన్నారు. ఎన్నికల సమయంలో బీసీలకు ఏటా 15 కోట్లు ఖర్చు చేస్తామని అన్న జగన్ అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. మరోవైపు విద్యా ఉద్యోగ అవకాశాలను సైతం తీవ్రంగా దెబ్బతీశారని ఉన్నత విద్య చదివేందుకు స్కాలర్షిప్లు పరిమితం చేయడంతో ఎంతోమంది యువత ఉన్నత విద్యకు దూరమైందన్నారు. విదేశీ విద్యను నాలుగో సంవత్సరాల పాటు అమలు చేయలేదన్నారు. మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ కార్పొరేషన్ల ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరిస్తే ఎంతోమంది ఈయనకు వెనుకబడిన వర్గాలకు చెందిన యువత పరిశ్రమల స్థాపించి మరేంతోమందికి ఉద్యోగాలు కల్పించేవారని దురదృష్టవశాస్తు ఈ అసమర్థ ప్రభుత్వానికి దూర దృష్టి లేకపోవడంతో నిరుద్యోగం ఉపాధి లేమితో ఇతర రాష్ట్రాలకు వలస పోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ పరిస్థితులపై ప్రశ్నిస్తే అనేకమంది బీసీ యువతపై అధికార పార్టీ నాయకులు దాడులకు దిగాలని ఎస్సీ, ఎస్టీ యాక్ట్ తరహాలో రక్షణ చట్టాన్ని తీసుకురావడంతోపాటు బీసీ కార్పొరేషన్ ను బలోపేతం చేసి యువతకు ఉపాధి కల్పించే దిశగా వచ్చే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపడుతుందన్నారు.

## మొడియం సూర్యచంద్రరావు ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుక

కొయ్యలగూడెం ప్రభాతవార్త జనవరి 23 : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా బుట్టాయిగూడెం మండలంలో మొడియం సూర్యచంద్రరావు మెట్టగూడెం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం బుట్టాయిగూడెం గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సూర్యచంద్రరావు మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ రాష్ట్ర ప్రజల కష్టాలను తెలుసుకున్నారని రాబోవు రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరలా చంద్రబాబు నాయుడు కొనసాగుతారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి యువత కి ఉద్యోగాలు అవకాశాలు రావాలంటే చంద్రబాబు నాయుడు కి అధికారాన్ని ప్రజలు ఇవ్వాలని చెప్పారు.



## యువతకు బంగారు భవిష్యత్తు అందించడం లోకేష్ కే సాధ్యం

# టిడిపి నేతలు బడేటి, చింతమనేని



ప్రభాతవార్త–ఏలూరు : రాష్ట్రంలో యువతకు బంగారు భవిష్యత్ అందించడం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కే సాధ్యమని ప్రభుత్వ మాజీ విప్ చింతమనేని ప్రభాకర్, ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బడేటి చంటి స్పష్టం చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఏలూరులో భారీ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ మాజీ విప్ చింతమనేని ప్రభాకర్, ఏలూరు అసెంబ్లీ ఇన్చార్జి బడేటి చంటి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత అమీనాపేటలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో టీడీపీ ఇంఛార్జ్ బడేటి చంటి భారీ కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఫైర్ స్టేషన్ సెంటర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి చింతమనేని ప్రభాకర్, బడేటి చంటి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను వారు కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మాజీ విప్ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను తన యువగళం పాదయాత్ర ద్వారా తెలుసుకున్న నారా లోకేష్ భవిష్యత్ లో వాటి అన్నింటికీ సరైన పరిష్కారం చూపెడతారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో యువనేత నారా లోకేష్ ఆధ్వర్యంలో టీడీపీ ఘన విజయం సాధించడం తథ్యమని పేర్కొన్నారు. టీడీపీ ఇంఛార్జ్ బడేటి చంటి మాట్లాడుతూ యువగళం ద్వారా తన సత్తా ఏంటో చూపిన యువనేత నారా లోకేష్ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయంలో కీలకపాత్ర పోషించనున్నారని చెప్పారు. ప్రధానంగా భవిష్యత్ లో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకు నారా లోకేష్ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మరడాని రంగారావు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ, పార్టీ కార్యాలయ కార్యదర్శి పాలి ప్రసాద్, మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం, ఏఎంసీ మాజీ ఛైర్మన్ పూజారి నిరంజన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్, నాయకులు దాకారపు రాజేశ్వరరావు, ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ



పాలకొల్లు (పోడూరు), జనవరి–23, ప్రభాతవార్త: పాలకొల్లు పట్టణ వైకాపా కార్యాలయంలో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 60,000 చెక్కును పాలకొల్లు పట్టణం మావుళ్ళమ్మ పేటకు చెందిన తాడి సత్యవతికి పాలకొల్లు నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) మంగళవారం అందజేశారు. ఇందుకు తాడి సత్యవతి కుటుంబం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కో– కన్వీనర్ కెల్లా దుర్గారావు, జిల్లా యువజన విభాగ జనరల్ సెక్రెటరీ పెచ్చేటి కృష్ణా జీ, లక్ష్మీ పాలెం గ్రామ సర్పంచ్ జి మహేష్ పాల్గొన్నారు.

## గోల్డ్ గొలుసులు దొంగ అరెస్ట్



ఆగిరిపల్లి జనవరి 23 ప్రభాత వార్త : ఒంటరిగా నడుచుకుంటూ వెలుతున్న మహిళ ల మెడలో నాంత్రాడులు దొంగ తనం చెస్తు న్న చైన్ స్నాచర్ ను స్థానికఎస్సై ఎన్. చంటిబాబు తన సిబ్బందితో చాక చక్యంగా పట్టుకొని అరెస్ట్ చేసి కోర్టుకు వంపారు. మండలంలోని తోటపల్లి,శోభానాపురంలలో మహిళల మెడలో నానత్రాడు లుగొంగతనం చేసిన చిన్నాగిరిపల్లి చెందిన జువ్వనబోయిన రామకృష్ణ ను అరెస్టు చేసి అతని వద్ద ఉన్న నాలుగున్నర కాసుల నాను త్రాడులను స్వాధీన పరుచుకుని ముద్దాయిని కోర్టుకు పంపినట్లు ఎస్సై చంటిబాబు తెలిపారు.

## పేదల కోసమేవికసిత్ భారత్ సంకల్పయాత్ర

ఆగిరిపల్లి జనవరి 23 ప్రభాతవార్త: ఆగిరిపల్లి మండల పరిధిలోని తోటపల్లి , కనసనపల్లి లలో మంగళవారం వికసితభారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ కన్వీనర్ జి ఆర్ కే రంగారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లబ్ధిదారులను సంక్షేమ పథకాల గురించి వివరించటానికి వారి లబ్ధి పొందేలా చేయడానికి సంకల్ప యాత్ర చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ ఈ డి సిహెచ్ శేఖర్ అధికారులు ఇండియన్ గ్యాస్ కంపెనీ అధినేత పాలడుగు శ్రీనివాసరావు, బీజేపీ అధ్యక్షులు కే. బాబురావు తదితరలు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య రక్షణ కోసమే హెల్త్ కార్డులు



ఆగిరిపల్లి జనవరి 23 ప్రభాతవార్త: మండల పరిధిలోని తోటపల్లి, నోగండపల్లి లలో మంగళవారం వికసిద్భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర ప్రభుత్వ పరిశీలకులు డాక్టర్ మనోజ్ జైన్ డైరెక్టర్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ సర్వీసెస్, డాక్టర్ వేదాంతం శ్రీనివాస్ సీనియర్ సీఎంఒ ఎస్ఏజి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సెర్మిస్టలు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ-సేవల రూపకల్పన నారా లోకేష్ కృషే

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో ఈ–సేవ సేవలను రూపకల్పన చేసిన వ్యక్తి నారా లోకేష్ అని, నేడు పలు రకాలైన సర్టిఫికెట్లు ఈ–సేవ ద్వారా త్వరగా తీసుకోవడానికి లోకేష్ కారణమయ్యారని జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రావూరి కృష్ణ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, టీడీపీ నాయకులు మండవ లక్ష్మణరావు, పెనుమర్తి రామ్‌కుమార్, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, నంబూరి రామచంద్రరాజు, చింతలపూడి



యువ నాయకులు బొమ్మాజీ అనిల్, ఆకుమర్తి రామారావు, పగడం సౌభాగ్యవతి, అబ్బిన దత్తాత్రేయ, కంపా రాజేంద్ర, రాజాన పండు, చెరుకూరి శ్రీధర్, అల్లూరి రామకృష్ణ, షేక్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి : ఆర్డీవో ఎం. అచ్యుతా అంబారీష్

పాలకొల్లు రూరల్ (పోడూరు ), జనవరి 23, ప్రభాత వార్త : మెడికల్ కాలేజీ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని ఆర్డీవో ఎం.అచ్యుత్ అంబరీష్ అన్నారు.పాలకొల్లు మండలం దగ్గులూరు లో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీ పనులను మంగళవారం నరసాపురం ఆర్డీవో ఎం.అచ్యుత్ అంబరీష్ ఆకస్మిక తనిఖీ చేశారు. నిర్మాణ పనుల విషయమై ఏపీ ఎం ఎస్ ఐ డి సి, మెగా ఇంజనీరింగ్ ప్రతినిధులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కాలేజీ కి సంబంధించి అడ్మినిస్ట్రేషన్ బ్లాక్, అత్యవసర బ్లాక్, ఓ పి డి బ్లాక్ లకు సంబంధించిన ఫైల్ పౌండేషన్ కు జరుగుచున్న కాంక్రీట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ మెడికల్ కాలేజీ పనులను వేగవంతం చేయాలని, పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి అడ్మిషన్లు జరిగేలా నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు.

# ఓటు నమోదు చేసుకోవచ్చు

## నామినేషన్లకు పది రోజులు ముందు వరకు....

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం నామినేషన్లకు పది రోజులు ముందు వరకు ఓటు నమోదు చేసుకోవచ్చు ఏలూరు ఆర్డీవో ఖాజావలి కొత్తగా ఓటర్ల గా నమోదు కావాలనుకునేవారు నామినేషన్లకు పది రోజులు ముందు వరకు ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉందని ఏలూరు ఆర్డీవో ఖాజావలి పేర్కొన్నారు. మంగళవారం నిడమర్రు తాసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ వేయడానికి 10 రోజులు ముందు వరకు కొత్త ఓటర్ గా నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని చెప్పారు అలాగే చేర్పులు మార్పులు చనిపోయిన వారు ఓటు తొలగింపు తదితరు వాటి గురించి నోటిఫికేషన్ వెలువడే నాటికి పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఓటర్ లిస్ట్ పారదర్శంగా ఉందని తప్పులు ఏమైనా



ఉంటే రాజకీయ పార్టీల నాయకులు అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉందని రాజకీయ పార్టీలు ఓట్లు నమోదు చేయించవచ్చని చెప్పారు. ఈ సమావేశంలో తెలుగుదేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిపిఎం బీజేపీ నాయకులతోపాటు తాసిల్దార్ సాయిరాజ్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# జగనన్న లే-అవుట్ పరిశీలన

పోడూరు, జనవరి–23, ప్రభాతవార్త: పోడూరు మండలం పండిత విల్లూరు గ్రామంలో జగనన్న లే–ఔట్ ను మంగళవారం ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు సందర్శించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల సొంతింటి కలలో సహకారం చేసినందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగనన్న కాలనీలో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ యిల్ల లక్ష్మీచంద్రిక శ్రీనివాస్, జడ్పిటిసి గుంటూరి



పెద్దరాజు, సొసైటీ చైర్మన్ గెద్దాడ ఏకలవ్య, ఎంపీటీసీ,ఎంపీడీఓ డి. సుహాసిని, హౌసింగ్ ఏఈ లు, గ్రామ రెవెన్యూ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



కొయ్యలగూడెం ప్రభాతవార్త జనవరి 23: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు కొయ్యలగూడెం లో ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి సెంటర్ లో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహం నికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ నిర్వహించారు .పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ బోరాగం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే తీర్చుతామన్నారు. 2024 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి నరేష్, ఏలూరు జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ, పోలవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు, మండల మహిళా అధ్యక్షురాలు ఆకుల అరుణ, మండల మహిళా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రమాదేవి, చెరుకూరి రమ్య, బలుసు నాగేశ్వరరావు, నిమ్మగడ్డ రవీంద్రనాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పూలపల్లి వెంకటరావు, ఉద్దండం లెజెండ్, తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ నాయకత్వంలో పార్టీకి పూర్వవైభవం

చాట్రాయి, జనవరి 23, ప్రభాతవార్త : యువ నాయకుడు లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మందపాటి బసవరెడ్డి అన్నారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా చాట్రాయి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మందపాటి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తధ్యమని జోస్యం చెప్పారు. లోకేష్ బాబు చేసిన యువకులం పాదయాత్రతో యువకుల్లో మరింత ఉత్సాహం వచ్చిందని పార్టీ విజయానికి యువకులు అందరూ ముందుకు వస్తున్నారని చెప్పారు. యువత నడుం బిగిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పునాదులు కదిలిపోతాయని ఎన్ని కిలో వరకు కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ జనసేన కలిసి పోటీ చేస్తున్నడంతో వైసీపీ గుండెల్లో గుబులు మొదలైందని ఓటమి భయం పట్టుకుందని ఆయన



ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల హనుమంతు, బొట్టు రామచంద్రరావు, బొంతు సత్యనారాయణ, రామదాసు, కందుల కృష్ణ, పానుగల్ల కోటేశ్వరరావు, పలగాని లక్ష్మీనారాయణ, కంపసాటి సర్వేశ్వరరావు, ఈడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఆ తర్వాత చాట్రాయి లోనే మరో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఏలూరు జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్ముల కొండలరావు, రాయవరపు పుల్లారావు, అంబటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహావిష్కరణ వేళ అన్నదానం



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం కేంద్రమైన నిడమర్రు లో అయోధ్యలో బాల రాముని ప్రతిష్ట మహోత్సవం సందర్భముగా నిడమర్రు శ్రీ బాల వెంకటేశ్వర స్వామి ఆంజనేయ స్వామి ఆలయం మధ్యలో అన్న సమారాధన కార్యక్రమం భక్తులు ఏర్పాటు చేశారు గ్రామంలో ఉన్న బాల రాముని భక్తులు ప్రతి ఒక్కరూ రాములవారి అన్న ప్రసాదం స్వీకరించారు ఈ ప్రత్యేక ఏర్పాట్లను వెలిశెట్టి మురళి శ్రీ బాల వెంకటేశ్వర స్వామి సేవాదళం భక్తులు సాయంత్రం ఏర్పాటు చేశారు శ్రీరాముని ప్రతిమను ఊరేగింపు చేశారు అయోధ్య రాముని జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు అనంతరం స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించి నారు

## నగరంలో నిర్మించే రోడ్లు, డ్రైనేజీలలో నాణ్యత ప్రమాణాలు పాటించండి : ఆళ్ళ నాని



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు నగరంలో నిర్మించే రోడ్లు, డ్రైనేజీలు నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని హితవు పలికారు. ఆళ్ళ నాని మంగళవారం పలు డివిజన్లో పర్యటించి నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబుతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా 21 వ డివిజన్ లో సుమారు 1.15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 25 రోడ్లు, 13 డ్రైనేజీలకు శంకుస్థాపన చేయగా 23వ డివిజన్లో 80 లక్షల అంచనా వ్యయంతో 8 రోడ్లు, 11 డ్రైనేజీలు, ఒక బోరుకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 24వ డివిజన్లో 60 లక్షల అంచనా వ్యయంతో 6 రోడ్లు, 8 డ్రైనేజీలకు శంకుస్థాపన చేయగా 25వ డివిజన్లో 80 లక్షల అంచనా వ్యయంతో 9 రోడ్లు, 11 డ్రైనేజీలు, ఒక బోరుకు శంకుస్థాపన చేశారు. వీటి మొత్తం వ్యయం రూ. 3.35 కోట్ల అంచనాలు కాగా ఈ వ్యయంతో నగరంలోని 21,23,24,25 డివిజన్ల పరిధిలో మొత్తం 48 రోడ్లు, 43 డ్రైనేజీలు, రెండు బోర్ల నిర్మాణ పనులకు ఆళ్ల నాని శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో వైకాపా నేతలు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథరాజును కలిసిన శెట్టిబలిజ పెద్దలు



పెనుమంట్ర, జనవరి-23, (ప్రభాతవార్త): మండలంలోని వెలగలేరు గ్రామంలో రామాలయం పునర్నిర్మాణానికి కొరకు తిరుమల తిరుపతి దేవస్థానం నుండి నిధులు కొరకు గ్రామానికి చెందిన శెట్టిబలిజ పెద్దలు మంగళవారం పోడూరు మండలం తూర్పు పాలెం క్యాంపు కార్యాలయంలో ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు మర్యాదపూర్వకంగా కలిశారు.

## ముత్యాలపల్లిలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



మొగల్తూరు జనవరి 23 (ప్రభాతవార్త) : మండలం లోని ముత్యాలపల్లి గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు కార్యక్రమాన్ని ఆరోగ్య వర్ధిని వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా నాగిడి రాంబాబు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన వాడు ఇతని మరణం ఇప్పటికీ ఒక రహస్యంగా మిగిలి పోయిందన్నారు ఈ కార్యక్రమంలో బంధన విజయకుమార్,కొప్పాడ వెంకట దుర్గానాగరాజుబండియ్య దుర్గాప్రసాద్ మరియు విద్యార్థులు గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## జనసేన గోదావరి జోనల్ కమిటీ మెంబర్ గా పవన్



గణపవరం ప్రభాతవార్త జనవరి 23: జనసేన పార్టీ ఎన్నికల ప్రణాళికలో భాగంగా గోదావరి జోనల్ కమిటీ మెంబర్ గా తోట పవన్ ఎంపికయ్యారు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో జోనల్ కమిటీ సభ్యుల్ని ఎన్నుకున్నారని రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పి హరిప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు ఎన్నికైన తోట పవన్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపుకి గోదావరి జోనల్ కమిటీ మెంబర్ గా కృషిచేసి పార్టీ విజయాన్ని అందిస్తానని ఈ సందర్భంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి ముఖ్య నాయకులకి నా ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను జనసేన పార్టీ జనసేన సైనికులు ప్రతి ఒక్కరు పార్టీ విజయానికి కృషిచేసి జనసేన ను అధికారం తీసుకురావాలని అన్నారు

## కుక్కల వంశీని పరామర్శించిన గుడాల గోపి



పోడూరు, జనవరి-23, (ప్రభాతవార్త): పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో కుక్కల వంశీ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడ్డారు. వీరి కుటుంబాన్ని పాలకొల్లు నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పలకరించి వంశీ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కడలి పద్మావతి, సూర్యచంద్రరావు, రావు, కుక్కల సుబ్బారావు, కొండా శ్రీనివాసరావు, ఠికాలి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా దీపోత్సవం



పెనుమంట్ర, జనవరి-23, (ప్రభాతవార్త): మండలంలోని మార్టేరు గ్రామంలో జెడ్ వంతెన దగ్గర వేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో అయోధ్యలో సోమవారం బాలరాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా రెండు వేల దీపాలతో దీపోత్సవం జరిగింది. అనంతరం శ్రీరాముడు సీతమ్మ దంపతులకు ఉయ్యాల సేవ జరిగింది. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో మూడు వందల మంది భక్తులు పాల్గొన్నారు. పురోహితులు శ్రీనివాసుల విజయ గోపాల చార్యులు, దాత విజయ క్యాటరింగ్ యాజమాని కర్రి అచుతా రామా రెడ్డి స్వామి వారి పవళింపు సేవ ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి దర్శనము, ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరిగినందుకు కమిటీ సభ్యులు కు, దాతలకు, భక్తులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## కేంద్ర ప్రభుత్వం నిధులతోనే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు - కేంద్రమంత్రి సింగ్ బాగేల్



నిడదవోలు జనవరి 23 (ప్రభాతవార్త) : రాష్ట్రంలో అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలకు సుమారు 80 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్నాయని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ఎస్పీ సింగ్ బాగల్ అన్నారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం సమిశ్రగూడెం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్ ను ఆయన సందర్శించి,అనంతరం ఉచిత విద్యుత్ గ్యాస్ మరియు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు పొందుతున్న సంక్షేమ కార్యక్రమాలలో 80 శాతం వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని,ఉచిత రేషన్,స్వచ్ఛభారత్ పేరుతో మరుగుదొడ్లు,ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద కొన్ని కోట్ల మందికి గృహాలు,గ్రామాలు మరియు గిరిజన ప్రాంతాల్లో రోడ్లు,ఉచిత గ్యాస్ కలెక్షన్లు,రైతులకు పంట బీమా,జల జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వాటర్ ట్యాంకులు అలాగే ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల ద్వారా ఐదు లక్షల వరకు ఉచిత వైద్యం కేంద్ర ప్రభుత్వమే అందిస్తుందని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్,సబ్ కలెక్టర్,కొవ్వూరు ఆర్డిఓ,బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షులు బొమ్మల దత్తు నియోజకవర్గ కన్వీనర్ బండి సత్యనారాయణ పరిమిరాధ కోడూరు లక్ష్మీనారాయణ జీవన వెంకట పాపారావు మాట్ల వెంకట దుర్గారావు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణంలో నిర్మించిన కిట్కో గృహాలను అన్ని సౌకర్యాలు కల్పించి వెంటనే లబ్ధిదారులకు అందించాలని పట్టణ అధ్యక్షులు నీలం రామారావు మంత్రికి వినతి పత్రం అందజేశారు.

## జాయినింగ్ రిపోర్టులు ఇవ్వడానికి తరలివచ్చిన అంగన్వాడీలు



పెనుమంట్ర-ప్రభాతవార్త : పెనుమంట్ర ప్రాజెక్ట్ పరిధిలోని పెనుమంట్ర ,పెనుగొండ, ఆచంట అంగన్వాడి సిబ్బంది తమ కోరికలు తీర్చాలంటూ అంగన్వాడీ సిబ్బంది నిరవధిక సమ్మె కొనసాగించింది. ఇందుకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకొని సచివాలయ సిబ్బందినీ కేటాయించడంతో పాటు అంగన్వాడీలపై చర్యలకు సిద్ధమయ్యింది. దీంతో త్వరలో క్రొత్త అంగన్వాడి సిబ్బంది నియామకం కొరకు భర్తీ చేస్తారని సమాచారం రావడంతో ఎట్టకేలకు తలోగ్గి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు సంతృప్తి చెంది స్వచ్ఛంద సమ్మె విరమణ అంగన్వాడీలు చేశారు. ఈ నేపథ్యంలో పెనుమంట్ర సెక్టార్ ప్రాజెక్టు అధికారిని అంగర కృష్ణకుమారి మంగళవారం పెద్ద ఎత్తున తమ జాయినింగ్ రిపోర్టులు ఇవ్వడానికి అంగన్వాడీలు తరలివచ్చారు.

## ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



ఉండి. జనవరి23. ప్రభాత వార్త :తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మంగళవారం జరిగింది. శివరామరాజు పుట్టినరోజు కేకు కట్ చేసి పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు, అందించారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ లోకేష్ బాబు సారథ్యంలో పార్టీ అధికారం చేపడుతుందన్నారు. రోజురోజుకీ పార్టీ పట్ల ప్రజల ఆదరభిమానాలు పెరుగుతున్నాయన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో అఖండ మెజార్టీతో అధికారం చేపడుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉండి నియోజకవర్గంలో తిరుగులేని మెజార్టీతో గెలిపించడానికి ప్రజలకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి నాగ వెంకట శ్రీనివాస్, పోత్తూరు పని వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## భీమవరంలో లోకేష్ జన్మదిన వేడుక



భీమవరం జనవరి 23 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని భీమవరం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు ఆధ్వర్యంలో టిడిపి జనసేన నాయకులు కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా పట్టణ టిడిపి జనసేన అధ్యక్షులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు చనమల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అతి చిన్న వయసులోనే వచ్చిన పదవులను బాధ్యతాయుతంగా సద్వినియోగం చేసుకున్నారని భారతదేశంలోనే ఏరాజకీయ నాయకుడు నిర్వహించలేని యువగళం పాదయాత్రను నిర్వహించి వైసీపీ అరాచక ప్రభుత్వ అవనీతిని ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి నవశకానికి నాంది పలికారని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెండ్ర శ్రీనివాస్ మాట్లాడుతూ నారా లోకేష్ విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించి ప్రపంచ బ్యాంకులో ఉద్యోగం నిర్వహించి తెలుగుదేశంపార్టీలో బాధ్యతాయుతమైన పదవులు నిర్వహిస్తూ ఎమ్మెల్సీగా పంచాయితీరాజ్ గ్రామీణ మరియు ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో వేల కిలోమీటర్ల సిమెంటు రోడ్లను నిర్మించి ఐటి పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి అందరి హృదయాలలో నిలిచారని ప్రశంసించారు. జనసేన నాయకులు బండారు శ్రావణి టిడిపి నాయకులు మెరగాని నారాయణమ్మ మాదాసు కనకదుర్గ సయ్యద్ నసీమా బేగం ఎండి షబీనా గంధం రాధ ఎద్దు యేసు పాదం గునుపూటి తిరుపాల్ చెల్లబోయిన సుబ్బారావు కటికల పల్లారావ్ పంతం వెంకటసతీష్ కొండ్రు శ్రీనివాస్ చెరకుపల్లి సంతోష్ కుమార్ మద్దుల రాము చల్లబోయిన గోవింద్ బొక్క సూరిబాబు జంపన ధనరాజ్ పడమట సోమేశ్వరరావు దొంగ వెంకటేశ్వరరావు మల్లువలస రాము పాల శ్రీరామదాసు భూపతిరాజు బుజ్జిరాజు విజ్జురోతు రాఘవులు బొక్క శ్రీను పాల రామకృష్ణ పడమట నరసింహమూర్తి నల్లం గంగాధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి.

అత్తిలి- జనవరి 23( ప్రభాత వార్త):తణుకు మండలం, వెంకట్రాయపురం ప్రాథమిక పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెదపాటి గోపాలకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరంలో నేతాజీ పాత్ర విభిన్నమైనదని, బ్రిటీష్ వారిపై లెక్కలేనన్ని సార్లు దాడి చేసి వారి గుండెల్లో గుబులు పుట్టించారని అన్నారు. రెండవ ప్రపంచ యుద్ధాన్ని అవకాశంగా తీసుకుని వారిపై దాడి చేసేవారని, భారత దేశ స్వాతంత్ర్యానికి ఇదే మంచి సమయంగా భావించారని, బ్రిటీష్ సైన్యాన్ని ఎదుర్కోవడానికి ఆజాద్ హింద్ ఫౌజ్' స్థాపించారని, బ్రిటీష్ వారు స్వాతంత్యం ఇవ్వడానికి మరో ముఖ్య కారణం నేతాజీ అని అంబేద్కర్, బి బి సి కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారని గోపాల కృష్ణ వివరించారు, 70 యే ళ్ళు దాటినా భారత ప్రజలు ఆయన పట్ల విపరీతమైన అభిమానం ఉంద ఉపాధ్యాయిని యన్. అమ్మాజీ అన్నారు. ఈ సంద్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలతో అలంకరించి ఉపాధ్యాయులు, విద్యార్థులు అంజలి ఘటించారు.



నారా లోకేష్ జన్మదిన సందర్భంగా నరసాపురం పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుక. రామ్ మోహన్ రావు నాయుడు పుత్తూరు రామరాజు కొప్పాడ రవి తదితరులు పాల్గొన్నారు. ప్రభాతవార్త నర్సాపురం

# హ్యాపీ భర్త్‌డే లోకేష్...



లింగపాలెం ప్రభాతవార్త జనవరి 23 : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ధర్మాజీ గూడెం గ్రామంలోని షిరిడి సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి లింగపాలెం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గరిమళ్ళ చలపతిరావు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనందరి లోకేష్ రాష్ట్రంలో వైసిపి పాలనతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి యువతకు అండగా, మహిళలకు రక్షణగా, కర్షక, కార్మికులకు భరోసాగా, బడుగు బలహీన వర్గాలకు చేదోడుగా, అన్ని వర్గాలను చైతన్య పరుస్తూ 226 రోజులు, 3132 కిలోమీటర్లు సుదీర్ఘ పాదయాత్ర విజయవంతం చేశారన్నారు. ఈ పాదయాత్రతో రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారనీ ,పార్టీలో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకుంటు అందరినీ అక్కున చేర్చుకుని ముందుకు సాగుతున్న లోకేష్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు పాతూరి శ్రీనివాసరావు, నాయకులు చెరువుగట్టు రామ్మోహన్ రావు, గజ్జ వెంకటేశ్వర గౌడ్ , తనగాల యోహాను, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న రీసర్వే పనులు వేగవంతం చేయాలి : జె.సి.రామ్ సుందర్ రెడ్డి



భీమవరం జనవరి 23 ప్రభాతవార్త :పెండింగ్ లో ఉన్న రీసర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టరు ఎస్ రామ్ సుందర్ రెడ్డికోరారు. జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ నుండి మంగళవారం రెవిన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్లు, కంప్యూటర్ ఆపరేటర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ దశల్లో ఉన్న రిసర్వ్ కు సంబంధించిన పది ఫార్మేట్స్ వివరాలనుజేసీ అడిగి తెలుసుకున్నారు. నర్సాపురం మండలం చిట్టవరం గ్రామంలో ఫైనల్ ఆర్ ఓ ఆర్ పెండింగ్ వెంటనే క్లియర్ చేయాలని మండల తహసిల్దార్ ను ఆదేశించారు. పెనుమంట్ర మండలం జుత్తుగా, పెనుగొండ మండలం నడిపూడి, పాలకోడేరు మండలం గరగపర్రు, నరసాపురం మండలం సరిపల్లి గ్రామాల్లో కరెక్షన్ మాడ్యూల్ వెంటనే పూర్తి చేయాలన్నారు. రెండవ దశ స్టోన్ ప్లాంటేషన్లో పెండింగ్లో ఉన్న గ్రామాలు వెంటనే పూర్తి చేయాలన్నారు. మూడో దశలో స్టోన్ ప్లాంటేషన్ లో పెనుగొండ మండలం లో మునపర్రు, తామరాడ, ఇల్లపర్రు, వడలి గ్రామాలు నూరు శాతం పూర్తి చేశారని అన్నారు. ఫోటో అప్డేషన్ పెండింగ్ లో పాలకోడేరు మండలం గరగపర్రు, పోడూరు మండలం కవటం గ్రామాలు ఉన్నాయని వెంటనే ఫోటోలను అప్లోడ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అసైన్డ్ ఫ్రీ హోల్డ్ భూములు పనులు వేగవంతం చేయాలని ఆర్డిఓ లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమం కు సంబంధించి తహసిల్దార్, విఆర్ఓ లాగిన్లలో హక్కుదారుల బౌండరీస్ అప్డేషన్ వివరాలను ఎలాంటి తప్పులుదొర్లకుండానమోదు చేయాలని జేసీసూచించారు. సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, నరసాపురం తాడేపల్లిగూడెం ఆర్డీవోలు అచ్యుత్ అంబారిష్, కె. చెన్నయ్య లు, డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టరు కానాల మాదూర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన కలెక్టర్ ప్రశాంతి



వీరవాసరం, ప్రభాతవార్త, జనవరి 23: పోలింగు స్టేషన్లలలో పూర్తి స్థాయి మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలోని చింతలకోటిగరువు, నడపనవారిపాలెం, తోలేరు, పడమటిపాలెం పోలింగు స్టేషన్లలను జిల్లా కలెక్టరు ప్రశాంతి మంగళవారం పరిశీలించారు. నడపనవారి పాలెం, పడమటిపాలెంలో ఉన్న పాఠశాల భవనాలకు సంబంధించి మిగిలి ఉన్న పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. కలెక్టరు మాట్లాడుతూ పోలింగు స్టేషన్ లకు వెళ్లడానికి, రావడానికి వేరు, వేరు ద్వారాలు గాని, ఒకటే పెద్ద ద్వారం ఉంటే పార్టిషియన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. అలాగే మహిళలకు, పురుషులకు వేరు వేరు టాయిలెట్స్ ఉండాలని, ఒకే టాయిలెట్ ఉంటే పురుషులకు తాత్కాలిక టాయిలెట్ ను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. దివ్యాంగులకు వీలుగా ర్యాంపును సిద్ధం చేయాలన్నారు. లైటింగు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, అవసరమైన చోట హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. సరిపడేంత ఫర్నిచరు కూడా ఉండాలని తెలిపారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగు స్టేషన్ల నందు వసతులు ఏర్పాటును జిల్లా విద్యాశాఖ అధికారి చూడాలన్నారు. తుది ఓటర్ల జాబితా ఆధారంగా ప్రతి మండలంలో సంబంధిత తహశీల్దార్లు రెండు, మూడు వేరు వేరు ప్రాంతాల్లో సంబంధిత జాబితా ఆధారంగా పలు ఓటర్లులను పరిశీలన చేసుకోవాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అధికారులకు ఆదేశించారు. ఆర్డీవో కె శ్రీనివాసులు రాజు, తహశీల్దారు యం సుందర రాజు, యంపిడివో కె జ్యోతి, మండల సర్వేయరు, రెవిన్యూ ఇన్స్పెక్టరు, సూపర్వైజర్లు, బిఎల్వోలు, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పారదర్శకంగా నిర్వహించాలి



వీరవాసరం, ప్రభాతవార్త, జనవరి 23 : ఉపాధి పనులను పారదర్శకంగా నిర్వహించాలని డ్వామా పిడి టివి రాజేశ్వరరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎన్ఆర్ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని గ్రామాలలో నిర్వహించిన ఉపాధి పనులకు సంబంధించిన మస్తర్లు, కూలీల వేతనాలు, పనుల కొలతలు, తదితర వివరాలపై సేకరించిన లెక్కలను సమావేశంలో వివరించారు. మొత్తం 4,46,71,154/- రూపాయల పనులు జరిగాయని వాటిలో 23,310/- రికవరీ జరిగిందని టెక్నికల్ అసిస్టెంట్ కే సుధీర్ కుమార్ తెలిపారు కార్యక్రమాలు కార్యక్రమంలో ఎంపీపీ వీరవల్లి దుర్గ భవాని, ఏపీ డి విజయలక్ష్మి, ఎంపీడీవో జ్యోతి, వడ్డిగూడెం సర్పంచ్ సైదు శ్రీనివాసరావు, ఎంపీటీసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు : డీపీఓ శ్రీనివాస్



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో ప్రతి ఇంటికి జల్ జీవన్ మిషన్ ద్వారా స్వచమైన త్రాగునీరు అందించడానికి అన్ని చర్యలు చేపడుతున్నామని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో హర్ ఘర్ జల్ సంబంధించి గ్రామ సభలు నిర్వహణపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్సులతో డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్, గ్రామీణ త్రాగునీరు సరఫరా యస్ఈ యస్వి.సత్యనారాయణ కలెక్టరేట్ గౌతమీ సమావేశం మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ మాట్లాడుతూ హర్ ఘర్ జల్ పథకంలో భాగంగా జిల్లాలో 4 లక్షల 80 వేల ఇళ్లకు గాను 4 లక్షల 7 వేల ఇల్లుకు కుళాయి కనెక్షన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. 455 కోట్లతో 1784 పనులు మంజూరు అయితే 665 పనులు పూర్తి అయ్యాయని, 624 పనులు ప్రగతిలో ఉన్నాయని, 495 పనులు కమ్యూనిటీ ద్వారా చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు ఇచ్చారన్నారు. జల్ జీవన్ మిషన్ అమలులో 85% పనులు పూర్తి చేసి జిల్లా ప్రగతి పథంలో ఉందని, 273 గ్రామాలను లక్ష్యంగా పెట్టుకొని హర్ ఘర్ జల్ గ్రామాలుగా ప్రకటించవలసి ఉంటే ఇప్పటికే 258 గ్రామాలను ప్రకటించామని, మిగిలిన 17 గ్రామాలను ఈ నెల జనవరి 27 నాటికీ ప్రకటన చేసి లక్ష్యం పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్సులు, వాయిన్స్ సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, నవాజ్ హాజరయ్యారు.

## జగన్ రెడ్డి యువత జీవితాలను నాశనం చేసారు - పితాని సత్యనారాయణ



పెనుగొండ, (పెనుమంట్ర) జనవరి-23, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ చేయకుండా యువత జీవితాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాశనం చేస్తున్నారని మాజీ మంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ ఆరోపించారు. ఆచంట నియోజకవర్గం పెనుగొండ మండలం ఇలపర్రు గ్రామంలో ప్రజల వద్దకు పితాని కార్యక్రమం మూడవరోజు ఎన్నికల ప్రచార పాదయాత్ర మాజీ మంత్రి పితాని సత్యనారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులు అర్పించారు. తెలుగుదేశం-జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అవ్వా బాగున్నావా... అయ్యా ఏం చేస్తున్నావ్.. అంటూ ఆప్యాయంగా పలకరించారు. రజక వృత్తిదారుడు ఇస్త్రీ చేస్తుంటే ఇస్త్రీ పెట్టి తీసుకుని బట్టలు ఇస్త్రీ చేస్తూ మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అందరిని అబ్బురపరిచారు. చేతివృత్తులను ఆదరించలేని ప్రభుత్వం జగన్ రెడ్డి ప్రభుత్వం అని విమర్శించారు. కోదండ రామాలయం వద్ద మహిళలు పితాని సత్యనారాయణకు హారతులు పట్టి ఆశీర్వదించారు. నా బీసీలు, నా ఎస్సీలు అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను రద్దుచేసి నడ్డి విరిచారని విమర్శించారు. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసిన వారికి రేషన్ కార్డు మంజూరు చేస్తే సంక్షేమ పథకాలు అమలు చేయాలని దురుద్దేశంతో కొత్త రేషన్ కార్డులు నిలుపుదల చేశారని మండిపడ్డారు. జనసేన తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్ ప్రయాణం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ద్వారా రూ.15.00 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారత కమిటీ శెట్టి బలిజ విభాగం చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు గొడవర్తి శ్రీరాములు, జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు కేతా సత్తిబాబు, నియోజవర్గ పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాతపాటి సూరి నారాయణరాజు, గ్రామ కార్యదర్శి సికిలే కృష్ణబాబు, మండల రైతు సంఘం అధ్యక్షులు పాతపాటి రామరాజు గ్రామ ఉప సర్పంచ్ పిల్లి దుర్గారావు ఆచంట ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, కుడిపూడి సుబ్రహ్మణ్యం జనసేన నాయకులు టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీ లో వైసీపీ నాయకులు:**

పెనుగొండ మండలం ఇలపర్రులో వైసీపీ పార్టీ నుండి టిడిపిలోకి చేరికలు జరిగాయి. కొమ్ముల గోపాలం, కేతా శ్రీను కట్టా సుబ్బారావు, పెచ్చేటి త్రిమూర్తులు, వడ్లపాటి జాన్, నేకూరి సతీష్, గుబ్బల శ్రీను, గుబ్బల రామకృష్ణ, కట్ట నాగేశ్వరరావు, మరో నలుగురు యువకులు పితాని సత్యనారాయణ సమక్షంలో టిడిపి కండువాలు కప్పుకున్నారు.

# గూడెం దాటి హిమాలయాల వైపు..


కన్నీబాయి

**ఆడపిల్లకు చదువేంటి? కులం నుంచి బహిష్కరిస్తామన్నారు. ఆమె భయపడలేదు. నెలసరి రోజుల్లో ప్రత్యేక గుడిసెల్లో బందీ కావాలన్నారు. ఆమె చూపు మాత్రం ఆ గూడెం దాటి హిమాలయాల వైపు మళ్లింది. కట్టుబాట్లనీ, అనాచారాలనీ ఎదిరించి ధైర్యంగా వేసిన అడుగులు మడావి కన్నీబాయిని తెలంగాణ అడ్వెంచర్ టూరిజం బ్రాండ్ అంబాసిడర్‌ని చేశాయి. త్వరలో ప్రధాని మోదీ నుంచి అవార్డు అందుకోనున్న సందర్భంగా ఆమె గూర్చి తెలుసుకుందాం..**

కొలాం తెగ నుంచి ధైర్యంగా బయటకొచ్చి చదువుకొనే అమ్మాయిలు చాలా తక్కువ కారణం.. వాళ్ల కఠినమైన కట్టుబాట్లే. నెలసరి మొదలయితే.. ఊరికి దూరంగా పూరి గుడిసెల్లో ఉంచుతారు. అలా ఒంటరిగా ఉండాల్సి వచ్చినప్పుడు పాముకాట్లకి, క్రూరమృగాల దాడులకు బలయ్యే వాళ్లూ ఎక్కువే. అలాంటి తెగ నుంచి వచ్చిన కన్నీబాయి సాహసాలు, పర్వతారోహణ బృందాలకు నాయకత్వం వహిస్తోందంటే ఆశ్చర్యమేగా? కన్నీబాయిది. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని భీమన్‌గొంది. ఊరి పెద్దలు వద్దంటున్నా తండ్రి సహకారంతో చదువుకుంది. అప్పుడు నాకు పదమూడేళ్లుంటాయి. అమ్మానాన్న ఏదో విషయంలో బాధపడుతున్నారనిపించి విషయమేంటని అమ్మనడిగా. మేం సాగు చేస్తున్న వ్యవసాయ భూమిని ఎవరో కబ్జా చేశారని చెప్పింది. గ్రామ పెద్దలూ అతనికే వత్తాసు పలికారు. ఇలా కాదని ఓ దరఖాస్తు రాసుకొని ఐటిడిఎ పివో కార్యాలయం ఉన్న ఉట్నూరుకెళ్లా. ఆ వయసులో నా ధైర్యం చూసి ముచ్చటపడిన అక్కడి పివో సొనరబ్ గౌర్ ఆర్డీవో, తహసీల్దార్, రెవెన్యూ సిబ్బందిని మా గ్రామానికి పంపి.. మా భూమిని మాకుతిరిగి ఇప్పించారు. అప్పుడే నాకు చదువు విలువ తెలిసింది' కన్నీబాయిని బంధువులు, ఊరిపెద్దలు ఆడబిడ్డ ఇలా ఉండటం సరికాదన్నా తనకిష్టమైనక్రీడలవైపు మళ్లింది.

**పత్రికల్లో చూసి...** ఇంటర్ చదువుతున్నప్పుడే కన్నీ తండ్రిని కోల్పోయింది. 2014లో ఆదిలాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ యువజనకేంద్రం వాళ్లు పారాచూట్ వంటి సాహసక్రీడల్లో ఉచితంగా శిక్షణ ఇస్తామంటూ పత్రికా ప్రకటన ఇచ్చారు. అది చూసి కన్నీ ఆ శిక్షణ తీసుకోవడమే కాదు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించింది. ఆ విజయం ఇచ్చిన ఉత్సాహంతో తెలంగాణ అడ్వెంచర్ క్లబ్‌ఆధ్వర్యంలో వాటర్ రాపెల్లింగ్, పర్వతారోహణ ల్లోనూ శిక్షణ తీసుకుంది. అలా 2019లో హిమాలయాలని అధిరోహించింది. 2022లో పంగర్చుల పర్వతారోహణ బృందానికి నాయకత్వమూ వహించింది. ఈ ఘనత సాధించిన తొలి ఆదివాసీ మహిళగా ఆమె రికార్డు సృష్టించింది.



విశాఖపట్నంలో నిర్వహించిన ప్రపంచ స్థాయివాటర్ రాపెల్లింగ్ పోటీల్లోనూ మొదటి బహుమతి దక్కించుకుంది. గతేడాది ఆదిలాబాద్‌లోని గాయత్రి జలపాతంలో నిర్వహించిన ప్రపంచస్థాయి వాటర్ రాపెల్లింగ్ పోటీల్లోనూ కెప్టెన్‌గా వ్యవహరించింది. వీటికి గుర్తింపుగా తెలంగాణ అడ్వెంచర్ టూరిజం ఆమెను బ్రాండ్ అంబాసిడర్‌ని చేసింది. నా యాత్రలకు అవసరమైన డబ్బుని ప్రభుత్వం, ఐటిడిఎ, పోలీస్‌శాఖలు అందించేవి. ఎవరెస్ట్ ఎక్కాలన్నది నా కల. నాలానే మా ఆదివాసీ అమ్మాయిలూ ముందుకు రావాలని.. వారికీ ఈ క్రీడల్లో శిక్షణ ఇస్తున్నా అంటోంది కన్నీ. సాహసక్రీడల్లో ఆమె అందించిన శిక్షణతో గిరిజన యువత స్థానికంగా అడ్వెంచర్ క్లబ్‌లు ఏర్పాటు చేసి ఉపాధి పొందుతున్నారు. ఆమె చేసిన సాహసాలకు గుర్తింపుగా అంతర్జాతీయ పర్వతారోహణ దినోత్సవం సందర్భంగా మౌంటెన్ లవర్స్ పురస్కారాన్ని అందుకుంది. ఢిల్లీలోని అడ్వెంచర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చేతులమీదుగా త్వరలో 'బెస్ట్ అడ్వెంచర్'అవార్డునూ అందుకోనుంది. ❑

# కురులకు గ్రేప్‌సీడ్ ఆయిల్



**కొబ్బరి, బాదం, ఆలివ్ అంటూ కురుల పోషణకి చాలా రకాల నూనెలనే వాడుతుంటాం కదా? ఈసారి గ్రేప్ సీడ్ ఆయిల్‌నీ ప్రయత్నించి చూడండి. శీతకాలంలో జుట్టు రాలడం, చుండ్రు, చిట్లిపోవడం వంటి ఎన్నో సమస్యలకు ఇది చెక్ పెట్టేయగలదు.**

❖ చాలా తేలిగ్గా ఉండే ఈ నూనె చర్మంలోకి త్వరగా ఇంకిపోతుంది. విటమిన్ ఇ, లినోలిక్ యాసిడ్‌లు కురులు ఆరోగ్యంగా పెరిగేలా చేస్తాయి. పాలిఫినాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఈ నూనెలో మెండుగా ఉంటాయి. ఇవి కురులు చిట్లడం తెగడానికి అడ్డుకట్ట వేస్తాయి. అధిక మొత్తంలో ఉండే న్యూట్రియంట్లు, యాంటీ ఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు కురులకు కావాల్సిన పోషణను అందించి వేగంగానే కాదు. దృఢంగా ఎదిగేలా చూస్తాయి.

❖ చలికి మాడు త్వరగా పొడిబారుతుంది. ఫలితమేచుండ్రు. దానికి సూక్ష్మజీవులూ జోడైతే అలర్జీలు వగైరా కూడా పలకరిస్తాయి. పావుకప్పు బాదం నూనెలో స్పూను గ్రేప్ సీడ్ ఆయిల్, రెండు చుక్కల రోజ్‌మెరీ నూనెని కలిపి జుట్టుకి రాయండి. తర్వాత మర్దనా చేస్తే మాడుకు తేమ అంది.. మృతకణాలూ తొలగిపోతాయి.

❖ కప్పు డిస్టిల్డ్ వాటర్‌కి రెండు టేబుల్ స్పూన్ల గ్రేప్‌సీడ్ ఆయిల్, నాలుగు చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని స్ప్రే బాటిల్‌లో పోసుకొని జుట్టుకి స్ప్రే చేసుకుంటే సరి. జుట్టు మెత్తగా మారుతుంది. ❑

# మొటిమలకు మంచి మందు



◗ టీ ట్రీ నూనె మొటిమలకు మంచి మందు. ఇది చర్మంలో త్వరగా ఇంకి పోతుంది. దీంతో ముఖాన్ని రాత్రి సమయాల్లో మృధువుగా మర్దనా చేసుకుంటే మొటిమలు రాకుండా పరిరక్షిస్తుంది. ◗ తలలో చుండ్రు కూడా మొటి మలకు ప్రభావాన్ని చూపుతాయి. మరికొందరికి సబ్బు, షాంపూవంటివి మారినప్పుడు కూడా మొటిమలు వస్తాయి. కొందరిలో హార్మోన్ల ప్రభావమూ కారణమవుతుంది. వైద్యులను సంప్రదించి ఈ సమస్యనుంచి బయటపడాలి. ◗ మొటిమలు తగ్గుముఖం పడుతున్నప్పుడు చాలామంది గొటితో గిల్లుతుంటారు. దీన్ని వల్ల ఆ ప్రాంతంలో మచ్చలేర్పడి శాశ్వతంగా ఉండి పోతాయి. వీటిపై రోజుకి రెండుసార్లు పుచ్చకాయ రసం లేదా తేనె రాస్తే చాలు. మటుమాయం అవుతాయి. ముఖమూ కాంతులీనుతుంది. ❑

# అప్పుడు వ్యాయామం వద్దు !

**కలతలేని నిద్ర కావాలని ఎవరికి మాత్రం ఉండదు? కానీ ఏవో సమస్యలు.. మరెన్నో ఒత్తిళ్ల ఆఫీస్‌పని, ఇంటిపని.. ఇలా కారణం ఏదైనా ఆడవాళ్ల నాణ్యమైన నిద్రకు దూరమవు తున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. మరి ఈ సమస్య నుంచి బయటపడాలంటే..**

● క్రమం తప్పకుండా వ్యాయామం అలవాటు చేసుకుంటే.. మనకు చక్కని నిద్రపడుతుంది.



కానీ ఈ వ్యాయామం సాయంత్రం సమయాల్లో మాత్రం చేయకూడదు. ఎందుకంటే వ్యాయామం చేయడం వల్ల మెలటోనిన్ ఉత్పత్తి అయ్యి.. రాత్రి నిద్రకు భంగం కలిగిస్తుంది. అలాగే నిద్రించే రెండు గంటల ముందు టీ, కాఫీలకు దూరంగా ఉండాలి.

● రాత్రి భోజనంలో ప్రొటీన్ ఆహార తీసుకోకుండా ఉంటేనే మేలు. ఎందుకంటే అది జీర్ణం అవడానికి చాలా సమయం పడుతుంది. బదులుగా తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకుంటే మంచి నిద్రకు దోహదం చేస్తుంది. నిద్రపోయే ముందు గోరువెచ్చని నీటిలో కాస్త యూకలిప్టస్ ఆయిల్ వేసుకుని స్నానం చేస్తే చక్కగా నిద్రపడుతుంది. లేదంటే ఓ ఏడెనిమిది గుమ్మడి గింజలు తిని చూడండి. ఇవి హాయినిద్రను అందిస్తాయి.

●. ఫోన్ చూస్తూ నిద్రలోకి జారుకోవడం కాకుండా.. నిదురించడానికి గంట ముందే కంప్యూటర్లు, టివిలు, స్మార్ట్‌ఫోన్‌లకు దూరంగా ఉండండి. లేదంటే వాటి నుంచి వెలువడే నీలికాంతి నిద్రను దూరం చేస్తాయి. సమతులాహారం తీసుకోవటంతోపాటు పొటాషియం, మెగ్నీషియం ఎక్కువగా ఉండే ఆహారపదార్థాలను తీసుకోవాలి. అలాగే నిద్రపోయే ముందు శరీరాన్ని,

# ఉదయాన్నే ఇవొద్దు !

**వేగంగా చేసేసుకోవచ్చు అని అల్పాహారంగా కొన్ని త్వరగా చేసుకునేవి ఎంచుకుంటూ ఉంటాం కదూ! కానీ అవి శరీరానికి మేలు చేయకపోగా చేటు చేయొచ్చని తెలుసా ?**

◗ ఓట్స్, చిరుధాన్యాలు.. డైట్‌ను అనుసరించే అమ్మాయిల ఎక్కువ ఎంపిక ఇదే. అల్పాహారంలో వీటిని తీసుకోవడం మంచిది కూడా. అయితే ఇవీ రెడీమేడ్‌గా దొరుకుతున్నాయి. వాటిలో చక్కెరలున్నా.. విడిగా మీరు కలుపుకొన్నా శరీరానికి ఒనగూరే మంచేమీ ఉండదు. చక్కెరలు లేనివి ఎంచుకోండి. తీయదనం కావాలనుకుంటే పండ్ల ముక్కలనో, తేనెనో చేర్చుకుంటే ప్రయోజనం.

◗ ఉదయాన్నే పెరుగు తీసుకుంటే శరీరానికి మేలు చేసే ప్రొబయాటిక్స్ అందుతాయి. రోగనిరోధకతా పెరుగుతుంది. అలాగని రుచి కోసం ఫ్లేవర్డ్ యోగర్ట్‌లు ఎంచుకోవట్లేదు కదా? వీటిలోనూ చక్కెర, ఆర్టిఫిషియల్ ఫ్లేవర్లను జోడిస్తారు. అల్పాహారంలో వీటిని చేర్చుకుంటే గ్లూకోజ్ స్థాయులు పెరుగుతాయి. బదులుగా పెరుగులో పండ్ల ముక్కలు వేసుకొని ప్రయత్నించండి.

◗. చకాచకా చేసుకోవాలి అనుకున్నప్పుడు బ్రెడ్ ఆపద్బాంధవిలా కనిపిస్తుంది కదూ! కేక్స్,మఫిన్స్‌ని చూస్తే మన అమ్మాయిల మనసేమో ఊరుకోదు. కానీ వీటి తయారీకి వాడే మైదాతో మనకు చేటు. ఇంకా వీటిలో ఫైబర్, న్యూట్రియంట్లు ఉండకపోగా జీర్ణవ్యవస్థకు ఇబ్బంది కలిగిస్తాయి. బదులుగా తృణధాన్యాలతో చేసినవి ఎంచుకుంటే సరి. కోడిగుడ్డు, కూరగాయలముక్కలు వంటివిచేర్చుకుంటే అదనపు ప్రయోజనం.



◗ ప్రొటీన్ అందుతుందని ప్యాకేజ్‌డ్ మాంసాహారాన్నీ తీసుకోవద్దు. వీటిలో నిల్వకారకాలు, సోడియం అధిక మోతాదులో ఉంటాయి. అంతగా అవసరమైతే తాజా మాంసాన్ని అదీ తక్కువ నూనెతో చేసినవి తీసుకుంటే మేలు. ❑

# కొత్త మార్పులను ఆహ్వానిద్దాం..

**జీవితంలో సంతోషాలు.. కొత్త మార్పులను ఆశిస్తూ నూతన సంవత్సరాన్ని ప్రారంభిస్తాం. పిల్లల విషయంలోనూ కొత్త మార్పులను ఆహ్వానిద్దామా? ఎలాగంటే..**

❖ ఏ లోటూ రాకుండా పెంచాలి.. ప్రతి అమ్మా తన పిల్లల విషయంలో ఇలానే ఆశిస్తుంది. అందుకే అడగకముందే అన్నీ అమర్చి పెడతాం. అలాకాకుండా ఈ సారి వాళ్ల పనులు వాళ్లే చేసుకునేలా చూడండి. స్నానానికి ముందు టవల్, వేసుకోవాల్సిన దుస్తులు తీసుకోవడం.. సమయానికి సిద్ధం అవడం లాంటి రోజువారీ అంశాలు అలవాటు చేయండి. స్వతంత్రంగా ఆలోచించడం అలవాటు అవుతుంది. ఒకట్రెండు రోజులు ఆలస్యమైనా పర్లేదు. తర్వాత వాళ్లే అలవాటు పడతారు.

❖ పిల్లలకు ఎక్కువ సమయం కేటాయిస్తేనే మంచి అమ్మానాన్నలు.. లేదంటే కానట్లే అని బాధపడుతుందటారు చాలామంది. అలా ఆలోచించనక్కర్లేదు అంటారు నిపుణులు. ఎంతసేపు కాదు ఎంత నాణ్యమైన సమయాన్ని ఇచ్చామన్నది ముఖ్యమట. ఆ సమయంలో వాళ్లతో మాట్లాడటం, ఆటలు, కథలు చెప్పడం. ఇలా వారితో కలిసి చేసే పనులకే ప్రాధాన్యమిస్తే మంచిది. ఈ రకంగా ప్లాన్ చేసుకోండి. అయితే తప్పక ఆ షెడ్యూల్ పాటించాలి. అంతేకాదు ఆ వేళలో 'నో డిజిటల్' నియమాన్నీ తప్పక పాటించాలి.

❖ రోజూ దగ్గరుండి కూర్చోబెట్టి చదివించినా మార్కులు తగ్గడం.. పనిగట్టుకొని ఇలా చేయొద్దని చెప్పినా మాట వినకపోవడం లాంటివి చూసినపుడు కోపం, విసుగు వచ్చేస్తాయి. లోపం మనలోనే ఉందా అన్న సందేహమూ కలుగుతుంది. పిల్లల పెంపకంలో ఇవన్నీ సహజమే. అలాంటప్పుడు ఇలా అవుతోందే అని బుర్ర బద్దలు కొట్టుకుంటేనే సమస్య. బదులుగా ఏం చేస్తే ఈ తీరు మార్చొచ్చు అని ఆలోచించమంటున్నారు నిపుణులు.

❖ ఈ తరం పిల్లల ఆలోచనలు చాలా వేగంగా మారిపోతున్నాయి. మనం చెప్పినట్లే సాగాలి అంటే వాళ్ల మరింత మొండికేస్తారు. వాళ్ల ఆలోనలనీ వినండి. కావాలంటే సూచనలు ఇవ్వండి దాంతోపాటు ఫలితం ఏదైనా బాధ్యత తీసుకోవాలన్న స్పృహ కలిగిస్తే వాళ్లూ జాగ్రత్తగా ఉంటారు. ఈ తీరు వాళ్లలో ఆత్మ విశ్వాసం పెంచడమే కాదు.. ఏది చేసినా ఒకటికి రెండుసార్లు సరిచూసుకుంటారు. ❑



# 'దూత'



**భారతదేశ చరిత్రలో మన ఇతిహాసాలలో దూతకు ప్రముఖమైన స్థానం ఉంది.** దూత అంటే సమాచారం తీసుకువచ్చేవాడు. సాధ్యమైనంత వరకు వైరుద్యాలు రూపుమాపి శాంతిని నెలకొల్పేవాడు. దూత, రాయబారి రెండూ ఒక్కటి. ఇప్పటికే వివిధ దేశాలలో మన రాయబారులు ఉన్నారు. అలాగే మన దేశంలో ఉన్నారు. ఇక ఇతిహాసాల విషయానికి వస్తే రామాయణం, మహాభారతంలో దూత ఒక విశిష్టమైన పాత్ర పోషించాడు అని చెప్పక తప్పదు. రామ, రావణ యుద్దంలో హనుమంతుడు దూతగా వచ్చి రావణునికి హిత బోధ చేస్తే, రావణుడు గర్వంతో తూలనాడాడు. హనుమ మాటలు ఏవీ అతని చెవికెక్కలేదు. ఆ దూతను సంహారించండి. అని తన అనుచరులను అజ్ఞాపిస్తే దూతగా వచ్చిన వారిని సంహరించరాదు అని చెప్పిన వాళ్లల్లో విభీషనుడు ఒకరు ఇక దూతను ఏమి చేయక తోకకు నిప్పుపెట్టి వదులుతారు. దూతగా వచ్చిన వారికి ఏ హాని చేయరాదు. వారి మాటలు సావధానంగా వినాలి. ఆలోచించాలి. మహాభారత యుద్ధం జరగరాదు అని శ్రీ కృష్ణుడు పరి, పరి విధాలుగా చెప్పినా కౌరవులు వినిలేదు. శ్రీకృష్ణుని మాటలు హేళన చేశారు. దుర్యోధనుడు మీసం మెలేస్తూ పాండవులకు సూది మోపినంత స్థలం కూడా ఇవ్వనని ఖరాఖండిగా చెప్పాడు. ఒక దశలో బీష్ముడు ఎంత చెప్పినా దుర్యోధనుడు వినలేదు. శ్రీకృష్ణుడు చిరునవ్వు నవ్వి 'రారాజూ! నీవన్నట్లే అగుగాక, యుద్ధమే జరుగుగాక అని చెప్పాడు. దూత మాటలు వినకపోగా అటు రావణుడు, ఇటు దుర్యోధనుడు విముఖత చూపడంతో యుద్ధం జరిగింది. ఫలితం దుష్టులు అంతం అవ్వడం అందుకే దూత మాటలు వింటే చక్కటి ప్రయోజనం కలుగుతుంది. లేదంటే యుద్ధలే శరణ్యం.

- కనుమ ఎల్లారెడ్డి

ఆధ్యాత్మికం

# రక్తహీనత తగ్గించే తేగలు..



**తాటిటెంకల్ని నాటితే వచ్చే మొలకలే తేగలు. చలికాలంలో ఇవి ఎక్కువగా కనిపిస్తుంటాయి. వీటిని ఉడకబెట్టినా, కాల్చి తిన్నా.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. అవేంటో తెలుసుకుందామా!**

❖ తేగల్లో బి1, బి2, బి3, సి విటమిన్లతోపాటు పొటాషియం, ఫాస్పరస్, క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి పోషకాల లోపాన్ని తగ్గిస్తాయి. ముఖ్యంగా ఇందులోని విటమిన్ సి తెల్ల రక్తకణాల సంఖ్యను పెంచి, వ్యాధినిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. అంతేకాదు, తేగలకు బ్లడ్ క్యాన్సర్‌ని తొలి దశలోనే నిర్మూలించే శక్తి కూడా ఎక్కువేనట.

❖ బరువు తగ్గానుకునే వారికి తేగలు మంచి ఎంపిక. వీటిల్లో పిండిపదార్థాలతో పాటూ పీచూ ఎక్కువగా ఉండి బరువుని తగ్గిస్తాయి. రక్తంలో కొలెస్ట్రాల్ పేరుకునే అవకాశం ఉండదు కాబట్టి గుండె జబ్బులు వచ్చే ఆస్కారమూ తక్కువే.

❖ తాటి తేగల్ని మధుమేహులు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు అదుపులో ఉంటాయి. ఇందులోని క్యాల్షియం ఎముకలకు బలాన్నిస్తుంది బలహీనతతో బాధపడే స్త్రీలు రోజుకో తేగను తింటే ఈ సమస్యను సులువుగా అధిగమించొచ్చు. ❑

# రాజస్థాన్ మిఠాయి రుచులు

**సాయంత్రం పూట అలా ఏ పానీపూరీనో, చాట్‌నో తినడానికి వెళ్తే మనకి ఎక్కువగా పలకరించేవి రాజస్థాన్ తోపుడు బళ్లే. నిజానికి రాజస్థాన్ స్వచ్ఛమైన నేతితో చేసిన మిఠాయిలకు ప్రసిద్ధి అని తెలుసా? ఘేవర్, మావా, ఇమ్మర్తి, దిల్ కుసార్ లాంటివి రాసజస్థాన్ ప్రత్యేకం.**



**ఘేవర్ :** సన్నని చిల్లులతో జల్లెడలా కనిపిస్తుంది. చూడగానే దీన్ని ఎలా చేస్తారా అనిపించేలా ఉంటుంది. తీజ్, రక్షాబంధన్ల ప్రత్యేకంగా ఈ ఘేవర్‌ని తయారుచేస్తారు. పైన పాలతో చేసిన రబ్డీ వేస్తే రుచి మహాద్భుతంగా ఉంటుంది. అందుకే ఒకప్పుడు రాస్థాన్‌కే పరిమితం అయిన ఈ వంటకం ఇప్పుడు దాదాపు అన్ని నగరాల్లోనూ దొరుకుతుంది.

**లప్సీ :** పాలు, గోధుమలు, నెయ్యి, బెల్లంతో చేసే ఈ వంటకాన్ని పురాతన కాలం నుంచీ దేవతలకి నైవేద్యంగా సమర్పిస్తున్నారు. ఇందులో చాలా రకాలు ఉంటాయి. ఆటాలప్సీ, గులాబీలస్సీ, బాదంలప్సీ ఇలా అనేకరకాలుగా వండుతారు. పండగలప్పుడు ప్రముఖంగా కనిపించే వంటకం ఇది. దీపావళినాడు పెసరపప్పుతో చేసిన మూంగ్‌దాల్ లప్సీని వండటం స్థానిక ఆచారం. దంచిన మొక్కజొన్నలతో చేసిన జాజరియా లప్సీని ఒకసారి తింటే మరిచిపోలేరట.

**పంజీరి :** కృష్ణుడికి నైవేద్యంగా వండే ఆయుర్వేద వంటకం ఇది. ఐదు ఔషదాలతో వండే వంటకం కాబట్టి దీనిని పంజీరి అంటారు. ప్రధానంగా శొంఠి, మిరియాలతో చేస్తారు. కృష్ణాష్టమి నాడు దేవకీ, యశోదల కోసం ప్రత్యేకంగా వండుతారట.

**మెతీచూర్ లడ్డు :** లడ్డూల రుచి చూడాలంటే రాజస్థాన్‌లోనే చూడాలి. అవును మనం తినే మోతీచూర్‌లడ్డూ, బేసన్ లడ్డూలు అక్కడి నుంచి వచ్చినవే. అవేనా మార్వారి లడ్డూ, మిల్లెట్ లడ్డూ సహా ఏం తినాలన్నా రాజస్థాన్ వెళ్లాల్సిందే. ఇవేకాదు గుజియా, సూత్రాఫేణి, చుర్మా, గుడ్‌గట్టా, మావాకచోరి, మోహన్‌తార, బూందిలాంటి మనకు తెలియని తీపి మిఠాయిల రుచుల కథలు అక్కడ చాలానే ఉన్నాయి. ❑






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.